తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

: fb.com/vaartha Digital
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

13-6-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 132 పేజీలు: 10+4 వెల: 6.50

విమాన ప్రమాదం వార్త వినగానే నా హృదయం ముక్కలైంది. అది మాటలకందని విషాదం

- ప్రధాని మోడీ





ఊహించని విధంగా కుప్పకూలిన విమానం 241 మంది ప్రయాణికులతో పాటు 20 మంది మెడికల్ విద్యార్థుల ప్రాణాలు హరించడం పెనువిషాదం. ఢిల్లీ-లండన్ వయా అహ్మదాబాద్ ఎయిరిండియా విమానం అహ్మదాబాద్ విమానాశ్రయం నుండి టేకాఫ్ అయిన ఐదు నిముషాల్లోనే కూలిపోవడం మొత్తం దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. ప్రమాదానికి కారణాలు తెలియవలసి ఉంది.

# ఘోర విషాదం

## కుప్పకూలి.. భగ్గుమన్న విమానం



గురువారం అహ్మదాబాద్‌లో మెడికల్ హాస్టల్ భవనంపై కూలిన విమానం

## విమానంలో 169 మంది భారతీయులు

**అహ్మదాబాద్,జూన్ 12:** అహ్మదాబాద్ సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంనుంచి లండన్‌కు బయలుదేరిన కొన్ని సెకన్లలోనే ఎయిరిండియా విమానం ప్రమాదానికి లోనయింది. మొత్తం 242 మందిప్రయాణీకులతో వెళుతున్న విమానంలో సాంకేతిక సమస్య రావడంతో ఒక భవనంపై కూలిపోయింది. మొత్తంప్రయాణీకుల్లో 169 మంది భారతీయులున్నారు. 53 మంది బ్రిటన్‌పౌరులు, ఏడుగురు పోర్చుగల్ వాసులు, ఒకరు కెనడాకు చెందినవారు ఉన్నారు. 11 మంది చిన్నారులుంటే మరో ఇద్దరుపసికందులు కూడా ఉన్నట్లు ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు. మరోవైపు విమానం బిజెమెడికల్‌కళాశాల హాస్టల్‌పై కూలడంతో విద్యార్థుల్లో కొందరు మృతిచెందారని వినిపిస్తోంది. ప్రమాదంపై దర్యాప్తునకు సంపూర్ణ సహకారం ఇస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. ప్రయాణీకులకోసం 1800-5691-444 నంబరును అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. పౌరవిమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు హుటాహుటిన అహ్మదాబాద్‌చేరుకుని ప్రమాద వివరాలను తెలుసుకని ప్రధానికి నివేదించారు.



ఘటనా స్థలంలో మృతదేహాలను తరలిస్తున్న సహాయక సిబ్బంది



### కుమార్తెకోసం లండన్ బయలుదేరిన రూపానీ.. ప్రమాదానికి బలి

5



### మృత్యుంజయుడు ఒక్కడే

**అహ్మదాబాద్,జూన్ 12:** ఎయిరిండియా బోయింగ్ విమానప్రమాదం నుంచి ఏకైక ప్రయాణీకుడు మృత్యుంజయుడుగా బయటపడ్డాడు. అహ్మదాబాద్ పోలీస్ కమినర్ మాట్లాడుతూ 11ఎ సీటులో ఉన్న వ్యక్తి బయటపడ్డాడని, ప్రమాదం నుంచి నడుచుకుంటూ బయటకు వచ్చేసాడని, ఆ ప్రయాణీకుడిని రమేష్‌విశ్వాస్‌కుమార్(38)గా గుర్తించామని చెప్పారు. మరో ప్రయాణీకుడు ఢిల్లీనుంచి అహ్మదాబాద్‌కు వస్తున్న >>2

గురువారం అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

## అహ్మదాబాద్ విమానాశ్రయంలో పెను ప్రమాదం

### గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ సహా 241 మంది దుర్మరణం

### విమానం మెడికల్ హాస్టల్‌ను ఢీ కొనడంతో 20 మంది విద్యార్థుల మృతి

టేకాఫ్ అయిన ఐదు నిమిషాల్లోనే పతనం

ప్రధాని మోడీ దిగ్భ్రాంతి.. తక్షణ చర్యలకు ఆదేశం

సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించిన కేంద్ర మంత్రులు

అమిత్‌షా, రామ్మోహన్‌నాయుడు, ఉన్నతాధికారులు

దుర్ఘటనపై డిజిసిఎ దర్యాప్తు ఆరంభం

**అహ్మదాబాద్,జూన్ 12:** భారత పౌరవిమానయాన రంగంలో దుర్దినం. అత్యంత అనుభవం కలిగిన పైలట్లు నడిపినా విమానం గాల్లోకి ఎగిరినట్లే ఎగిరి కేవలం 825 అడుగుల ఎత్తులో ఉండగానే కుప్పకూలిపోయింది. సిబ్బందితోసహా 241 మంది అగ్నికి ఆహుతయిపోయారు. అహ్మదాబాద్ సర్దార్‌పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిక్షణాలకే బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం కుప్పకూలి మంటల్లో ఆహుతయిపోయింది. మృతుల్లో తన కుటుంబాన్ని చూసేందుకు వెళుతున్న గుజరాత్ మాజీ సీఎం విజయ్‌రూపానీ కూడా ఉన్నారు. ఇటీవలే వివాహం అయిన నవవధువు తన భర్తను కలిసేందుకు లండన్ వెళ్లేందుకు ఇదే విమానంలో వెళుతున్నారు. ప్రమాదంలో ఎయిర్‌హోస్టెస్‌లు >>2

### మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం

-టాటాసన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్

**అహ్మదాబాద్,జూన్ 12:** అహ్మదాబాద్‌లో జరిగిన బోయింగ్‌విమాన ఘోరప్రమాదంలో మృతులకుటుంబాలకు ఒక్కొక్కరికి కోటిరూపాయలు పరిహారంగా చెల్లించనున్నట్లు టాటా గ్రూప్ ఎయిరిండియా ప్రకటించింది. అలాగే ప్రమాదంలో గాయపడిన వారి వైద్యఖర్చులను కూడా కంపెనీయే పూర్తిగా >>2



### మంటల వల్లే సాయం ఆలస్యం

క్షతగాత్రులను పరామర్శించిన అమిత్‌షా

**అహ్మదాబాద్,జూన్ 12:** అహ్మదాబాద్ నగరశివార్లలో కుప్పకూలిన ఎయిరిండియా విమానంలో 1.25 లక్షల లీటర్ల ఇంధనం ఉందని, విమానం పేలిన వెంటనే మంటలు వ్యాపించాయని, మంటలు వ్యాపించడంవల్లనే ఎవ్వరినీ కాపాడేపరిస్థితి లేకుండాపోయిందని కేంద్ర >>2



## మళ్లీ మోగిన బడి గంటలు

కొన్ని చోట్ల గురుకులాలకు తాళాలు

### కొన్ని చోట్ల విద్యార్థులకు రోజాపూలతో స్వాగతాలు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** తెలంగాణలో 50 రోజుల వేసవి సెలవుల అనంతరం గురువారం పాఠశాలలు సందడిగా పునః ప్రారంభమయ్యాయి. 2025-26 విద్యా సంవత్సరం మొదటి రోజును విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ఘనంగా జరుపుపుకున్నారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో జిల్లా విద్యాధికారులు విద్యార్థులకు రోజాపూలతో స్వాగతం పలికారు. కొన్ని చోట్ల డప్పుచప్పుళ్లతో విద్యార్థులకు ఘనస్వాగతం పలికారు. ఇలా ఒక్కోచోట ఒక్కోరకంగా విద్యార్థులు పాఠశాలలకు హాజరయ్యారు. రాష్ట్రంలోని అన్ని మేనేజ్‌మెంట్ల అధ్వర్యంలో కొనసాగే పాఠశాలలన్నీ గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ, ప్రైవేటు, >>2

# భారీగా ఐఎఎస్‌ల బదిలీ



పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్.శ్రీధర్

ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ: నవీన్ మిట్టల్

రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి: లోకేష్ కుమార్

హైదరాబాద్ జిల్లా కలెక్టర్: హరిచందన

36 మందిని బదలీ చేస్తూ ఉత్తర్వులు జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్12:** స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం సర్వం సన్నద్ధం చేసుకుంటోంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేసింది. 36 మంది ఐఏఎస్‌లను మరో ముగ్గురు నాన్ కేడర్ అధికారులను బదిలీ చేస్తూ గురువారం రాత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్. శ్రీధర్‌ను నియమించింది. గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఆయనకు అదనపు బాధ్యతలు కట్టబెట్టింది. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్‌ను బదిలీ చేసింది. ఇక ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధ ప్రకాష్‌ను నియమించింది. ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా శశాంక్ గోయల్‌ను బదిలీ చేసింది. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా లోకేష్ కుమార్‌ను నియమించింది. ఆయనకు చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) చీఫ్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరిని నియమించింది. బదిలీ అయిన ఐఏఎస్ అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి.

ఎన్. శ్రీధర్- పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి, గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు. లోకేష్ కుమార్-రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏ) చీఫ్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు. నవీన్ మిట్టల్- ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ. జ్యోతి బుద్ధ ప్రకాష్-ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శి. శశాంక్ గోయల్-ఢిల్లీలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్. హరిచందన దాసరి- హైదరాబాద్ జిల్లా కలెక్టర్. రాజీవ్‌గాంధీ హనుమంతు- రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ స్పెషల్ సెక్రటరీ, ఐజీ. భారతీ లక్‌పతి నాయక్-సమాచార కమిషన్ సెక్రటరీ. కిల్లు శివకుమార్ నాయుడు-ఆర్అండ్ ఆర్ కమిషనర్. చిట్టెం లక్ష్మి-సాధారణ పరిపాలన విభాగం సంయుక్త కార్యదర్శి. ఇ.నవీన్ నికోలస్-స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్. టి.వినయ్ కృష్ణారెడ్డి- నిజామాబాద్ జిల్లా కలెక్టర్. జి. సృజన- మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు. ఎల్ శివశంకర్-వ్యవసాయ సహకారశాఖ సంయుక్త కార్యదర్శి,విపత్తు నిర్వహణ సంయుక్త కార్యదర్శిగా అదనపు బాధ్యతలు. కె.హైమావతి-సిద్దిపేట కలెక్టర్. పి.గౌతమ్-సింగరేణి డైరెక్టర్. వాసం వెంకటేశ్వర్‌రెడ్డి-ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ డైరెక్టర్. కె.నిఖిల-మత్స్యశాఖ డైరెక్టర్. వల్లూరి క్రాంతి-పర్యటకశాఖ ఎండీ. పి.ఉదయ్ కుమార్-ఆరోగ్యశ్రీ హెల్త్ ట్రస్ట్ సీఈవో. ప్రియాంక ఆల-టీజీపీఎస్సీ కార్యదర్శి. పి.ప్రావిణ్య- సంగారెడ్డి కలెక్టర్. మిక్కిలినేని మను చౌదరి-మేడ్చల్ మల్కాజ్‌గిరి కలెక్టర్. అనుదీప్ దురిశెట్టి- ఖమ్మం కలెక్టర్. స్నేహ శబరీష్-హన్మకొండ జిల్లా కలెక్టర్. ముజామిల్ ఖాన్-పౌర సరఫరాలశాఖ డైరెక్టర్. గౌరవ్ ఉప్పల్-ఢిల్లీలో >>2

## మంత్రి తుమ్మలను విచారించనున్న జస్టిస్ ఘోష్?

3



గురువారం హైదరాబాద్ శివారులోని బోడుప్పల్‌లో కబ్జాకు గురైన దేవాలయ స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి కొండా సురేఖ

## దేవుడి భూములపై కన్నేస్తే ‘పిడి’ కొరడా

భూములకు ఫెన్సింగ్ వేయండి

### అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశం

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో దేవాదాయశాఖకు సంబంధించిన భూమిని కబ్జా చేసేవారిపై పీడీ యాక్టులు పెడతామని,అసలు దేవాదాయ శాఖకు చెందిన భూములు కబ్జా కాకుండా చూస్తామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.దేవుడి భూములు పరిరక్షించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని,తాము అధికారంలోకి వచ్చిన మొదటిరోజు నుంచి దేవుడి భూములు కాపాడుతున్నట్టు తెలిపారు.గురువారం మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్లలో దేవాదాయశాఖభూమి అన్యాక్రాంతం అవుతున్నాయన్న ఫిర్యాదు మేరకు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్‌యాదవ్, మేడ్చల్ జిల్లా రెవెన్యూ,దేవాదాయ శాఖ అధికారులతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 33/8 లో 10.33 ఎకరాలు, సర్వే నెంబరు 33/9లో 13 ఎకరాలు, సర్వే నెంబరు 33/10 లో 6.33 ఎకరాల చొప్పున మొత్తం 30.28 ఎకరాల భూమిని 1968 లో టీఎల్పీ చారిటబుల్ ట్రస్ట్‌కు భూ పట్టదారులైన తోటకూర ఎల్లయ్య యాదవ్, రామయ్య చౌదరి >>2



విరిగిపడిన విమాన టైర్లు



సహాయం కోసం సిద్ధంగా అంబులెన్సులు



మృతదేహాలను తరలిస్తున్న సహాయకులు



చెల్లాచెదురుగా పడిన విమాన శకలాలు

# ఘోర విషాదం

>> కూడా మరణించడంతో వారి కుటుంబాలు ఒక్కసారిగా బావురుమన్నాయి. గురువారం మధ్యాహ్నం 1.30 గంటలప్రాంతంలో గుజరాత్‌లోని పటేల్ ఎయిర్‌పోర్టులో 23వ రన్‌వేనుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా ఎఐ-171 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయింది. టేకాఫ్‌కు అవసరమైనంత వేగం కూడా విమానం అందుకోలేకపోయిందని చెపుతున్నారు. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్‌ప్రాంతంలో విమానం సాంకేతిక సమస్యల కారణంగా కుప్పకూలిపోయింది. విమానం 625 అడుగుల ఎత్తులో ఉన్నపుడే సిగ్నల్స్ కోల్పోయింది. అత్యవసర పరిస్థితిని వివరిస్తూ ఎటిసికి పైలట్లు 'మేడే'కాల్ చేసారు. ఇదిజరిగిన కొద్ది క్షణాలకే విమానం కూలిపోయింది. టేకాఫ్ 1.30 గంటలకు కాగా 1.39 గంటలకే విమానం 625 అడుగుల ఎత్తునుంచి క్రమేపీ కిందికి దిగిపోతూ ఒక చెట్టును ఢీకొని ఆపై ఒక వైద్యకళాశాల హాస్టల్‌భవనాన్ని కూడా ఢీకొన్ని పడిపోయింది. ఒక్కసారిగా మంటలు అలుముకోవడంతో విమానం పైలట్లతోసహా క్రూసిబ్బంది మొత్తం 241 మంది చనిపోయినట్లు గుజరాత్ ప్రభుత్వం ప్రకించింది. ప్రమాదానికి గురయిన బోయింగ్ వైడ్‌బాడీ డ్రీమ్‌లైనర్ 707 విమానం 11 ఏళ్లుగా ఎయిరిండియాలోపనిచేస్తోంది. సుదూరప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీ మొత్తంలోనే ఉంది. అందువల్లనేప్రమాద తీవ్రత మరింతపెరిగింది. వీరిలో 53 మంది బ్రిటన్‌వాసులు కాగా 169 మంది భారతీయులు. మృతుల్లో 11 మంది చిన్నారులుంటే మరో ఇద్దరు పసికందులు కూడా ఉన్నారు.

వ్యాపార ట్రిప్‌ల్లో వెళ్లే ప్రముఖులు, తమ వారిని కలిసేందుకు వెళ్లే కుటుంబీకులు వీరంతా ఒక్కసారిగా మంటల్లో అహుతయిపోయారు.

విమానానికి కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్‌లు వ్యవహరించారు. సమిత్‌కు ఎల్టీసీగా 8200గంటలు, కోపైలట్‌కు 1100 గంటల అనుభవం ఉందని డిజిసిఎ వెల్లడించింది. ఎటిసి సమాచారం మేరకు రన్‌వే 23నుంచే గాల్లోకి టేకాఫ్ అయిందని, కొద్దిసేపటికే ఎటిసికి మేడేకాల్ అంటే అత్యవసరకాల్ వచ్చిందని ఆ కాల్ వచ్చిన కొద్ది క్షణాలకే విమానం కూలిపోయిందని తెలిపింది. ఎమర్జెన్సీ సమయాల్లో పైలట్లు మూడుసార్లు మేడే పదాన్ని చెపుతారు. ఫ్రెంచ్‌పదం మైడేర్‌నుంచి వచ్చింది. సాయంచేయండి అని దీని అర్థం విమానాలు, నౌకల్లోకూడా మేడేకాల్ వినియోగిస్తారు. ప్రస్తుతం ఎయిరిండియా బోయింగ్ పైలట్లుకూడా ఇదే పదం వినియోగించారు.

**మెయింటెనెన్స్‌లోపాలు..!**

ప్రమాదం జరిగిన విమానానికి సకాలంలో ఓవర్‌హాలింగ్‌చేయడంలో కూడా నిర్లక్ష్యం వహించినట్లు ఎయిర్‌ఇండియాపై ఆరోపణలున్నాయి. పలుపర్యాయాలు ఈవిమానానికేసాంకేతికలోపాలు ఎదురయ్యాయి. గడచిన ఏడాది డిసెంబరులో కూడా ఇదే విమానంలో పొగలు వచ్చాయి. ఏడాదిలో రెండుసార్లు సాంకేతిక సమస్యలు రాగా జూన్, డిసెంబరు మాసాల్లో కూడా భారీ ప్రమాదాలు తప్పినట్లు అధికారులు పేర్కొంటున్నారు. దీనిపై డిజిసిఎ కూడా తన దర్యాప్తులో విమానం సాంకేతిక లోపాలేనని ప్రాథమికంగా గుర్తించింది. కాగా విమానంలో 10 మందిక్రూసిబ్బందితోపాటు మొత్తం 242 మంది ప్రయాణిస్తుండగా 241 మందిప్రాణాలు వదిలినట్లు తేలింది.

**ప్రమాదంనుంచి బయటపడిన మృత్యుంజయుడు**

కాగా ఎయిరిండియా బోయింగ్ విమానప్రమాదంనుంచి ఏకైక ప్రయాణీకుడు మృత్యుంజయుడుగా బయటపడ్డాడు. అహ్మదాబాద్ పోలీస్ కమినర్ మాట్లాడుతూ 11ఎ సీటులో ఉన్న వ్యక్తి బయటపడ్డాడని, ప్రమాదంనుంచి నడుచుకుంటూ బయటకు వచ్చేసాడని, ఆ ప్రయాణీకుడిని రమేష్ విశ్వాస్‌కుమార్(38)గా గుర్తించామని చెప్పారు. మరో ప్రయాణీకుడు ఢిల్లీనుంచి అహ్మదాబాద్‌కు వస్తున్న సమయంలోనే విమానంలో సమస్యలున్నట్లు గుర్తించి వాటిని విడియోతీసి వైరల్‌చేసాడు. ఎసి, సీట్లు, పారిశుధ్యం వంటి వాటితోపాటు విమానంలో సాంకేతికసమస్యలు కూడా ఉండొచ్చని ట్వీట్‌చేసాడు. వీటన్నింటినీ గుర్తించి విమానం ఢిల్లీనుంచి అహ్మదాబాద్‌కు చేరుకోగానే తాను దిగిపోయినట్లు ఆకాశ్‌అవస్థ అనే ప్రయాణీకుడు తన ట్వీట్‌తో వైరల్‌చేయడంతో విమానంలో సాంకేతికలోపాలు ఎక్కువగానే ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు.

## మంటల వల్లే సాయం ఆలస్యం

>> హోంమంత్రి అమిత్‌షా ఆవేదన వ్యక్తంచేసారు. ఎయిరిండియా బోయింగ్‌డ్రీమ్‌లైనర్ కుప్పకూలిన ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. అహ్మదాబాద్ ఆసుపత్రులకువెళ్లి ఆయన క్షతగాత్రులను పరామర్శించారు. అలాగే ఏకైకమృత్యుంజయుడు రమేష్ విశ్వాస్‌కుమార్‌ను కూడా ఆయన ఓదార్చారు. అతనికి అన్నివిధాలా అండగా ఉంటాం. మృతులను గుర్తించేందుకు డిఎన్ఎ పరీక్షలుచేస్తున్నామని పరీక్షలుచేసిన తర్వాతనే మృతుల వివరాలను వెల్లడిస్తామని ఆయన అన్నారు. ఆయన వెంట పర్యటనలో కేంద్ర పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు, గుజరాత్‌సీఎం భూపేంద్రపటేల్ ఇతర మంత్రులు అధికారులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం

>> భరిస్తుందని, వారికి అవసరమైన అన్ని సంరక్షణ దీర్ఘకాలిక అవసరాలకు అండగా నిలుస్తుందని టాటాసన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ ప్రకటించారు. కాగా ఈ విమానంలో 169 మంది భారతీయులుంటే పదిమంది సిబ్బంది. 53 మంది బ్రిటన్‌పౌరులు, ఏడుగురు పోర్చుగల్ జాతీయులు, ఒకరు కెనడా దేశస్తుదున్నారు. మృతుల్లో 217 మంది పెద్దలు, 11 మంది పిల్లలు, ఇద్దరు పసికందులు న్నారని అహ్మదాబాద్ పోలీస్ కమిషనర్ స్వయంగా ప్రకటించారు. విమానప్రమాదంలో పూర్తిగా దెబ్బతిన్నట్లు చెపుతున్న వైద్యకళాశాల భవనాన్ని టాటా సన్స్ పునర్‌నిర్మిస్తుందని చంద్రశేఖరన్ హామీ ఇచ్చారు.

## మృత్యుంజయుడు ఒక్కడే

>> సమయంలోనే విమానంలో సమస్యలున్నట్లు గుర్తించి వాటిని విడియోతీసి వైరల్‌చేసాడు. ఎసి, సీట్లు, పారిశుధ్యం వంటి వాటితోపాటు విమానంలో సాంకేతికసమస్యలు కూడా ఉండొచ్చని ట్వీట్‌చేసాడు. వీటన్నింటినీ గుర్తించి విమానం ఢిల్లీనుంచి అహ్మదాబాద్‌కు చేరుకోగానే తాను దిగిపోయినట్లు ఆకాశ్‌అవస్థ అనే ప్రయాణీకుడు తన ట్వీట్‌తో వైరల్‌చేయడంతో విమానంలో సాంకేతికలోపాలు ఎక్కువగానే ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు.

## చార్టెడ్ అక్కౌంటెంట్లకు కేంద్రంగా హైదరాబాద్: డి.సిఎం భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్12:** తెలంగాణ రైజింగ్.. తెలంగాణ రాష్ట్రం ఈ దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఇనిస్ట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఇండియా(ఐసిఏఐ), హైదరాబాద్ శాఖల ఆధ్వర్యంలో శిల్పకళా వేదికలో ఏర్పాటుచేసిన సిఏ విద్యార్థుల జాతీయస్థాయి సదస్సులో డిప్యూటీ సీఎం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఫ్యూచర్ సిటీ, మూసి పునర్జీవం, రీజినల్ రింగ్ రోడ్డు తో పాటు అనేక పరిశ్రమలకు కేంద్రంగా తెలంగాణ మారిందని అన్నారు. ఐటీ, ఫార్మా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, టెక్స్ టైల్ పార్క్ వంటి వాటితో అభివృద్ధిలో ప్రపంచ పటంలో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకుందని వివరించారు. శర వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ దేశవ్యాప్తంగా బయటికి వస్తున్న సిఏ విద్యార్థులకు కూడా వేదికగా మీ ముందు ఉందని అన్నారు. సిఏ కోర్స్ పూర్తి చేసుకుని వస్తున్న విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రంలో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని భరోసా ఇచ్చారు. భారతదేశ ఆర్థిక, ధన, వినియోగ నైతికతకు మూల స్తంభంగా ఇనిస్ట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఇండియా (ఐసిఏఐ) నిలుస్తుంది అన్నారు. చార్టెడ్ అకౌంట్ టెంట్లు నైతికతకు కట్టుబడి ఉండాలని అన్నారు.

## విమానంకూలిపోయిన ఘటనపై సిఎం రేవంత్‌రెడ్డి విచారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్12:** అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై ముఖ్య మంత్రి రేవంత్ విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు విమానంలో దాదాపు 200 మందికిపైగా ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారనే సమాచారం తెలియటంతో.. అందరూ సురక్షితంగా ఉండాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. బాధితులను, వారి కుటుంబాలను ఆదుకోవడానికి వీలైనంత వేగంగా సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

**విమాన ప్రమాద ఘటనపై అసెంబ్లీ స్పీకర్ దిగ్భ్రాంతి**

అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో పెద్ద ఎత్తున ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు స్పీకర్ ప్రసాద్ కుమార్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన వారు త్వరితంగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## విమాన ప్రమాదం పట్ల కెసిఆర్ దిగ్భ్రాంతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్12:** గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నివాసాల మీద విమానం కూలడంతో జరిగిన ఘోర ప్రమాదంలో ప్రయాణికులు, సామాన్యులు, సహా వైద్య విద్యార్థులు మరణించడం పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ, సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన కుటుంబాలను ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆర్థికంగా ఆదుకోవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కేసీఆర్ కోరారు. తమ ఆప్తులను కోల్పోయి శోకతప్త హృదయులైన కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పవిత్రమైన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

**మృతుల ఆత్మకు శాంతి చేకూరాలి: హరీశ్‌రావు**

అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానం కుప్పకూలిపోవడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలుపుతూ.. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులకు బలం చేకూరాలని, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## తెలంగాణలో జిల్లా ఇన్‌చార్జీ మంత్రుల మార్పు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్12:** తెలంగాణ ప్రభుత్వం జిల్లా ఇన్‌చార్జి మంత్రులను మారుస్తూ నిర్ణయం తీసుకున్నది. కేబినెట్‌లోకి కొత్తగా తీసుకున్న మంత్రులకు సైతం బాధ్యతలు అప్పగించింది. పాత మంత్రులకు కేటాయించిన జిల్లాలను మార్చింది. మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా గడ్డం వివేక్ వెంకటస్వామి బాధ్యతలు అప్పగించింది. నల్లగొండకు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఖమ్మం జిల్లాకు వాకిటి శ్రీహరి, ఆదిలాబాద్‌కు జూపల్లి కృష్ణారావు బాధ్యతలు అప్పగించింది. నిజామాబాద్ ఇన్‌చార్జిగా సీతక్క, కరీంనగర్‌కు తుమ్మల నాగేశ్వర రావు, మహబూబ్‌నగర్‌కు దామోదర్ రాజనర్సింహా, రంగారెడ్డి జిల్లాకు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్‌చార్జిగా పొన్నం ప్రభాకర్, వరంగల్ జిల్లా ఇన్‌చార్జిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డికి బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 13-06-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
విదియ మ.3.16
పూర్వాషాఢ రా.11.18
వర్జ్యం ఉ.7.39-9.19
దు.ఉ.8.12-9.04, 2) మ.12.34-మ.1.26
శుభసమయం : ఉ.9.25-10.00, 2) సా.6.30-7.10
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** ఏపని చేపట్టినా విజయవంతంగా పూర్తిచేస్తారు. విలువైన వస్తు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

**వృషభం :** ఆరోగ్య, వాహనాల విషయాలలో మెలకువ చాలా అవసరం. ఉద్యోగులకు పదోన్నతి అవకాశాలు.

**మిథునం:** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**కర్కాటకం :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. మిత్రుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**సింహం:** జీవితభాగస్వామి సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. శుభవార్తలు వింటారు.

**కన్య :** ముఖ్యమైన వ్యవహారాలలో సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు. గృహ యోగం.

**తుల :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. సోదరుల నుండి ధనలాభం పొందుతారు.

**వృశ్చికం:** పారిశ్రామిక, వైద్య రంగాలలోని వారికి విదేశీ పర్యటనలువుంటాయి. ఉద్యోగ యత్నాలు కలిసివస్తాయి.

**ధనుస్సు:** జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందిస్తారు. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**మకరం:** సంఘంలో ప్రత్యేక గుర్తింపు పొందుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపందాలుస్తాయి.

**కుంభం:** వైద్య, విద్య రంగాలలో వారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మీనం :** బంధువుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



గురువారం అహ్మదాబాద్‌లో ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా విమానం దృశ్యం

## బ్లాక్‌బాక్స్ రికవరీలో అధికారులు నిమగ్నం!

### పక్షులు ఢీకొనడంవల్లే కూలిపోయిందా?

**అహ్మదాబాద్,జూన్ 12:** అహ్మదాబాద్‌లో కుప్పకూలిన ఎయిరిండియా బోయింగ్‌డ్రీమ్‌లైనర్ విమానానికి సంబంధించి బ్లాక్‌బాక్స్‌ను రికవరీచేసేందుకు డిజిసిఎ అధికారులు కృషిచేస్తున్నారు. అటు సర్దార్‌పటేల్ ఎయిర్‌పోర్టు అధికారులతోపాటు, టాటా ఎయిరిండియా అధికారులు కూడా బ్లాక్‌బాక్స్ స్వాధీనం అయితే ప్రమాదానికి గల అసలు కారణాలు తెలుస్తాయని చెపుతున్నారు. బ్లాక్‌బాక్స్ అనేది విమానం పనితీరు, పైలట్లమధ్య సంభాషణలను రికార్డుచేసేందుకు ఈ బాక్స్ ఏర్పాటుచేస్తారు. ఫ్లైట్ డేటా రికార్డర్, కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ రెండు భాగాలను బ్లాక్‌బాక్స్‌గా పరిగణిస్తారు. ఫ్లైట్ డేటా రికార్డర్ విమానం ఎంత ఎత్తులో ఉంది. ఎంతవేగంతోప్రయాణిస్తోంది. ఫ్లైట్‌కంట్రోల్స్ పనితీరును రికార్డుచేస్తుం ది. ఫ్లైట్‌డేటా రికార్డర్ ఎత్తు వేగం ఇంజిన్‌థ్రస్ట్ ఫ్లైట్ పాత్ డేటాతోసహా మొత్తం ముఖ్యమైన టెక్నికల్ పారామీ టర్స్ అన్నీ నమోదుచేస్తుంది. ఇక కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ పైలట్లమధ్య సంభాషణలు ఎటిసినుంచి వచ్చే ఆదేశాలు సేకరిస్తుంది. ఈ బాక్స్ లబిస్తే విమానప్రమాదానికి గల కారణాలు తెలుస్తాయి. ఈ బ్లాక్ బాక్సులు అత్యంత దృఢంగా ఉంటాయి. ఎలాంటి ప్రమాదం అయినా తట్టుకుంటాయి. ప్రకాశవంతమైన నారింజరంగులో ఉంటే ఈ బాక్స్ పేలుళ్లు, మంటలు, నీటిపీడనం, హైస్పీడ్‌క్రాష్‌లను కూడా తట్టుకుంటుంది. 25 గంటల ఫ్లైయిట్ సమాచారాన్ని రికార్డుచేసి ఈ బ్లాక్‌బాక్స్ భద్రపరుచుకునే సామర్థ్యంతో ఉంటుంది. వైమానికరంగంలోపనిచేసిన సీనియర్ పైలట్ కెప్టెన్ సౌరభ్ భట్నాగర్ బహుశా పక్షలు ఢీకొనడంవల్ల రెండు ఇంజన్లు శక్తిని కోల్పోయి ఉంటాయన్న అనుమానం వ్యక్తంచేసారు. టేకాఫ్ బాగానే ఉందని, లానయండింగ్‌గేర్ పైకి లేవడానికి ముందే విమానం కిందకు దిగుతున్నట్లుకనిపించిందన్నారు. ఇది ఇంజిన్ వైఫల్యాన్ని సూచిస్తోందని, విమానానికి లిఫ్ట్ అయ్యేందుకు కావాల్సిన శక్తిలేకపోవడంవల్లే జరిగినట్లు కనిపిస్తున్నదన్నారు. టేకాఫ్ అసమానంగా జరిగిందని, నియంత్రణలేకుండా కిందకు వచ్చిందని అందువల్లనే పైలట్ మేడేకాల్‌చేసినట్లు స్పష్టం అవుతోందన్నారు. టేకాఫ్ సమయంలో పక్షులు ఢీకొట్టి ఉంటే, ఆరేడు నిమిషాల తర్వాత పడిపోవడం ప్రారంభం అయి ఉండవచ్చని అంచనావేసారు. ఇది చాలా కొత్త విమానం అని చెపుతూనే 11 ఏళ్ల విమానంకాబట్టి సాంకేతికసమస్యలు కూడా తక్కువగానే ఉండవచ్చని అంచనావేసారు.



విమాన ప్రమాదంలో మరణించిన పైలట్లు

## బిజె వైద్యకళాశాల హాస్టల్‌పై పడిన విమానశకలాలు

### 20 మందికి పైగా విద్యార్థులు మృతి

**అహ్మదాబాద్, జూన్ 12:** నగరంలోప్రమాదానికి గురయిన ఎయిర్‌ఇండియా విభాగం ఎఐ-171 జనావాసాల్లోపడింది. దీనితోని కొన్ని భాగాలుఅక్కడే ఉన్న బిజె మెడికల్ కళాశాల యూజి హాస్టల్‌భవనాలపై పడ్డాయి. ఇందులోనే మెడికల్‌కళాశాల యుజి విద్యార్థులు బసచేస్తున్నారు. అందరికీ భోజనవిరామసమయం కావడంతో అందరూ హాస్టల్‌లోనే ఉన్నట్లు తేలింది. శకలాలు భవనంపైపడి ఒకచోట భారీ స్థాయిలో మంటలు చెలరేగాయి. కనీసం 20మందికిపై విద్యార్థులు మృతిచెందినట్లు అధికారులు చెపుతున్నారు. ప్రమాదంజరిగిన నిమిషాల్లో సహాయక సిబ్బంది అక్కడికి చేరుకోవడంతో పలువురిని సురక్షితంగా బయటకు తీసారు. ప్రస్తుతంమూడు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలుచేపట్టాయి. వదోదరనుంచి మరో రెండు బృందాలను అక్కడికి తరలిస్తున్నారు. ప్రమాదస్థలినుంచి అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రివరకూ గ్రీన్‌కారిడార్‌ను ఏర్పాటుచేసారు.

## బోయింగ్ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు!

### పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు

**అహ్మదాబాద్,జూన్ 12:** సాంకేతికలోపంతో కుప్పకూలిన టాటా ఎయిరిండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్‌ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించామని కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. విజయవాడలో ఉన్న కేంద్ర మంత్రి ప్రధానిమోడీ ఫోన్‌చేయడంతో హుటాహుటిన అక్కడినుంచే నేరుగా అహ్మదాబాద్‌కువెళ్లారు. అనంతరం ఆయన ప్రమాద స్థలాన్ని పరిశీలించిన తర్వాత మాట్లాడుతూ ప్రమాద ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, ప్రధానిమోడీ ఫోన్‌చేసి ప్రమాదం గురించి ఆరాతీసారని, ప్రమాదం తెలిసినవెంటనే తాను నేరుగా ప్రమాదస్థలానికి వచ్చి పరిశీలించి మొత్తం వివరాలు ప్రధాని మోడీజీకి అందచేసానన్నారు. సంఘటనపై సమగ్ర దర్యాప్తుజరుగుతోందని, అన్ని కోణాల్లో లోతైన నిష్పాక్షికమైన దర్యాప్తుచేస్తామని చెప్పారు. అధికారులతో సమావేశం తర్వాత మరిన్ని వివరాలు అందిస్తామన్నారు.

## మోగిన బడి గంటలు

>> ఎయిడెడ్, గురుకులాలు, ఇలా అన్ని రకాల యాజమాన్యాల పాఠశాలలు గురువారం కొత్త విద్యా సంవత్సరంలోకి అడుగుపెట్టాయి. మొదటి రోజు కావడంతో విద్యార్థులు సంతోషంగా స్కూల్స్‌కి హాజరయ్యారు. గత ఏడాది వారు చదివిన తరగతి కాకుండా.. పై తరగతి చేరడంతో విద్యార్థులు ఉత్సాహంతో పాఠశాలలోకి చేరుకున్నారు. అయితే కొన్నిచోట్ల కొన్ని గురుకులాలకు సంబంధించి అద్దె బకాయిలు ఉండటంతో.. భవన యజమానులు గేట్లకు తాళాలు వేసిన సంఘటనలు కూడా రాష్ట్రంలో అక్కడక్కడా చోటు చేసుకున్నాయి. హైదరాబాద్‌లోనూ ఇటువంటి సంఘటనలు జరిగాయి. అయితే వేసవి సెలవుల అనంతరం మొదటి రోజు కావడంతో.. గురుకులాలకి తాళాలు వేసిన చోట విద్యశాఖ అధికారులతో పాటు రెవిన్యూ అధికారులు(తహసీల్దార్) జోక్యం చేసుకొని అద్దె బకాయిలు విషయంలో మాట్లాడటంతో యజమానులు తిరిగి భవనాల తాళాలను తీయడంతో విద్యార్థులు లోపలికి వెళ్లారు.

## దేవుడి భూములపై కన్నేస్తే 'పిడి' కొరడా

>> తదితరుల ద్వారా... సీలింగ్ యాక్ట్ నిబంధనల మేరకు సదరు భూమిని 1976 సంవత్సరంలో దేవాదాయ శాఖకు అప్పగించారన్నారు. అప్పటి నుంచి ఈ భూమి దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నదన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ భూమిని కాపాడుతూ వచ్చాయని అయితే, ఈ భూములను కబ్జా చేసేందుకు కొంతమంది పని చేస్తున్నారని మంత్రి ఆగ్రహించారు. దేవాదాయ శాఖ భూములు కబ్జాకు పాల్పడిందే ఎవరైనా సరే వదిలే ప్రసక్తే లేదని మంత్రి సురేఖ హెచ్చరించారు. కబ్జాకు గురైన భూములను స్వాధీనం చేసుకొని కబ్జా దారులపై పీడీ యాక్ట్ పెడుతామని హెచ్చరించారు. చెంగిచెర్ల భూములు, 1976లో టీఎల్పీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దేవాదాయ శాఖకు దక్కాయన్నారు. అయితే, వీటిని కొంతమంది ప్రయివేటు వ్యక్తులు కబ్జా చేసి విల్లాల నిర్మాణాలు చేపడుతున్నట్టు తమకు ఫిర్యాదులు వచ్చాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక ఎమ్మార్వోతో కలిసి కొంతమంది నకిలీ సర్వే చేయించి అక్రమంగా సొంతం చేసుకునే ప్రయత్నం చేసినట్టు తెలిపారు. తాజాగా ఏడీ సర్వే చేయించగా ఈ భూములన్నీ దేవాదాయ శాఖకు చెందిన భూములుగా తేలినట్టు మంత్రి సురేఖ చెప్పారు. ఈ కబ్జా అంశం, మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, జంగయ్య యాదవ్...వరంగల్ వెళ్తున్న మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకొచ్చారన్నారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి కొండా సురేఖ వెనువెంటనే రెవెన్యూ, దేవాదాయ, పోలీసు అధికారులను పిలిపించి తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌తోనూ ఫోన్‌లో మాట్లాడారు. దేవాదాయ శాఖకి చెందిన ఈ 30 ఎకరాల భూములను రక్షించి బార్ కోడ్ చేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దేవాదాయ శాఖ అధికారులు ఈ భూములు పరిరక్షించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కీసర ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, మేడిపల్లి తహసీల్దారు హసీనా, దేవాదాయ శాఖ సర్వేయర్లు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీగా ఐఎఎస్‌ల బదలీ

>> తెలంగాణ భవన్ కార్యదర్శి(కోఆర్డినేషన్). వీపీ గౌతమ్-గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శిగా అదనపు బాధ్యతలు. నిర్మలా క్రాంతి-సెక్రటరీ హ్యూమన్ రైట్స్ కమిషన్, మైనారిటీ ఫైనాన్స్ కమిషన్ ఎండీగా అదనపు బాధ్యతలు. సి ప్రియాంక-స్పెషల్ కమిషనర్ ఐ అండ్ పిఆర్. చాహత్ బాజ్‌పాయ్-మున్సిపల్ కమిషనర్, గ్రేటర్ వరంగల్. అశ్విని తనాజీ-అదనపు కలెక్టర్ కరీంనగర్. ప్రపుల్ దేశాయ్-మున్సిపల్‌కమిషనర్ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్. షఫీయుల్లా-సెక్రటరీ మైనారిటీ వెల్ఫేర్. విఎస్ఎన్‌వి ప్రసాద్-డైరెక్టర్, అర్బన్ ఫారెస్టీ, హెచ్ఎండిఏ. నిఖిల్ చక్రవర్తి-డైరెక్టర్ ఇండస్ట్రీస్. జె.శంకరయ్య-తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ఎండీ.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. భూతాపం పెరగకుండా చూడాలని సూచించారు. గురువారం సిఐఐ, గ్రీన్ కో ఆధ్వర్యంలో గ్రీన్ కో సమ్మిట్‌ను మంత్రి ప్రారంభించారు. గ్రీన్ కో సమ్మిట్‌కు ముఖ్య అతిథిగా శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 2025 జూన్ 12, 13 తేదీలలో హైదరాబాద్‌లో గ్రీన్ కో సమ్మిట్ జరుగుతుందని, ఈ సమ్మిట్ సుస్థిరత, గ్రీన్ టెక్నాలజీ, బాధ్యతాయుత వ్యాపార పద్ధతులకు అంకితం చేయబడిందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు కొత్త పాలసీ తెచ్చామని అన్నారు. సాంకేతికతతో కాలుష్యాన్ని తగ్గించేలా పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# కెటిఆర్‌కు మరో అరుదైన ఆహ్వానం

## ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్‌లో ప్రసంగించాలని పిలుపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 12:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో అరుదైన ఆహ్వానం అందింది. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ 2025లో ప్రసంగించేందుకు రావాలని ఆహ్వానించారు. ఈ ఫోరమ్ జూన్ 20,21వ తేదీల్లో యూకేలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో జరగనుంది. భారత అభివృద్ధికి ఫ్రంటీయర్ టెక్నాలజీస్ అనే థీమ్‌పై ఈ ఏడాది ఫోరమ్ దృష్టిసారించింది. భారత్‌లో సాంకేతికత, ఇన్నోవేషన్, సస్టయినబిలిటీని కలగలిపి ముందుకెళ్లే అంశాలపై ఈ ఫోరమ్‌లో చర్చ జరగనుంది. ఈ నేపథ్యంలో తన విలువైన అభిప్రాయాలను తెలియజేసేందుకు రావాలని కేటీఆర్‌కు ఫోరమ్ వ్యవస్థాపకుడు, చైర్‌పర్సన్ సిద్ధార్థ్ సెథీ ఆహ్వాన లేఖ పంపించారు. భారతదేశ అభివృద్ధికి మీరు చూపించిన మార్గదర్శకత, టెక్నాలజీ ఆధారిత పాలన, పెట్టుబడుల వృద్ధికి మీరు తీసుకున్న చర్యలు అంతర్జాతీయ వేదికపై యువతకు ప్రేరణ కలిగిస్తాయి అని ఆయన లేఖలో పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్‌లో భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు అనే ప్రధాన అంశంపై చర్చ జరగనుంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేందుకు తీసుకున్న చర్యలు, అభివృద్ధి దిశగా అమలు చేసిన పారిశ్రామిక విధానాలు, ప్రజాసేవలను మెరుగుపరచడంలో సాంకేతిక వినియోగం వంటి అంశాలపై కెటిఆర్ ప్రసంగించనున్నారు.

# జక్లేర్ వద్ద ఘోరప్రమాదం

## లారీని ఢీకొన్న వోల్వో బస్సు

## 18 మందికి తీవ్రగాయాలు

**మక్తల్ టౌన్, జూన్ 12, ప్రభాతవార్త :** మక్తల్ మండల శివారులో గల జక్లేర్ వద్ద గురువారం తెల్లవారు ఝామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. 30 మంది ప్రయాణికులతో ఉన్న వోల్వో బస్సు లారీని ఢీకొనడంతో 18 మందికి తీవ్ర గాయాలయ్యాయి. పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది.



నుజ్జునుజ్జయిన ఓల్వో బస్సు ముందుభాగం

ఈ సంఘటన గురువారం తెల్లవారుజామున మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జక్లేర్ పరిసర ప్రాంతాల్లో జరిగింది. శివమొగ్గ నుంచి 30 మంది హైదరాబాద్‌కి వెళ్తున్న శ్రీ దుర్గాంబా ట్రావెల్స్ బస్సు వర్షం పడుతుండటంతో ప్రమాదవశాత్తు లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసం కావడంతో దాదాపు 18 మందికి ప్రయాణికులకు తీవ్ర గాయాలు కాగా డ్రైవర్ రెండు కాళ్ళు విరిగి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం అందింది. పలువురి ప్రయాణికుల పరిస్థితి కూడా విషమంగా ఉండగా సమాచారం అందుకున్న మక్తల్ పోలీసులు సహాయక చర్యలు చేపడుతున్నారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది. ఈ బస్సులో దాదాపు 30 మంది పైనే ప్రయాణికులు ఉన్నారు.

# విమాన ప్రమాదంపై మంత్రులు

## పొంగులేటి, జూపల్లి కృష్ణారావు దిగ్భ్రాంతి

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** అహ్మదాబాద్‌లో జరిగిన విషాదకర విమాన ప్రమాదంపై మంత్రి జూపల్లి దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో వారికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి , విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన సమయంలో విమానంలో దాదాపు 250 మందికిపైగా ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారన్న సమాచారం, ఆపై ఎవరూ బ్రతికి ఉండే అవకాశం లేదంటూ అధికారుల చెప్పడం తన మనసు కలచివేసిందని ఓ ప్రకటనలో తెలిపారు. అంతేగాక ఈ ఘటనలో విమానం కూలి కొంతమంది వైద్యులు, వైద్యవిద్యార్థులు, గుజరాత్ మాజీ సిఎం విజయ్‌రూపానీ మృతికి మంత్రి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. క్షతగాత్రులు సత్వరమే కోలుకోవాలన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

**మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహా**

అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంపై తెలంగాణ రాష్ట్ర మంత్రులు తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు. బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తోపాటు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన తీవ్రంగా కలిచివేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ విచారం వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటన జరగడం దురదృష్టకరమని, విమాన ప్రమాద ఘటన యావత్ ప్రపంచాన్ని విషాదంలో ముంచిందన్నారు. విమాన ప్రమాదంలో మరణించిన మృతులకు సంతాపాన్ని ప్రకటించిన మంత్రి పొన్నం వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఆ కుటుంబాలకు దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు. క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం అందించాలని గుజరాత్ ప్రభుత్వానికి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. విమాన ప్రమాదంపై వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న వారంతా సురక్షితంగా బయటపడాలని మంత్రి ప్రార్థించారు. బాధితులను రక్షించేందుకు సహాయక చర్యలు విస్తృతం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి, గుజరాత్ ప్రభుత్వానికి మంత్రి దామోదర రాజనర్సింహా విజ్ఞప్తి చేశారు.

**దురదృష్టకర ఘటనతో మనసు కలిచివేసింది: పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్**

గుజరాత్ అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్లే ప్రయాణంలో ఉన్న విమానం జనావాసాలపై కుప్పకూలిన విషాద ఘటనపై టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకమైన ఘటన తన హృదయాన్ని కలిచివేసిందని, ప్రమాదంలో ప్రయాణికులు, మెడికల్ సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే శక్తి దక్కాలని ప్రార్థిస్తున్నా అని ఆయన సంతాప ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి స్తున్నాను. వారికి తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# మంత్రి పదవులు, పార్టీ పదవులపై ఒత్తిడి పెంచుతున్న బిసిలు

## పలు బిసి సంఘాలతో పిసిసి చీఫ్ మహేష్‌కుమార్ సమావేశాలు

**హైదరాబాద్, జూన్ 12,ప్రభాతవార్త:** జాతీయ కాంగ్రెస్ పార్టీ మంత్రివర్గవిస్తరణ చేసి తెలంగాణలో తేనెతుట్టేను కదిల్చింది. ఇంకా మూడు మంత్రి పదవులు ఖాళీగా ఉండటం, టిపిసిసి కార్యవర్గం విస్తరించాల్సి ఉండటంతో వెనుకబడిన తరుగతులు తమ వర్గంకు ప్రాధాన్యత ఇవ్వాలంటే తమ సమాజికవర్గంకు అవకాశం ఇవ్వాలని ఒకరికి మించి ఒకరు పోటాపోటిగా గాంధీభవన్‌కు వస్తున్నారు. గురువారం మున్నూరుకాపులు,యాదవులు మంత్రి పదవుల కోసం పార్టీ పదవుల కోసం టిపిసిసి చీఫ్‌ను కలిసి విన్నపాలు విన్నవించుకున్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విలేఖరులతో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గొల్ల కురమ వర్గం నుంచి ప్రాతినిధ్యం లేకుండా ఏనాడు కూడా మంత్రి మండలి లేదని ఇప్పుడు మా వర్గంకు చోటు కల్పించాలని గొంతు విప్పారు. ఆదిశ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలని 33జిల్లా నుంచి మున్నూరు కాపులు వచ్చారు. మున్నూరు కాపులతో మొదట విడిగా సమావేశమైన టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో బిసి నేతలు సమావేశమైనారు. పార్టీ, ప్రభుత్వ పదవుల్లో బడుగులకు ప్రాధాన్యత ఇవ్వడం హర్షం వ్యక్తం చేస్తూనే, బిసిలకు ప్రాధాన్యత శాఖలలో అవకాశాలు కల్పించడంలేదని ఆరోపణలు చేశారు. ప్రాధాన్యతకలిగిన పోస్టులు కొన్ని సమాజిక వర్గాలకు మాత్రమే అందుతున్నాయని సమాచార కమిషనర్ లుగా అవకాశం కల్పించాలని మహేష్ గౌడ్‌ను బిసి సంక్షేమ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ కోరారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలోని బిసి ప్రతినిధుల బృందం ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం అమలు కోసం కృషి చేస్తున్న పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌ను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడుగా మహేష్ కుమార్‌గౌడ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో బడుగులకు న్యాయం చేసే దిశలో ఆలోచిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జునఖర్గే లను ఒప్పించి బిసిలకు మంత్రి పదవులు, ఎమ్మెల్సీ పదవులు, ప్రాధాన్యత కలిగిన నామి నేటెడ్ పదవులు ఇప్పించాలని కోరారు. ఇటీవల ఎమ్మెల్సీ పదవుల ఎంపికలో వందకు వంద శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళకు కట్టబెట్టడం, అలాగే రెండోసారి మంత్రివర్గ విస్తరణలో కూడా ఇదే ఒరవడిలో మొత్తం బీసీ ఎస్సీ ఎస్టీలకు మంత్రి పదవులు ఇవ్వడంతో పాటు ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పార్టీ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర ఉపాధ్యక్షులలో, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ చరిత్రలోనే 70 శాతం పదవులు బడు గులకు ఇచ్చారని, అతి ముఖ్యమైన పిసిసి పొలిటికల్ అఫైర్స్ కమిటీ, ఇతర అన్ని కమిటీలలో కూడా బడుగులకు తగిన ప్రాధాన్యత కల్పించడం గొప్ప విషయం అన్నారు. ఇటీవల ప్రభుత్వం నియమించిన సమాచార కమిషనర్‌లో బిసిలకు అన్యాయం జరిగిందని, తక్షణమే సరిదిద్ది బిసిలకు సమాచారం కమిషనర్‌గా అవకాశం కల్పించాలన్నారు. పిసిసి చీఫ్‌ను కలిసిన బీసీ ప్రతినిధుల బృందంలో బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి, కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, కో ఆర్డినేటర్ ఉప్పరి శేఖర్ సగర, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ తదితరులు ఉన్నారు



# మంత్రి తుమ్మలను విచారించనున్న జస్టిస్ పిసి ఘోష్?

## తుమ్మల నాగేశ్వర్‌రావు లేఖ ఇవ్వడంతో ఉత్కంఠ

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ వైఫల్యంపై విచారణ జరుపుతున్న జస్టిస్ పిసిఘోష్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలనాగేశ్వర్‌రావును విచారణకు పిలిచే అంశంపై సర్వత్రా ఉత్కంఠత నెలకొంది. పిసిఘోష్ శుక్రవారం హైదరాబాద్ నుంచి స్వస్థలంకు వెళ్ళి పోతుండటంతో ఆయన తిరిగి వచ్చాక ఇంకా ఎవరికైనా సమన్లు జారీచేసి విచారణచేస్తారా అనే అంశంపై అనిశ్చితి నెలకొంది. కాళేశ్వరం కమీషన్ ఎదుట తన పేరును ఈటెల రాజేందర్ ప్రస్తావించడంపై అభ్యంతరం వ్యక్తంచేస్తూ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పిసిఘోష్ కమీషన్‌కు లేఖ రాశారు. తుమ్మడి హట్టి వద్ద నెలకొన్న అంశాలను అధ్యయనం కోసం అప్పటి సిఎం కెసిఆర్ హరీష్‌రావు చైర్మన్‌గా ఆర్థిక మంత్రి ఈటెల రాజేదర్, తుమ్మలనాగేశ్వర్‌రావుతో ఒక సబ్‌కమిటీ వేశారు. ఈ అంశంను జస్టిస్ ముందు ఈటెల చెప్పడంతో తుమ్మల నాగేశ్వరావు క్యాబినెట్ సబ్‌కమిటీ అన్ని ప్రాజెక్టుల అధ్యయనం కోసమే కానీ కాళేశ్వరం కోసం కాదని దీనిపై ఈటెలపై చర్యలు తీసుకోవాలని లేఖలో విజ్ఞప్తిచేశారు. క్యాబినెట్ సబ్‌కమిటీ వేశారా లేదా అనే అంశంపై తుమ్మల నుంచి వాగ్మూలం తీసుకొంటేనే జస్టిస్ ఇచ్చే తుది నివేదికకు శాసనాత్మకత వస్తుందని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. జస్టిస్ పిసిఘోష్ మంత్రి తుమ్మలను కూడా ఈ అంశంలో విచారణకుపిలిచే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఏదీ ఏమైనా క్యాబినెట్ సబ్‌కమిటీ అంశం ఈటెల రాజేందర్ తెరపైకీ తేవడంతో జూలైలో 31తో ముగిసిపోనున్న పిసిఘోష్ కమిటీ కాలపరిమితిలో నివేదిక అందజేయడానికి వేగం పెంచే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇప్పటికే ఆనాటి ఆర్థిక మంత్రి ఈటెలరాజేందర్‌ను, నీటిపారుదలశాఖ మంత్రులుగా వ్యవహరించిన హరీష్‌రావును, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను విచారణ చేయడంతో దాదాపు కమీషన్ ఆఖరు ఘట్టంకు చేరుకొన్నప్పటికి తుమ్మలను విచారణకు పిలిచే అంశంతో ఈ విచారణ కాలపరిమితిలో అది సాధ్యమా కాదా అనే మీమాంస ఎదురవుతోన్నది. పిసిఘోష్ జూలై మొదటివారం తిరిగి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.



# అసెంబ్లీ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌తో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ సతీష్ మహానా భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 12:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ సతీష్ మహానా గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ సతీష్ మహానా హైదరాబాద్ పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా సతీష్ మహానా దంపతులు బంజారాహిల్స్, మంత్రుల నివాసంలోని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ అధికార నివాసానికి వచ్చి కలిశారు. తన నివాసానికి విచ్చేసిన ఉత్తరప్రదేశ్ స్పీకర్ దంపతులను తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ శాలువా, పుష్ప గుచ్ఛంతో సన్మానించి మెమొంటో బహుకరించారు. ఈసందర్భంగా తెలంగాణ, ఉత్తరప్రదేశ్ శాసనసభల నిర్వాహణపై ఇరువురు స్పీకర్లు ముచ్చటించారు. లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహాచార్యులు ఈ భేటిలో పాల్గొన్నారు.

# సందేహాలు రేకెత్తిస్తున్న ఆస్ట్రో షర్మిల ట్వీట్!

**అహ్మదాబాద్, జూన్ 12:** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం దేశ చరిత్రలోనే అతిపెద్ద విమానప్రమాదంగా నమోదయింది. కాగా ఈ ప్రమాదం సంభవించ వచ్చని ఆరునెలల ముందే ఒక జ్యోతిష్య నిపుణురాలు చెప్పినట్లుగా ఒక ట్వీట్ వైరల్ అవుతోంది. ఈ ప్రమాదంపై ఆస్ట్రో షర్మిష్టా అనే యువతి గతంలోనే చేసిన ట్వీట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. ఆమె 2024 డిసెంబర్ 29న చేసిన ట్వీట్‌లో 2025లో భారత ఏవియేషన్ రంగం అభివృద్ధి చెందుతుంది. కానీ సేఫ్టీ, సెక్యూరిటీ విషయంలో కొన్ని సవాళ్లు ఎదురవుతాయి. విమానం కూలింది అనే వార్తలు మనల్ని కలచివేస్తాయి" అని ఆమె ట్వీట్‌చేసింది. ఆనాడు ఆస్ట్రో షర్మిష్టా చేసిన ఈ ట్వీట్ ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది. అర్ధ సంవత్సరానికి ఈ స్థాయిలో విమాన ప్రమాదం జరిగిందని చూసి చాలా మంది నెటిజన్లు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఈ అంచనాలు ఎంత వరకు జ్యోతిష్యశాస్త్రంసాయంతో వాస్తవం అని తేల్చగలం అన్న సందేహాలు వస్తున్నాయి. కాలానుగుణంగా ఊహించినవా అన్న చర్చలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనతో పాటు ఇప్పటివరకు జరిగిన విమాన ప్రమాదాలను పరిశీలిస్తే, సాంకేతిక దోషాలు, నిర్వహణ లోపాలు, క్లైమేట్ మార్పులు వంటి అంశాలు కీలకంగా మారుతున్నాయి.







# క్షమించండి.. అనుమతి తీసుకోవాలని తెలీదు

## అవి ఫ్యామిలీతో కలిసి చేసిన పుట్టినరోజు వేడుకలు

## విదేశీ మద్యం లేదు: సింగర్ మంగ్లీ

**చేవెళ్ల, జూన్ 12, ప్రభాతవార్త:** ఫ్యామిలీతో కలిసి నా జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఈర్లపల్లిలోని త్రిపుర రిసార్ట్స్‌కి వెళ్లడం జరిగిందని, అనుకోకుండా అప్పటికప్పుడు జన్మదినం జరుపుకోవాలని అనుకున్నామని, అనుమతి తీసుకోవాలని నాకు తెలియదని, తెలిసి ఉంటే తప్పకుండా అనుమతి తీసుకుంటుండేనని, తెలిసి తప్పేందుకు చేస్తానని ఫోక్ సింగర్ మంగ్లీ ఓ విడియో విడుదల చేశారు. చిన్నఇంట్లో పార్టీ చేసుకునేలా తల్లి దండ్రులతోపాటు తమ స్నేహితులు మాత్రమే ఉన్నారని అక్కడ సౌండ్ సిస్టం, లిక్కర్ ఉందని, అనుమతి తీసుకోవాలని తెలియదని, స్థానిక లిక్కర్ మాత్రమే ఉందని, విదేశీ మద్యం లేదన్నారు. పార్టీలో ఓ వ్యక్తికి పాజిటివ్ వచ్చిందని అతను ఇతర ప్రాంతంలో మత్తుమందు తీసుకున్నాడని పోలీసుల విచారణలో తేలిందన్నారు. సమాజానికి రోల్‌మోడల్‌గా ఉంటానని అలాంటప్పుడు ఎం దుకు తప్పు చేస్తామని, తెలిస్తే మాత్రం కచ్చితంగా అనుమతి తీసుకుం టుండేనన్నారు. పోలీసులకు పూర్తిగా సహకరిస్తానని, ఎలాంటి తప్పు చేయలేదని, ఆధారాలు లేని అభియోగాలు చేయకండి అంటూ వేడుకున్నారు.

# సిఎం తీరు గల్లీలో దందాలు.. ఢిల్లీలో గులాంగిరి

## రేవంత్, బిజెపి దోస్తానా చాలాసార్లు బయట పడింది: ప్రశాంత్‌రెడ్డి ధ్వజం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 12:** గల్లీలో గలీజ్ దందాలు చేస్తూ ఢిల్లీలో గులాం గిరి చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తీరు ఉందని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్, కిషన్ రెడ్డి ఒక్కటే అని రేవంత్ రెడ్డి అన్న మాట అబద్ధం, అవాస్తవం. రేవంత్ రెడ్డి బీజేపీ ఒక్కటి అన్నది వాస్తవం. రేవంత్ రెడ్డి, బీజేపీ దోస్తాన్ చాలా సార్లు బయట పడింది. గురువారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూలోక్‌సభ ఎన్నికల్లో బలహీన అభ్యర్థులను పెట్టి బీజేపీ ఎంపీలు గెలవడానికి రేవంత్ రెడ్డి సహాయ పడ్డారని ఆరోపించారు.

స్వయంగా ఈ మాట బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. కిషన్ రెడ్డిని గెలిపించడానికి బీఆర్ఎస్‌లో ఉన్న దానం నాగేందర్‌ని సికింద్రాబాద్‌లో నిలబెట్టారు. కాంగ్రెస్ నుండి గతంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా పలుమార్లు పోటీ చేసిన అనుభవం ఉన్న జీవన్ రెడ్డికి కాదని ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేని వెలిచాల రాజేందర్‌కు కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌పై పోటీకి నిలిపారు. ఇలా నిజామాబాద్‌లో అరవింద్‌పై, మెదక్‌లో రఘునందన్‌పై, ఆదిలాబా ద్‌లో నగేశ్‌లపై రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి బలహీన అభ్యర్థులను నిలబెట్టారు. 8 మంది బీజేపీ ఎంపీలలో 7 మందిని రేవంత్ రెడ్డినే గెలిపించారు. బీజేపీ పార్టీ కూడా రేవంత్ రెడ్డిపై ఈగ వాలనివ్వడం లేదు అని ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు. స్వయంగా ప్రధాని మంత్రి మోదీ ఎలక్షన్ ప్రచారంలో తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ నడుస్తుంది అని మాట్లాడిన ఈడి, సీబీఐ ఎందుకు రావడం లేదు? ఓటుకు నోటు కేసు ఎటుపోయింది, ఎందుకు జాప్యం జరుగుతోంది? రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోయినప్పుడు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకదు కానీ ప్రధానిని కలవడానికి 15 నిమిషాల్లో అపాయింట్‌మెంట్ ఎలా దొరుకుతుంది..? బండి సంజయ్ బహిరంగంగానే రేవంత్ రెడ్డి పదవి కాపాడుకోవాలని సూచనలు ఇస్తున్నాడు. బీఆర్ఎస్‌ను రాజకీయంగా బొంద పెట్టడానికి కాంగ్రెస్, బిజెపి కలిసి పని చేయాలి అని బండి సంజయ్ అన్నారు.

బీజేపీ కాంగ్రెస్ ఒక్కటే అనే సంకేతం బండి సంజయ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి బీజేపీలో జాయిన్ అయితే స్వాగతిస్తామని ఎంపీ అరవింద్ అంటున్నారు. ఇది రేవంత్‌రెడ్డి, బీజేపీ దోస్తానకు సంకేతము కాదా..? నేను బీజేపీ స్కూల్‌లో చదువుకున్న అని రేవంత్ రెడ్డి ఢిల్లీలో అన్నారు. హైదరాబాద్‌లో అన్నది మోదీ విన్నాడో లేదో అని మళ్ళీ అవే మాటలు ఢిల్లీలో మాట్లాడిండు. కేసీఆర్ తెలంగాణకు ఆత్మ. తెలంగాణ కోసం కేసీఆర్ పోరాడుతున్న సందర్భంలో ఉద్యమకారులపైకి తుపాకీ ఎక్కు పెట్టిన రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు. ఏపీకి చంద్రబాబు నీళ్లు తీసుకెళ్తుంటే నోరు ముసుకున్న రేవంత్ రెడ్డి తెలంగాణ శత్రువు. కేసీఆర్ హయాంలో తలసరి ఆదాయంలో దేశంలో మొదటి స్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 4వ ప్లేస్‌కు, జీడీపీలో 4వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని 13వ స్థానానికి దిగజార్చిన నువ్వు తెలంగాణ శత్రువు. తెలంగాణ అప్పుల పాలైందని, తెలంగాణ ముఖ్యమంత్రిగా వెళ్తే దొంగలా చూస్తున్నారని తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు అని ప్రశాంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి తెలంగాణకి అన్యాయం చేస్తున్నారు.

8 మంది కాంగ్రెస్, 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకురాలే. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న టీడీపీ ఎంపీలు వేల కోట్లు నిధులు తెచ్చుకున్నారు. నిధుల వరద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుపోతున్నారు. పోలవరం, అమరావతి రాజధాని, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు వేల కోట్లు, బనకచర్లకు జాతీయ హోదా తెస్తుంటే మన కాంగ్రెస్, బిజెపి ఎంపీలు ఒక్క రూపాయి కూడా తెలంగాణకు తేవట్లేదన్నారు.

# రూ. 1.50 లక్షల విలువైన ఎండిఎంఎ డ్రగ్స్ పట్టివేత

## బెంగళూరు నుంచి దిగుమతి.. ఉప్పల్‌లో అమ్మకాలు

## 21.3 గ్రాముల ఎండిఎంఎ, నిందితుడితోపాటు బైక్ స్వాధీనం

హైదరాబాద్ జూన్ 12 ప్రభాతవార్త:రియల్ ఎస్టేట్ కంపెనీలో ఉద్యోగం. సైడ్‌గా డ్రగ్స్, గంజాయి అమ్మకాలు చేపడుతూ ఏసీ రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ బి సీఐ సుబాష్ చందర్ అధ్వర్యంలో చేపట్టిన తనిఖీల్లో ఎండిఎంఎ డ్రగ్స్‌తోపాటు బైక్, వ్యక్తిని పట్టుబడ్డాడు. బండ్లగూడ నుంచి నాగోల్ ప్రాంతానికి డ్రగ్స్ రవాణ అవుతున్నాయనే సమాచారం మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సుబాష్, ఎస్సైలు కె. వెంకటేశ్వర్లు, ఏ.అనిల్ కుమార్ ఆరుగురు సిబ్బంది కలిసి అనంద్‌నగర్ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. అనుమానం వచ్చిన బైక్‌ను నిలిపి తనిఖీలు చేపట్టగా బ్యాగులో 21.3 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్‌ను ఉన్నాయి. డ్రగ్స్‌తోపాటు, ఒక బైక్‌ను సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని ఉప్పల్‌కు చెందిన కె. వెంకట్ మోతీ కుమార్‌ను అరెస్టు చేసి ఉప్పల్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. పట్టుకున్న డ్రగ్స్‌ను బెంగూళూరును ఒక వ్యక్తి తీసుక వచ్చి ఇస్తాడని, అక్కడ రూ.3 వేలకు గ్రాము చొప్పున కొనుగోలు చేసి ఉప్పల్ ప్రాంతంలో రూ. 5వేల నుంచి రూ. 6వేలకు అమ్మకాలు జరుపుతానని నిందితుడు విచారణలో వెల్లడించాడు. పట్టుకున్న డ్రగ్స్ విలువ రూ. 1.50 లక్షలు గా ఉంటుందని అంచనా వేశారు. డ్రగ్స్ పట్టుకున్నటువంటి ఎన్ఫోర్స్మెంట్ బీ టీం సిబ్బందిని ఎన్ఫోర్స్మెంట్ జాయింట్ కమిషనర్ ఖురేషి....అసిస్టెంట్ కమిషనర్ (రంగారెడ్డి) ఆర్ కిషన్, ఏఈఎస్ జీవన్ కిరన్‌లను అభినందించారు.

# జడ్చర్ల జలమయం

## భారీ వర్షంతో ఇళ్లమధ్య చేరిన వర్షపు నీరు

## రెండు గంటలపాటు వర్షంలో తడుస్తూ.. పరిస్థితిని సమీక్షిస్తూ అధికారులతో కలిసి ఎమ్మెల్యే సహాయక చర్యలు

**జడ్చర్ల, జూన్ 12, ప్రభాతవార్త:** జడ్చర్ల పట్టణం మరోసారి జలమయమైంది. గురువారం కురిసిన భారీ వర్షం కారణంగా, జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ చౌరస్తా వైపు వెళ్లే ప్రధాన రహదారిపై భారీగా వరద నీరు చేరింది. ఈ కారణంగా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కాలనీలా రోడ్లలో వర్షపునీరు భారీగా చేరడంతో ఎటు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. డ్రైనేజీలు నిండి పొంగిపొర్లడంతో కాలనీ రోడ్లన్నీ చెరువు కాలువలను తలపిం చాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే జడ్చర్ల శాసనసభ్యులు అనిరుధ్ రెడ్డి తక్షణమే ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. రెండు గంటల పాటు వర్షపు నీటిలోనే రోడ్ల వెంట పర్యటిస్తూ, జనాల ఇబ్బందులను తెలుసుకొని తక్షణ సహాయం అందించారు. వర్షంలో తడుస్తూ సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డికి ఫోన్ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరద నీటిని రహదారికి పక్కకు మళ్లించే విధంగా చర్యలు చేపట్టాలని సూచిం చారు. అంతేకాక, ట్రాఫిక్ నియంత్రణలో స్వయంగా పాల్గొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'గత ప్రభుత్వ హయాంలో నల్ల కుంట చెరువుకు నీరు చేరే ప్రధాన కాల్వలను పూడ్చి వేయడంతో పాటు, పట్టణ డ్రైనేజీ వ్యవస్థను నిర్లక్ష్యంగా నిర్వహించిన ఫలితంగా ప్రతి వర్షంలో జడ్చర్లలో ఈ సమస్యలు తలెత్తుతు న్నాయి' అని విమర్శించారు. ఇలా ఉండకూడదనే ఉద్దేశంతో, తాను ఎమ్మెల్యే అయ్యాక పట్టణంలో వర్షపు నీరు నిలకడ లేకుండా సజావుగా వెళ్లిపోడానికి అవసరమైన స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ నిర్మించేందుకు రూ.14 కోట్లు మంజూరు చేయించానని తెలిపారు. దీనికి సంబంధించి టెండర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందని, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. ఎమ్మెల్యే వెంట సిఐ కమలాకర్, ఎస్ఐలు మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు బాద్మి రవిశంకర్, పెద్ది వెంకటేష్, ఉన్నారు.


వర్షంతో తడుస్తూనే సహాయక చర్యల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

# నేడు సిపిజెట్-2025 నోటిఫికేషన్

## ఉన్నత విద్యామండలి కార్యాలయంలో విడుదల

## పిజి కోర్సుల్లో ప్రవేశాల కోసం సిపిజెట్ నిర్వహణ

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో పిజి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే తెలంగాణ కామన్ పిజి ఎంట్రన్స్ టెస్ట్(టిజిసిపిజిఈటి)-2025 నోటిఫికేషన్‌ను నేడు(శుక్రవారం) విడుదల చేయనున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. వివిధ పిజి కోర్సులైన ఎంఏ, ఎంఎస్సీ, ఎంకామ్, ఎంఈడి, ఎంపిఈడి వంటి పోస్ట్ గ్రాడ్యుయేట్ (పిజి) ప్రోగ్రామ్‌లతోపాటు 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి సిపిజెట్ పరీక్షను నిర్వహించనున్న సంగతి తెలిసిందే.


తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము - హుజురాబాద్, జిల్లా: కరీంనగర్
ఆసక్తి వ్యక్తీకరణ (EOI)
లేఖ నెం. E1/ /2025-26 తేది: 12.06.2025
హుజురాబాద్ మునిసిపాలిటీ వారు హుజురాబాద్ పురపాలక సంఘము పరిధిలో భవనాలు, కట్టడాలు, పార్కులు, సమీకృత మార్కెట్‌లు, రోడ్లు, వరద నీటి డ్రైనేజి (SWD) అండర్ గ్రౌండ్ డ్రైనేజి (UGD) స్మశాన వాటికలు మరియు ఇతర అభివృద్ధి పనుల కొరకు DPR's/ డ్రైన్ డిజైన్లు/వివరమైన అంచనాలు తయారు చేయుటకుగాను ఏజెన్సీ ఆర్కిటెక్ట్‌లు/పేరొందిన సంస్థల కన్సల్టెంట్ల నుండి ఆసక్తి వ్యక్తీకరణ (EOI) కోరుచున్నాము. ఆర్కిటెక్ట్‌లు/పేరొందిన సంస్థల కన్సల్టెంట్లు అన్ని డాక్యుమెంట్లతో మునిసిపల్ కమిషనర్, హుజురాబాద్ మునిసిపాలిటి పేరున తీసిన డిడి రూపములతో ప్రతి పని ఐటంకు రూ.5,000/- సెక్యూరిటీ డిపాజిట్‌తో పాటు వారి డాక్యుమెంట్లను 18.06.2025 మధ్యాహ్నం 3.00 గంటలలోపు దాఖలు చేయవలెను. తదుపరి వివరములకు మునిసిపల్ కమిషనర్, హుజురాబాద్ మునిసిపాలిటీ, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రము వారిని సంప్రదించవచ్చును. నిబంధనలు : 1. సంస్థ DPR's తయారీలో కనీసం 10 సంవత్సరాల అనుభవము కలిగి ఉండాలి. 2. సింగల్ ప్రాజెక్ట్ విలువ 10 కోట్ల కంటే తక్కువగా ఉండరాదు. 3. (1) సంవత్సరములో కనీసం 2.00 కోట్ల కంటే తక్కువ టర్నోవర్ ఉండరాదు.
సం/-. కమిషనర్, పురపాలక సంఘము, హుజురాబాద్.
DIPR.NO. 3478-PP/CL/ADVT/1/2025-26 తేది: 12.06.2025

నిరాశానిస్పృహలకు లోనుకాకుండా ప్రయత్నం కొనసాగిస్తే మనం ఏ పనైనా సాధించగలం.

-షేక్స్పియర్

# పారని పాచిక!

ఓటమి పరంపరలో ముచ్చటగా మూడోసారి భారత్‌ను ఎదురించి గెలవలేమని అర్థమయ్యాక పాకిస్థాన్ మరో పిచ్చి ప్రయత్నానికి తెర తీసింది. విషయం ఊహాజనితమనదే అయిన చైనాతో జతకట్టి వ్యూహాత్మకంగా ముందుకు కదిలేందుకు అడుగులేస్తోంది. సాధ్యాసాధ్యాల మాటలాఉన్నా ప్రయత్నమైతే చెయ్యాలిగా! అనే ధోరణిలో ఓ ఊహాజనిత ప్రణాళికకు రూపకల్పన చేసిందనిపిస్తుంది. సింధు ఒప్పందం రద్దుచేస్తూ భారత్ నిర్ణయించాక సింధునీటి హక్కులపై అంతర్జాతీయ కోర్టులో తేల్చుకుంటామని ఇస్లాంబాద్ నుంచి సవాల్ ఎదురైంది. సరికదా! ఆ విషయంలో ఒక అడుగు ముందు కదలలేదు. పాకిస్థాన్ మరో పక్కదారి వెతుక్కుంది. చైనా బాసటగా భారత్‌ను ఎదుర్కొనే ప్రణాళిక రూపొందించింది. అందులో భాగంగానే నిజానికి ఈ వ్యూహంలో చైనా అంగీకరిస్తేనే పాక్ పాచిక పారుతుంది. చైనా ఈ విషయంలో భారత్‌తో తెగబడేందుకు సిద్ధంగా లేదు. మిత్రదేశానికి కష్టనష్టాలు వాటిల్లితే సహాయంచేయాలనే ఆలోచన మంచిదే. కానీ ఇతరుల ప్రయోజనాల కోసం తమ ప్రయోజనాలను తాకట్టుపెడితే ఏమి జరుగుతుందో చైనాకు తెలియనిది కాదు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాకిస్థాన్కు సింధు జలాలనుసరఫరా కాకుండా నిలిపి వేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయంతో పాక్ అల్లాడుతోంది. అనలే నీటికొరతతో అల్లాడిపోతున్న పాకిస్థాన్కు భారత్ నిర్ణయంతో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. నీటి సరఫరా నిలిపి వేయడాన్ని పాకిస్థాన్ తీవ్రంగా తప్పుబట్టింది. నీటిని నిలిపివేయటం యుద్ధానికి కాలు దువ్వటమే అంటూ మండిపడింది. మొత్తానికి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించింది. అయితే, గత కొద్దిరోజుల నుంచి నీటి సరఫరా లేకపోవటంతో పాకిస్థాన్లోని చాలా ప్రాంతాల్లో కరువు పరిస్థితి ఏర్పడింది. తాగడానికి కూడా నీళ్ల లేకుండా అక్కడి జనం అల్లాడుతున్నారు. సింధు జలాల నిలిపివేత నిర్ణయం పాక్‌లోతీవ్ర నీటి సంక్షోభానికి ఎదుర్కొంటుందని వార్తలు వస్తున్నాయి. సింధూ నదీలో నీరు ప్రవహించకపోతే పాక్ ప్రత్యర్థుల రక్తం పారుతుందంటూ పాక్ విపక్ష నేతబిలావల్ నోరు పారేసుకున్నారు. సింధూ నాగరికత పరిరక్షకులం తామే అంటూ భారత్కు హెచ్చరికలు జారీ చేశారు. సింధూనది మాదే. ఎప్పటికీ మాదే. నదిలో నీరైనా పారుతుంది లేదా వారి రక్తమైనా పారుతుంది. వేల ఏళ్ల నాటి సింధూ నాగరికతకు తాము వారసులమని మోదీ అంటున్నా, మేమే ఈ సంస్కృతీ పరిరక్షణకు వారసులమని ప్రకటించుకున్నారు. కానీ ఈ సంస్కృతికి పరిరక్షకులము మేమే. ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుకుంటామని అంటూ ఓర్యాలీలో ప్రగల్భాలు పలికారు. భారత్ ఉద్రిక్తతలు మరింత ముదిరేలా బాధ్యతారహిత వ్యాఖ్యలు చేశారు. అంతకు మునుపు, పాక్ రక్షణ శాఖ మంత్రి కూడా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. భారత్, పాక్ మధ్య సింధూ, దాని ఉపనదుల జలాల పంపిణీ కోసం 1960లో ఈ ఒప్పందం కుదిరింది. సింధు జలాల ఒప్పందం రద్దుని యుద్ధ చర్యగా పాకిస్థాన్ అభివర్ణించింది. పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన తర్వాత పాకిస్థాన్ లోలోపల భయపడుతూనే, భారత ప్రతీకారాన్ని ఎదుర్కోవడానికి సిద్ధమవుతోంది. భారతదేశంతో సరాసరి ఎదుర్కోలేక సమయం వచ్చినప్పుడల్లా, పాకిస్థాన్ తరచుగా తన మిత్రదేశాల మద్దతు కోరుతూ లేదా బెదిరింపుల ముసుగు వెనుక దాక్కుంటూ కనిపిస్తుంది. ఒకరిపై ఒకరు చర్చలు జరిపే నైతిక హక్కు లేకపోవడంతో, అది తరచుగా టర్కీ లేదా చైనా వంటి దేశాలపై ఆధారపడుతోంది. మరోసారి, ఇస్లామాబాద్ అదే వ్యూహాన్ని ఆశ్రయించింది. పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ సలహాదారు రాణా ఎహ్సాన్ అఫ్జల్ ఇటీవల భారతదేశం సింధు జలాలను అడ్డుకుంటే, బ్రహ్మపుత్ర నది విషయంలో కూడా చైనా అదే విధంగా ప్రతీకారం తీర్చుకోగలదని హెచ్చరించారు. అలాంటి పరిస్థితులు ప్రపంచ యుద్ధానికిదారి తీస్తాయంటూ పరోక్షంగా ఆయన అన్నారు. దీనిపై అస్సాం ముఖ్య మంత్రి హిమంత బిస్వాశర్మ గట్టిగా స్పందిస్తూ, పాక్ వాదనను తిప్పికొట్టారు, బ్రహ్మపుత్ర నీటి ప్రవాహంపై చైనా నియంత్రణ వాస్తవ పరిమితులను బహిర్గతం చేశారు. ముఖ్యంగా, చైనా అలాంటి ప్రకటన చేయడానికి సాహసించలేదు. భారత్‌లోకి రాకుండా బ్రహ్మపుత్ర ప్రవాహాన్ని చైనా ఏమాత్రం ఆపలేదు. బ్రహ్మపుత్ర నదీ పరీవాహక ప్రాంతంలో నీటి ప్రవాహంలో 20 శాతం నుంచి30 శాతం మాత్రమే చైనా టిబెటన్ ప్రాంతం నుండివస్తుంది. ఈశాన్య భారతమే బ్రహ్మపుత్రను బలోపేతం చేస్తుంది. అందుకే ఇక్కడ ప్రవాహవడి వేగంగా ఉంటుంది. దాదాపు చైనాకు సమానం, అయినప్పటికీ నదిలో 6.7శాతం మాత్రమే దానిభూభాగం గుండా ప్రవహిస్తుంది. నది భౌగోళిక విస్తీర్ణంలో భారత దేశం 34.2 శాతం వాటా కలిగి ఉన్నా,దాని నీటిలో 39 శాతం ఆధిపత్యాన్ని కలిగిఉంది. మన దేశంలోకి ప్రవేశించే ముందు నదీ ప్రవాహం కేవలం 14శాతం మాత్రమే. అత్యధిక వర్షపాతంతో ఈశాన్యాన్ని దాటిన తర్వాత ఇది 86శాతానికి పెరుగుతుంది. భారతదేశంలోకి బ్రహ్మపుత్ర నది ప్రవాహాన్ని నిరోధించడం ద్వారా చైనా ప్రతీకారం తీర్చుకునే అవకాశం ఉందని హెచ్చరించిన తర్వాత పలు విశ్లేషణలు వెలువడ్డాయి. అన్నిటి సారాంశం ఒకటే. ఏ పరిస్థితుల్లోనూ బ్రహ్మపుత్ర నీటిని చైనా నిరోధింప జాలదు. దౌత్యపరంగా సానుకూల వాతావరణంలో పరిష్కరించుకోవలసిన వ్యవహారాలను బెదిరింపుల ద్వారానో, ఇతరత్రా పొరుగు దేశాలను రెచ్చగొట్టడం ద్వారానో ఫలితం సాధించాలనుకునే వారికి పర్యవసానం ఎలా ఉంటుందో రాబోయే రోజులే సమాధానమిస్తాయి.

ఒక ఎదురుదెబ్బ తగిలినంత మాత్రాన సాధించదలచుకున్న ప్రయోజనం నుంచి వెనుకంజ వేయవద్దు.



అబ్రహాంలింకన్

చాతుర్యం వల్ల కష్టాలను అధిగమించవచ్చు. సోమరితనం కష్టాలను కొని తెస్తుంది.



ఐ.జాన్సన్

# ప్రజావాక్కు



## ఇప్పటికైనా రెగ్యులర్ రైళ్లను పెంచండి

సామాన్య ప్రయాణికులకు అందుబాటులేని టికెట్స్ ధరలతో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లు, బుల్లెట్ రైళ్ల పేరుతో హడావుడి చేయడం మినహా సాధారణ ప్రయాణికుల రద్దీకితగినట్టుగా రెగ్యులర్ రైళ్లను నడపకపోవడం, కొన్ని పాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేయడం పలువురి ప్రాణాలను బలిగొంటోంది. దీనికి ఉదాహరణగా ముంబైలోని ముంబ్రా సమీపంలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినల్ కు వెళుతున్న కిక్కిరిసిన రైలు నుంచి జారిపడి నలుగురు ప్రయాణికులు ప్రాణాలను కోల్పోగా తొమ్మిది మంది గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. ఇలాంటి ఘటనలు ముందు ముందు జరగకుండా రైల్వే శాఖ వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## సన్న బియ్యంతో బడి భోజనం

నేటి నుంచి పాఠశాలలు పునః ప్రారంభం అయ్యాయి. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు విద్యార్థులతో కళకళలాడనున్నాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కిందవిద్యార్థులకు పాఠశాలల్లోనే మధ్యాహ్నభోజనం అందిస్తున్నారు. ఈ పథకం కింద సరఫరా చేసే బియ్యంతో వండిన అన్నం ముద్దగా ఉండడంతో కొందరు ఇళ్లనుంచి తెచ్చుకుని తినేవారు. మరికొందరుతిన్నామంటే తిన్నామని చిరుతిండ్లతో కడుపు నింపుకునేవారు. ఏపిప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి మధ్యాహ్న భోజనానికి సన్న బియ్యం సరఫరా చేస్తుంది. దీంతో పాఠశాలలో మధ్యాహ్న భోజనం తినే విద్యార్థుల సంఖ్య భారీగా పెరగనుంది.

- చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరు జిల్లా

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

ఆంధ్రప్రదేశ్లో స్కూళ్ల ప్రారంభంఅయ్యాయి. ఈ సందర్భంగా ప్రతిఒక్క విద్యార్థి కూడా కొత్త విద్యాసంవత్సరంలో వేళుతున్నారు. కనుక ఒక మొక్క నాటినట్లయితే వాళ్ల విద్యా సంస్థలతో పాటు ఆ మొక్క కూడా పెరుగుతుంది. సంవత్సరంలోఆ మొక్క ఎంత పెరిగింది, ఎలా కాపాడుకోవాలని విద్యార్థి కూడా తాపత్రయపడి ఆ మొక్కను పెంచుతాడు. కనుక ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలి.

- కె.రాఘవేంద్ర బాబు, ఆంధ్రప్రదేశ్

## ఉచిత వైద్యం కల్పించాలి

కేంద్రప్రభుత్వం సుమారు ఏడాది క్రితం ఘనంగా ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ కార్డులు తెలంగాణా రాష్ట్రంలో అయితే ఇంతవరకు జారీ కాలేదు. మీ సేవ వారికి కూడా ఏ విధమైన సమాచారం లేదు. ఆధార్ కార్డు ద్వారా కె.వై.సి. తీసుకుంటే హాస్పిటల్ వాళ్ల దానిని వైద్యానికి ఒప్పుకుంటారని అంటున్నారు. ఇంతవరకు ఆపత్రాలను చూపించివైద్యం చేయించుకున్న వాళ్లెవరు తారస పడలేదు. మరొక విషయ మేమంటే ఈఆరోగ్యపథకం ఎమర్జెన్సీలో హాస్పిటల్‌లో చేర్చుకున్న వారికే వర్తింస్తుందట. అవుట్ పేషంట్లకు ఈ పథకం పనికి రాదట. 70 సంవత్సరాలు నిండిన కోట్ల మందిలో ఎంతమందికి ఈ పథకం సహాయ పడుతుంది? ఆపైన ఈ 5లక్షల పథకం ఏడాదికి భార్యాభర్తలకు కలిపి ఉంటుందట. కేవలం ఆధార్ కార్డు ద్వారా 70 ఏళ్లు దాటిన వారందరికి ఏ అడ్డంకులు లేకుండా సూచించిన వైద్యశాలల్లో ఉచిత వైద్యం కల్పిస్తే ఏ గందరగోళం ఉండదు కదా! ఏమిటో ప్రస్తుత పథకం పూర్తిగా ఎవరికి అర్థం కావడం లేదు. ఉచిత వైద్యం అందిరికి లభించేలా ఉండాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## నైతిక విద్యను బోధించాలి

నేడు విద్యారంగం వేగంగా మారుతూ విద్యార్థులను సాంకేతికంగా, అకడమిక్‌గా ముందుకు తీసుకెళ్తున్నప్పటికీ, మానవీయవిలువల బోధనలో పెద్దఎత్తున లోటు కనిపిస్తోంది. మంచి మార్కులు, ప్రవేశ పరీక్షల ఫలితాలు, ఉద్యోగ అవకాశాలు వంటి వాటికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల, విద్యార్థుల్లో నైతికత, సమాజంపట్ల బాధ్యత, మంచిప్రవర్తన వంటి గుణాలు నెమ్మదిగా నశిస్తున్నాయి. ఇది ఆందోళన కలిగించే విషయం. చదువుతోపాటు విద్యార్థులు మంచితనం, నిజాయితీ, క్రమశిక్షణ, బాధ్యత వంటి నైతిక విలువలతో పెరుగుతుంటేనే సమాజానికి వారు ఆస్తిగా మారగలుగుతారు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పరిశోధన సీట్లు పెంచాలి

తెలంగాణ రాష్ట్రంలోఉన్న వివిధ యూనివర్సిటీలలో పరిశోధన చేయడానికిగాను మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ ( ఎంఫిల్ )డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ(పిహెచ్‌డి)పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్ (పిడిఎఫ్) ప్రస్తుతం ఉన్న సీట్ల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. యూనివర్సిటీ గ్రాంట్‌కమిషన్(యుజిసి)పరిశోధనలను పెంచడానికి యూనివర్సిటీలను ప్రోత్సహించాలి. సీట్ల సంఖ్యపెంచాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# డిజిటల్ మోసాలపై నియంత్రణ ఏదీ?

**కృత్రిమ మేధ, డీప్‌ఫేక్ టెక్నాలజీ వంటి రంగాలలో, మోసపూరిత పద్ధతులకు కొత్త మార్గాలను సృష్టిస్తాయి. దీనికి అనుగుణంగా నిబంధనలను నిరంతరం మార్చుకోవాల్సిన అవసరం ఉంది. అంతర్జాతీయ లావాదేవీల సంక్లిష్టతలు నియంత్రణకు అదనపు కష్టాన్ని కలిగిస్తాయి. చివరగా నిబంధనలు ఉన్నప్పటికీ, వినియోగదారులలో విస్తృత అవగాహన పెంపొందించడం చాలా ముఖ్యం. తమ హక్కుల గురించి, మోసపూరిత పద్ధతులను ఎలా గుర్తించాలో తెలుసుకోవడం ద్వారా ప్రజలు సాధికారత పొందుతారు. వినియోగదారులు ఆన్‌లైన్ క్లెయిమ్‌లను విమర్శనాత్మకంగా అంచనా వేయడం, సమీక్షలను నిశితంగా పరిశీలించడం, తొందరపాటు నిర్ణయాలకు ఒత్తిడి చేసే పద్ధతుల పట్ల అప్రమత్తంగా ఉండటం నేర్చుకోవాలి.**

డి జె మోహన రావు

అరచేతిలో ఇమిడిపోయిన డిజిటల్ ప్రపంచం అపారమైన సౌలభ్యాన్ని అందిస్తుంది. ఇంటిపట్టునే కూర్చుని, వర్చువల్ దుకాణాలను పలకరించవచ్చు, ధరలు పోల్చవచ్చు, వస్తువులు క్షణాల్లో గుమ్మం ముందుకు వచ్చి వాలిపోతాయి. ఈకామర్స్ మన జీవితాలను ఊహించనంతగా మార్చేసింది. అయితే, ఈ తక్షణ సంతృప్తి, అనంతమైన ఎంపికల వెనుక ఒక క్లిష్టమైన కథనం దాగి ఉంది. ఇక్కడ నిజమైన విలువకు, మోసపూరిత వంచనకు మధ్య తేడా అస్పష్టంగా మారుతుంది. ఈ సవాలును దృష్టిలో ఉంచుకునే సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సిసిపిఎ) ఒక ముఖ్యమైన ఆదేశాన్ని జారీ చేసింది. అన్ని ఈకామర్స్ ప్లాట్‌ఫామ్‌లు మూడు నెలల్లోపు తమ ప్రకటనలను, వెబ్ సైట్ డిజైన్‌లను స్వయంగా తనిఖీ చేసుకుని, అందులో ఉన్న మోసపూరిత 'డార్క్ ప్యాటర్న్‌లను' తొలగించాలని స్పష్టంగా సూచించింది. మన డిజిటల్ కొనుగోలు అనుభవంలో పారదర్శకత, విశ్వసనీయత ఎంత అవసరమో ఈ చర్య కళ్లకు కట్టినట్లు చూపిస్తుంది. మన తెరలపై మెరిసే వ్యక్తిగతీకరించిన ప్రకటనలు మొదట చూసినప్పుడు ఏదో మాయలా అనిపిస్తాయి. 'నేను ఇప్పుడే కొత్త గ్యాడ్జెట్ గురించి ఆలోచిస్తున్నానని వీళ్లకెలా తెలిసింది?' అనిపిస్తుంది. ఈ కచ్చితత్వం వెనుక, మన బ్రౌజింగ్ అలవాట్లను, కొనుగోళ్లను, కనీసం మనం వెతికిన పదాలను కూడా నిశితంగా విశ్లేషించే అధునాతన అల్గారిథమ్‌ల శ్రమదాగి ఉంది. ఈ వ్యక్తిగతీకరణ నిజంగా పారదర్శకంగా, నైతికంగా జరిగినప్పుడు, ఇది మన కొనుగోలు అనుభవాన్ని మెరుగుపరుస్తుంది, మనకు కావాల్సిన వస్తువులను మన ముందుకు తీసుకువచ్చి, సమయాన్ని ఆదా చేస్తుంది. ఇది డిజిటల్ యుగం అందించిన నిజమైన సౌలభ్యం. అంతేకాదు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు ధరలను పోల్చడం సులభతరం చేస్తాయి. ఆకర్షణీయమైన ఆఫర్‌లు, డిస్కౌంట్‌లు అందిస్తాయి. ఇవి నిజంగా వినియోగదారులకు ప్రయోజనకరంగా ఉంటాయి. అయితే, ఈ అల్గారిథమ్‌ల నృత్యం ఒక్కోసారి మోసపూరిత వ్యూహాల లోతులకు నెట్టివేయగలదు. ఉదాహరణకు, మనం చూసే 'పరిమిత కాల ఆఫర్‌లు' ఎప్పటికీ ముగియవు, లేదా ఐదు నక్షత్రాల రేటింగ్‌లతో మెరిసిపోయే వస్తువులు సహజత్వం లేకుండా కనిపిస్తాయి. ఇక్కడే డిజిటల్ దుకాణ వీధి తన మోసపూరిత కోణాన్ని బయటపెడుతుంది. నిపుణులు 'డార్క్ ప్యాటర్న్‌లు' అని పిలిచే సూక్ష్మమైన, తరచుగా నమ్మశక్యం కాని డిజైన్ ఎంపికలను ఉపయోగించి మనకు తెలియకుండానే కొన్ని చర్యలు తీసుకునేలా ప్రోత్సహిస్తాయి. డిజిటల్ ప్రపంచం ఎంత గొప్పదైనప్పటికీ, అది అబద్ధాలకు, మోసపూరిత పద్ధతులకు నిలయం. ఇవి తరచుగా 'డార్క్ ప్యాటర్న్‌లు' లేదా తప్పుదోవ పట్టించే ప్రకటనల రూపంలో వస్తుంటాయి. ఉదాహరణకు, మీరు చూడకుండానే కార్ట్‌లో అదనపు వస్తువులు చేర్చడం (బాస్కెట్ స్నీకింగ్), లేదా మీ నిర్ణయాన్ని మార్చడానికి అపరాధ భావంతో కూడినభాషను ఉపయోగించడం (కన్ఫర్మ్‌షేమింగ్) వంటివి సర్వసాధారణం. ఉత్పత్తుల లక్షణాలను అతిశయోక్తి చేయడం లేదా మార్చబడిన చిత్రాలను ఉపయోగించి తప్పుదోవ పట్టించే ఉత్పత్తి క్లెయిమ్‌లు కూడా మనం తరచుగా చూస్తుంటాం. అలాగే, కృత్రిమంగా సానుకూల అభిప్రాయాలను సృష్టించి, నకిలీ సమీక్షలు, టెస్టిమోనియల్స్ ద్వారా కొనుగోలుదారులను మోసగించడం జరుగుతుంది. మరో సాధారణ పద్ధతి దాగి ఉన్న రుసుములు లేదా డ్రిప్ ప్రైసింగ్, ఇక్కడ ప్రారంభ ధర తక్కువగా చూపించి చెల్లింపు దశలో షిప్పింగ్ లేదా ప్రాసెసింగ్ ఛార్జీలు వంటి అదనపు రుసుములు జోడిస్తారు. 'చివరికి 2 వస్తువులు మాత్రమే!'



లేదా 'పరిమిత కాల ఆఫర్!' వంటి ప్రకటనలతో తప్పుడు ఆవశ్యకత లేదా కొరతను సృష్టించి వినియోగదారులను తొందరపాటు కొనుగోళ్లకు ప్రేరేపిస్తారు. సబ్‌స్క్రిప్షన్ ట్రాప్‌లు కూడా ఒక పెద్ద సమస్య. ఇక్కడ ఉచిత ట్రయల్ తర్వాత సబ్‌స్క్రిప్షన్‌లను రద్దు చేయడం కష్టం. కొన్నిసార్లు తక్కువ ధర వస్తువును ప్రకటించి అది అందుబాటులో లేదని చెప్పి ఖరీదైన ప్రత్యామ్నాయాన్ని అంటగట్టే బైట్‌అండ్‌స్విచ్ పద్ధతులు కూడా ఉన్నాయి. చివరగా డబ్బు తీసుకుని చేసే ప్రమోషన్లను నిజమైన సిఫార్సులుగా చూపించే ప్రకటించని ఎండార్స్‌మెంట్లు కూడా వినియోగదారుల నమ్మకాన్ని దెబ్బ తీస్తాయి. ఈ పెరుగుతున్న ఆందోళనలను గుర్తించి, భారత దేశంలో నియంత్రణ సంస్థలు తప్పుదోవ పట్టించే ఈ కామర్స్ ప్రకటనలను, డార్క్ ప్యాటర్న్‌లను అరికట్టడానికి తమ ప్రయత్నాలను తీవ్రతరం చేశాయి. ఈ దిశగా అనేక చట్టాలు, మార్గదర్శకాలు అమలులో ఉన్నాయి. కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్, 2019ని సిసిపిఎ రూపొందించింది. ఇది వినియోగదారుల హక్కులకు ప్రధాన రక్షకునిగా నిలుస్తుంది. సిసిపిఎ 'డార్క్ ప్యాటర్న్‌ల నివారణ నియంత్రణకు మార్గదర్శకాలు, 2023' వంటి చారిత్రాత్మక ఆదేశాలను జారీ చేసి 13 నిర్దిష్ట డార్క్ ప్యాటర్న్‌లను నిషేధించింది. ముఖ్యంగా, జూన్ 2025లో సిసిపిఎ జారీ చేసిన సలహా ప్రకారం, ఈ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు మూడు నెలల్లోపు స్వీయఆడిట్‌లు నిర్వహించి, మోసపూరిత పద్ధతులను తొలగించాలని ఆదేశించారు. ఇది ప్లాట్‌ఫామ్‌లు తమ డిజిటల్ స్టోర్‌లను శుభ్రపరచుకోవడానికి బాధ్యత వహించేలా చేస్తుంది. సిసిపిఎ తన చర్యలను, అంచనాలను క్రమం తప్పకుండా వివరిస్తూ నివేదికలు, సలహాలు, పత్రికా ప్రకటనలను జారీ చేస్తుంది. కన్స్యూమర్ ప్రొటెక్షన్ (ఈకామర్స్) రూల్స్, 2020 ప్రత్యేకంగా ఈకామర్స్ సంస్థలు, విక్రేతలను పాలిస్తాయి. ఈ నియమాలు, ప్రకటనలు వాస్తవ ఉత్పత్తి లక్షణాలు, అందుబాటు, వినియోగానికి అనుగుణంగా ఉండాలని నిర్దేశిస్తాయి. ఉత్పత్తి ధర, వాపసు విధానాలు, ఫిర్యాదుల పరిష్కార విధానాలలో పారదర్శకతను నిర్ధారిస్తాయి. నకిలీ సమీక్షలను, తప్పుదోవ పట్టించే ప్రకటనలను స్పష్టంగా నిషేధిస్తాయి. ముఖ్యంగా, కొనుగోళ్ల కోసం వినియోగదారుల స్పష్టమైన సమ్మతిని ఇవి తప్పనిసరి చేస్తాయి. ప్రభుత్వసంస్థ కానప్పటికీ, అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కీలకమైన స్వీయ నియంత్రణ పాత్రను పోషిస్తుంది. ఇది ప్రకటనదారుల కోసం ఒక నియమావళిని అమలు చేస్తుంది. తప్పుదోవ పట్టించే ప్రకటనలపై వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరిస్తుంది. దీని మార్గదర్శకాలు తరచుగా ప్రకటనల పద్ధతులను ప్రభావితం చేస్తాయి. ఈ అన్నిటికీ మూలంగా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్, 2000 ఆన్‌లైన్ లావాదేవీలు సైబర్ సెక్యూరిటీని నియంత్రిస్తుంది. అలాగే, నూతనమైన డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ 2023చాలా కీలకమైనది. ఇది వ్యక్తిగత డేటా సేకరణ, ప్రాసెసింగ్ నిల్వను నియంత్రించే ఒక చారిత్రాత్మక చట్టం. ప్రకటనల ప్రయోజనాల కోసం వినియోగదారుల డేటాను ఉపయోగించే ముందు స్పష్టమైన డేటా విధానాలు, ఖచ్చితమైన సమ్మతిని ఇది నిర్దేశిస్తుంది. ఈ పటిష్టమైన నియంత్రణలు ఉన్నప్పటికీ సవాళ్లు కొనసాగుతూనే ఉన్నాయి. లెక్కలేనన్ని ప్లాట్‌ఫామ్‌లు, విక్రేతలతో కూడిన డిజిటల్ ప్రపంచం అపారమైన పరిధి, వేగం, నియంత్రణా సంస్థలకు అమలు ఒక నిరంతర పోరాటంగా మారుస్తుంది. సాంకేతిక పరిజ్ఞానంలో వేగవంతమైన పురోగతులు, ముఖ్యంగా కృత్రిమ మేధ, డీప్‌ఫేక్ టెక్నాలజీ వంటి రంగాలలో, మోసపూరిత పద్ధతులకు కొత్త మార్గాలను సృష్టిస్తాయి. దీనికి అనుగుణంగా నిబంధనలను నిరంతరం మార్చుకోవాల్సిన అవసరం ఉంది. అంతర్జాతీయ లావాదేవీల సంక్లిష్టతలు నియంత్రణకు అదనపు కష్టాన్ని కలిగిస్తాయి. చివరగా నిబంధనలు ఉన్నప్పటికీ, వినియోగదారులలో విస్తృత అవగాహన పెంపొందించడం చాలా ముఖ్యం. తమ హక్కుల గురించి, మోసపూరిత పద్ధతులను ఎలా గుర్తించాలో తెలుసుకోవడం ద్వారా ప్రజలు సాధికారత పొందుతారు. వినియోగదారులు ఆన్‌లైన్ క్లెయిమ్‌లను విమర్శనాత్మకంగా అంచనా వేయడం, సమీక్షలను నిశితంగా పరిశీలించడం, తొందరపాటు నిర్ణయాలకు ఒత్తిడి చేసే పద్ధతుల పట్ల అప్రమత్తంగా ఉండటం నేర్చుకోవాలి. •

# భారత్, కెనడా సంబంధాలు తిరిగి చిగురించేనా?

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్

కెనడా రాజధాని ఒట్టావాలో చాలా రోజుల ఊహాగానాల తర్వాత, కెనడా ప్రధాని మార్క్ కార్నీ రాబోయే జీ7 సదస్సుకు మోదీని ఆహ్వానించారు. భారత్ ప్రపంచ సరఫరా గొలుసులో ఇతర ముఖ్యమైన భౌగోళిక రాజకీయ విషయాలలో కీలకపాత్ర పోషిస్తుందని కార్నీ చెప్పారు. ట్రూడో హయాంలో అస్తవ్యస్తంగా ఉన్న భారత్, కెనడా సంబంధాలు ఇప్పుడైనా సరైన దారిలోకి వస్తాయని అనిపిస్తోంది. అయితే, ఒట్టావా సమావేశంలో సభ్యదేశాలు నిజాలు తెలుసుకోవాలి. ఖలిస్థానీ సమూహాలు భారత్‌కు వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్న విషయం తెలిసిందే. కనీసం ఈ సందర్భంలోనైనా వాస్తవాలు గ్రహించి తగిన చర్యలు తీసుకుంటేనే ఈ సంబంధాలు పూర్తిగా సుహృద్భావంగా మారతాయి. గతంలో భారత్ ఎన్ని వివరణలు ఇచ్చినా ట్రూడో ఈ సమస్యను గుర్తించడానికి నిరాకరించాడు. దీనికి ప్రధాన కారణం అతని కూటమి భాగస్వామి. ఖలిస్థాన్ అనుకూల జగ్మీత్ సింగ్, హర్దీప్ సింగ్ నిజ్జర్ మరణానికి భారత ప్రభుత్వ ఏజెంట్లు కారణం అంటూ కెనడా పార్లమెంటులో ఎలాంటి ఆధారం చూపకుండా ట్రూడో చేసిన అసంబద్ధ ఆరోపణలు భారత్, కెనడా సంబంధాలను దిగజార్చాయి. అదృష్టవశాత్తూ, కార్నీ ఇప్పుడు రెండు దేశాల మధ్య సంభాషణలు తిరిగి ప్రారంభమయ్యాయని చెప్పారు. ఇది మంచి పరిణామం. కానీ, కెనడాలో ఖలిస్థానీలు రెండు ప్రధాన రాజకీయ పార్టీలపై ప్రభావం చూపుతున్నందున, భారత్ న్యాయమైన ఆందోళనలపై సునిశిత లోపించే ప్రమాదం ఉంది. పహల్గామ్ ఉగ్రదాడి అలాగే ఆపరేషన్‌సిందూర్ తర్వాత, భారత్ ఉగ్రవాదంపై కఠినమైన వైఖరిని స్పష్టం



చేసింది. ఇది చర్చకు తావులేని విషయం. ఖలిస్థానీ సమూహాలు పాకిస్థాన్‌కు మద్దతు ఇచ్చే ఉగ్రవాద సంస్థలతో సమన్వయం చేస్తున్నాయని తగిన ఆధారాలున్నాయి. 2021లో హడ్సన్ ఇన్‌స్టిట్యూట్ అధ్యయనం, పాకిస్థాన్ నుండి నిధులు, మద్దతు, సైనిక శిక్షణ పొందే ఖలిస్థానీ కాశ్మీరీ సమూహాల సంబంధాన్ని హైలైట్ చేసింది. కాబట్టి, భారత భద్రతకు సంబంధించిన తీవ్రమైన ఆందోళనలు ఇప్పటికీ తాజాగా అలాగే ఉన్నాయి. కెనడాకు, ట్రూడో పరిపాలన వాషింగ్టన్ ఒట్టావా సంబంధాలను అస్తవ్యస్తం చేసిన నేపథ్యంలో, భారత్‌తో పరస్పర ప్రయోజనకరమైన సంబంధాలు ఇప్పుడు ముఖ్యం. ట్రంప్ సుంకాలను ఆయుధంగా ఉపయోగించే ధోరణి కూడా ఈ సహకారానికి కారణం. కెనడా సహజ వనరుల శక్తి కేంద్రం. భారత్‌కు ఆ వనరులు అవసరం. అలాగే, ఆర్కిటిక్‌లో వనరుల కోసం వ్యూహాత్మక పోటీ జరుగుతున్న నేపథ్యంలో రెండు దేశాలు కీలకపాత్ర పోషించగలవు. జీ7 అధ్యక్ష దేశంగా, కెనడా తన స్వప్రయోజనాల కోసం మోదీని 2019 నుండి ఆహ్వానిస్తోంది. భారతీయ డయాస్పోరా కారణంగా రెండు దేశాల మధ్య ప్రజల సంబంధం ఇప్పటికే బలంగా ఉంది. ఇప్పుడు వ్యూహాత్మక సంబంధాన్ని సరిచేయడానికి సమయం ఆసన్నమైంది. భారత విద్యార్థులకు రక్షణ, ఉన్నత విద్యా, ఉద్యోగ అవకాశాలను కెనడా పునరుద్ధరణ చేయాలి. తిరిగి అపోహలు, అపార్థాలు తొలగి అన్ని విషయాలలోనూ పరస్పర నమ్మకం, సహకారం పునరుద్ధరణ పూర్తిస్థాయిలో జరగాలి. పూర్వం వలె ఇరు దేశాల మధ్య సంబంధాలు సజావుగా సాగేందుకు ప్రస్తుత కెనడా నూతన ప్రధాని మార్క్‌కార్నీ అన్ని విధాలా చర్యలు తీసుకోవాలి. భారత్ ఖలిస్థానీ ఉగ్రవాద చర్యలను ఎప్పుడూ క్షమించదు. ఇంకా కెనడా వారితో సంబంధాలు తెగతెంపు లు చేసుకోకపోతే భారత ప్రభుత్వ ప్రతిస్పందన కఠువుగానే ఉంటుంది. •

# న్యాయవ్యవస్థపై నమ్మకం పెరగాలంటే..

భాస్కర్ యలకంటి

గత మార్చి నెలలో ఢిల్లీ న్యాయమూర్తి జస్టిస్‌యశ్వంత్ వర్మ అధికార నివాసంలో భారీ స్థాయిలో కాలిపోయిన నోట్ల కట్టల ఉదంతం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఆ దృశ్యాలన్నీ ప్రముఖ టీవీఛానల్లలో ప్రసారమవ్వడమే కాకుండా అన్ని పత్రికలు పతాకశీర్షికన ఆ వార్తను ప్రచురించడంతో న్యాయవ్యవస్థ విశ్వసనీయతపై నీలినీడలు కమ్ముకున్నాయని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. అంతేకాక అపనమ్మకం కలిగించే ఇలాంటి సంఘటనల గురించి ప్రజలు పలు విధాలుగా చర్చించుకునేందుకు తావివ్వడంతో పాటు ఇలాంటి సంఘటనలు అన్ని వ్యవస్థల్ని అసంతృప్తికి గురిచేస్తాయని వారు వాపోతున్నారు. సగటు పౌరుని అనుమానాన్ని నివృత్తిచేయడం ద్వారా న్యాయవ్యవస్థపై నమ్మకాన్ని కలిగించేందుకు కేంద్రం దిద్దుబాటు చర్యలకు పూనుకుంటోంది. దానికోసం వడివడిగా అడుగులు వేస్తోంది. అందుబాటులో ఉన్న అన్నిఅస్త్రాలను సంధించి జస్టిస్ వర్మను సాగనంపడానికి సిద్ధపడుతోంది. జస్టిస్ వర్మ ఇంట్లోకి ఆ నోట్లకట్టలు ఎలా వచ్చాయి? ఎవరిచ్చారు? అనే దానిపై విచారణ చేపట్టడానికి కోర్టులు అనుమతించలేదు. ఎఫ్ఐఆర్ చేయడానికి కూడా అవకాశం ఇవ్వలేదు. సుప్రీంకోర్టు ఎలాంటి బహిరంగ ప్రకటన చేయనప్పటికీ సుప్రీంకోర్టే చొరవ తీసుకుని ఇన్‌హౌస్ కమిటీని వేసి విచారణ చేపట్టి నివేదిక ఇచ్చినట్లు సమాచారం. వర్మకు కీలక సూచనలు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు జస్టిస్ వర్మను ఢిల్లీ నుండి అలహాబాద్ కోర్టుకు బదిలీ చేసింది. ఆయన అలహాబాద్‌కు వస్తే బహిష్కరిస్తామని అక్కడి బార్‌కౌన్సిల్ ప్రకటన చేసిన నేపథ్యంలో ఆయన రావడం రిపోర్టు చేయడం జరిగిపోయినప్పటికీ కేసులు అసైన్ చేయలేదు. అలా చేయడం న్యాయవ్యవస్థపై ప్రజల మనసులలో తొలుస్తున్న అనుమానాలకు సమాధానం కాదని పలువురు న్యాయకోవిదులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఇదే అంశంపై ఉపరాష్ట్రపతి జగదీప్ దన్ ఖడ్ కూడా రెండోసారి వ్యాఖ్యానించడం ఈ సంఘటన ఎంత ప్రాధాన్యతను సంతరించుకున్నదో అవగతం అవుతున్నది. వ్యవస్థలను ప్రజలకు జవాబుదారీగా ఉంచాలనే ఉద్దేశంతోనే అభిశంసన తీర్మానమనేది రాజ్యాంగ ప్రక్రియ. ఈ అభిశంసన అనేది హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పారదర్శకతపై అనుమానాలు, విమర్శలు, ఆరోపణలు తలెత్తినప్పుడు వారిని తొలగించేందుకు చేపట్టే ప్రక్రియ. ఇది చట్టపరంగా పార్లమెంటుకు ఉన్న ప్రత్యేకమైన వెసులుబాటు. ఈ ప్రక్రియను జడ్జెస్‌ఎంక్వయిరీ యాక్ట్ 1968 ద్వారా చేపడతారు. లోక్‌సభలో అయితే కనీసం 100 మంది, రాజ్యసభ అయితే 50 మంది సభ్యులు ఈ తీర్మానం మీద సంతకం చేయాలి. రాజ్యసభ చైర్మన్ లేదా లోక్‌సభ స్పీకర్ చేత నియమించబడ్డ విచారణ కమిటీ



ద్వారా నివేదిక ఇవ్వబడుతుంది. ఆ నివేదిక ద్వారా న్యాయమూర్తి దోషిగా తేలితే దానిని పార్లమెంటు ఉభయ సభలలో ప్రవేశపెట్టబడి మూడింట రెండో వంతు మెజారిటీతో ఆమోదించబడితే రాష్ట్రపతి సదరు న్యాయమూర్తిని తొలగిస్తారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఆ మెజారిటీ సాధించడం అధికార పక్షానికి పెద్ద కష్టమేమీకాదని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. విపక్షాలపై ఆధారపడకుండానే అభిశంసన ప్రక్రియను పూర్తిచేసే అవకాశం ఉన్నప్పటికీ వర్మ తీరును విపక్షాలు సైతం తప్పుపడుతుండడంతో అభిశంసనకు మరింత బలం చేకూరడం తథ్యమని విమర్శకులు సైతం విశ్లేషిస్తున్నారు. యశ్వంత్ వర్మ కేసు విషయంలో సుప్రీంకోర్టు నియమించిన ఇన్‌హౌస్ కమిటీ నివేదికలో భారీ మొత్తంలో కాలిపోయిన నోట్ల కట్టల ఆధారాన్ని బలంగా పేర్కొనడంతో అభిశంసనకు మరింత మద్దతు పెరగడం ఖాయమని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటివరకు అభిశంసన ప్రక్రియలు చాలా అరుదుగానే జరిగాయి. 1991లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్నజస్టిస్ వి.రామస్వామిపై ఆర్థిక అవకతవకల ఆరోపణలతో లోక్‌సభలో 108 మంది సభ్యులచే అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టబడినప్పటికీ కాంగ్రెస్ గైర్హాజరు కావడంతో ఈ తీర్మానం వీగిపోయింది. ఆయన పూర్తికాలం కొనసాగినప్పటికీ ఆయనకు కేసులు మాత్రం అసైన్ చేయలేదు. ఇక 2011లో కోల్‌కత్తా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సౌమిత్రా సేన్ పై ఆర్థిక అవకతవకలపై రాజ్యసభలో తీర్మానం ప్రవేశపెట్టబడి ఆమోదించబడింది. లోక్‌సభలో ఓటింగ్‌కు ముందే ఆయన రాజీనామా చేయడంతో ఆవివాదంఅంతటితో ముగిసిపోయింది. 2017లో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సివి నాగార్జున్ రెడ్డిపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టబడినప్పటికీ కొంతమంది ఎంపీలు తమ సంతకాలను ఉపసంహరించడంతో అది కూడా వీగిపోయింది. 2018లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రాపై రాజ్యసభలో విపక్షాలన్నీ ఏకమై రాజకీయపరమైన అభిప్రాయాలతో అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టినప్పటికీ రాజ్యసభ చైర్మన్ దాన్ని ప్రాథమిక దశలోని తిరస్కరించడంతో తీర్మానం ముందుకు పోలేదు. ఇలా వెలుగులోకి వచ్చిన సంఘటనలు కొన్ని మాత్రమేనని చీకట్లో ఇంకా ఎన్ని ఉన్నాయోనని ప్రజాస్వామికవాదులు అభిప్రాయపడుతున్నారు. రాజ్యాంగ పరమైన అంశాలపై ఇటీవల దాఖలైన పలు పిటిషన్లను నామమాత్రమైనా పరిశీలించకుండానే ఆదిలోనే కొట్టివేయడాన్ని ఈ సందర్భంగా ఉటంకిస్తున్నారు. ప్రజాభిప్రాయానికి ప్రతిబింబంగా నిలిచే పార్లమెంటును సైతం న్యాయమూర్తుల నియామకంలో భాగస్వామ్యం చేయకపోవడమేంటని వారు ప్రశ్నిస్తున్నారు. మరోపక్క స్వయం ప్రతిపత్తి అనే పేరున న్యాయవ్యవస్థలో న్యాయమూర్తుల నియామకాన్ని న్యాయమూర్తులే చేపట్టడంవల్ల పారదర్శకత లోపిస్తున్నదని, జవాబుదారీతనం అడుగంటుతుండడమేకాక 'అంకుల్ జడ్జ్ సిండ్రోమ్' వల్ల తమ అనుయాయులకే పెద్దపీట వేసే అవకాశంఉన్నదని న్యాయ కోవిదులు అభిప్రాయపడుతున్నారు. దీన్ని అధిగమించడానికి 99వ రాజ్యాంగ సవరణ ద్వారా తీసుకువచ్చిన జాతీయ న్యాయ నియామకాల కమిషన్‌తరహాలో సరికొత్త కమిషన్‌ను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉన్నదని రాజ్యాంగ నిపుణులు సైతం కోరుతున్నారు. మొత్తం మీద పూర్తిస్థాయిలో వ్యవస్థనుప్రక్షాళనచేసి సగటు భారతీయునిలో న్యాయవ్యవస్థ పట్ల గౌరవాన్ని పెంపొందించేవిధంగా అడుగులుపడతాయని ఆశిద్దాం! •

# ఘోర విమాన ప్రమాదాలు ఎన్నెన్నో..

## సాంకేతిక సమస్యలే ఎక్కువ కారణం..

## స్పెయిన్‌లో 1977 మార్చి 27న రెండు విమానాలు ఢీ, 583 మంది మృతి

## అడవుల్లో కూలిన విమానాలు కూడా అనేకం



**న్యూఢిల్లీ,జూన్ 12:** విమానప్రమాదాలు తరచూ సాంకేతిక సమస్యలు, సకాలంలో ఓవర్‌హాలింగ్ జరక్కపోవడం వల్ల కొన్ని జరుగుతుంటే వాతావరణ పరిస్థితులు, గగనతలంలో ఎదురవుతున్న పరిణామాలకారణంగా కొన్ని జరుగుతున్నాయి. మరికొన్ని హటాత్తుగా వచ్చిన సాంకేతిక సమస్యలు కూడా ఒక కారణమే. ఈ ప్రమాదాలు ఒక్క భారత్‌కే పరిమితం కాదు. వివిధ దేశాల్లోకూడా ఘోరమైన ప్రమాదాలు జరిగాయి. 1977 మార్చి 27న స్పెయిన్‌లోని లాస్ రోడియోస్‌లో ఉన్న టెనెరైఫ్ నార్త్ ఎయిర్‌పోర్ట్ వద్ద హాలండ్‌కు చెందిన కేఎల్‌ఎం ఫ్లైట్ 4085, గ్రీస్‌కు చెందిన పాన్ ఏఎం ప్లేన్1736 ఢీకొన్నాయి. ఈ రెండు విమానాలనూ లాస్ రోడియోస్ ఎయిర్‌పోర్టుకు దారిమళ్లించారు. పాన్ ఏఎం ఫ్లైట్ 1736 విమానం లాస్ రోడియోస్ ఎయిర్‌పోర్టు వైపుగా వస్తోంది. ఇదే సమయంలో కేఎల్‌ఎం విమానం క్లియరెన్స్ తీసుకోకుండానే టేకాఫ్ తీసుకుంది. ఇవి రెండూ గగనతలంలో ఎదురుపడ్డాయి. దట్టమైన పొగమంచు వల్ల పైలట్లు ఎదురుగా ఏముందో గుర్తించలేకపోయారు. ఈ ప్రమాదంలో 583 మంది చనిపోయారు. ఇవి రెండూ బోయింగ్ 747 విమానాలే.1985 ఆగస్టు 12న జపాన్ ఎయిర్ లైన్స్ విమానం 123 టోక్యో నుంచి ఒసాకాకు బయలుదేరింది. ఈ ఘటనలో విమానంలోని 524 మందిలో 520 మంది చనిపోయారు. విమానం తోక భాగాన్ని బోయింగ్ టెక్నీషియన్లు సరిగ్గా రిపేర్ చేయకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని గుర్తించారు. 1974 మార్చి 3న ఇస్తాంబుల్ నుంచి లండన్‌కు బయలుదేరిన విమానం ఫ్రాన్స్‌లోని ప్యారిస్ శివార్లలో ఉన్న ఎర్మెనో విల్లే అడవుల్లో కూలింది. విమానంలోని 346 మంది చనిపోయారు.1980 ఆగస్టు 19న సౌదీ అరేబియాలోని రియాద్‌లో ఉన్న ఎయిర్‌పోర్టు రన్‌వేపై లఖీద్ మార్టిన్ ఎల్1011 విమానం ఉంది. అయితే అకస్మాత్తుగా విమానంలో పొగలు వ్యాపించాయి. ఆ పొగను పీల్చుకొని విమానంలోని మొత్తం 301 మంది చనిపోయారు. 1979 మే 25న మధ్యాహ్నం డీసీ10 విమానం అమెరికాలోని చికాగోలో ఉన్న ఓహేర్ ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరింది. అయితే ఈ విమానంలోని ఎడమ ఇంజిన్, రెక్క భాగం నుంచి తెగిపోయి కింద పడింది. దీంతో విమానం అదుపుతప్పి గింగిరాలు తిరిగింది. చివరకు రన్ వే నుంచి ఒక మైలు దూరంలో విమానం కూలిపోయింది. ఈ ఘటనలో 272 మంది చనిపోయారు.

2018 ఏప్రిల్ 11న అల్జీరియాలో రష్యాకు చెందిన ఇల్యూషిన్ రకం సైనిక రవాణా విమానం కూలింది. బౌఫారిక్ విమానాశ్రయానికి సమీపంలోని ఒక పొలంలో విమానం పడిపోయింది. ఈ ఘటనలో 257 మంది చనిపోయారు. మలేషియా ఎయిర్ లైన్స్ విమానం 2014 మార్చి 8న మలేషియాలోని కౌలలంపూర్ నుంచి చైనాలోని బీజింగ్‌కు బయలుదేరింది. అయితే ఈ విమానం రాడార్ తెర నుంచి మాయమైంది. బోయింగ్ 777 రకానికి చెందిన ఈ విమాన ప్రమాదంలో 239 మంది చనిపోయారని ప్రకటించారు. 1998 సెప్టెంబరు 2న స్విట్జర్లాండ్‌కు చెందిన స్విస్ ఎయిర్ ఫ్లైట్ 111 అమెరికాలోని న్యూయార్క్ నుంచి స్విట్జర్లాండ్‌లోని జెనీవాకు బయలుదేరింది. విమానం తోక భాగం నుంచి పొగ వాసన వస్తుండటాన్ని తొలుత గుర్తించారు. 65 మైళ్ల దూరంలో కెనడాలోని నోవా స్కొటియాలో ఉన్న హాలీ ఫ్యాక్స్‌కు విమానాన్ని తీసుకెళ్లి దింపాలని పైలట్లు భావించారు. పైలట్లు తీవ్రంగా శ్రమించి విమానాన్ని నోవా స్కొటియాకు 5 మైళ్ల దూరం వరకు తీసుకెళ్లారు. ఇంకొన్ని నిమిషాలైతే హాలీ ఫ్యాక్స్‌లో విమానాన్ని దింపొచ్చని భావించారు. అయితే అప్పటికే విమానంలో వేగంగా మంటలు వ్యాపించాయి. దీంతో మార్గం మధ్యలో అట్లాంటిక్ సముద్రంలో విమానం కూలిపోయింది. అందులోని 229 మంది ప్రాణాలు కోల్పోయారు. 2009 జూన్ 1న ఎయిర్ ఫ్రాన్స్ ఎయిర్‌లైన్స్ 447 బ్రెజిల్‌లోని రియో డీ జెనీరియో నుంచి ఫ్రాన్స్‌లోని ప్యారిస్‌కు బయలుదేరింది. మార్గం మధ్యలో విమానానికి తీవ్ర పిడుగుపాట్లు ఎదురయ్యాయి. వాటి బారి నుంచి తప్పించుకునేందుకు పైలట్లు విమానాన్ని దాదాపు 38వేల అడుగుల ఎత్తుకు తీసుకెళ్లారు. మరీ అంత ఎత్తుకు చేరాక విమానంలోని ఏరో డైనమిక్ వ్యవస్థ దెబ్బతింది. చివరకు విమానం దక్షిణ అట్లాంటిక్ సముద్రంలో కూలింది. దీంతో అందులోని 228 మంది చనిపోయారు.



## బోయింగ్‌ప్రమాదంపై బ్రిటన్‌ప్రధాని దిగ్భ్రాంతి

**లండన్, జూన్ 12:** లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం అహ్మదాబాద్ నగరంలో కూలిపోయిన ఘటనపై బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర సంఘటన గురించి తనకు ఎప్పట ికప్పుడు సమాచారం అందుతోందని ఆయన తెలిపారు. ప్రమాదంలో చిక్కుకున్నవారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. టేకాఫ్ తీసుకున్న కొన్ని క్షణాలకే ఈ విమానం కుప్పకూలింది. ఇందులో 242 మంది ఉండగా, వారిలో 53 మంది బ్రిటన్ పౌరులే. ఈఘటనపై కీర్ స్టార్మర్ 'ఎక్స్' ద్వారా స్పందించారు. అహ్మదాబాద్ నగరంలో, లండన్ బయల్దేరిన విమానం కూలిపోయిన దృశ్యాలు హృదయ విదారకంగాఉన్నాయి. ఆ విమానంలో అనేక మంది బ్రిటిష్ జాతీయులు కూడా ఉన్నారు. అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు నాకు వివరిస్తున్నారు. ఈ తీవ్ర మనోవేదన కలిగించే సమయంలో ప్రయాణికులు మరియు వారి కుటుంబ సభ్యులకు నా ప్రార్థనలు అండగా ఉంటాయని తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

## బోయింగ్ ప్రమాదంపై సినీ ప్రముఖుల సంతాపాలు

**అహ్మదాబాద్, జూన్ 12:** అహ్మదాబాద్ ఎయిర్ పోర్టునుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొన్ని సెకన్ల లోనే కుప్పకూలింది. ఈ ఘటనపై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, రాఘవ్‌ఛద్దా, సోనూ సూద్, ఖుష్బూతోపాటు పలువురురాజకీయ సినీప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. ఈఘటన తమను ఎంతగానో కలిచివేస్తోందని సోషల్‌మీడియా వేదికగా పోస్టులుపెట్టారు. ఇండియన్ సూపర్‌క్రాస్ రేసింగ్‌లీగ్ ఈవెంట్‌ను బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్ రద్దుచేసుకున్నారు. అహ్మదాబాద్‌నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్‌ఇండియా విమానం ప్రమాదానికి గురికావడం అత్యంత విషాదకరం. బాధి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. మరింత సమాచారం సత్వరమే అందచేస్తామని ఎయిరిండియా ఛైర్మన్ చంద్రశేఖరన్ తెలిపారు. బాలివుడ్‌నటి జాన్వీకపూర్, అక్షయ్‌కుమార్, అనుపమ్‌ఖేర్, టాలివుడ్ నటులు ఎన్టీఆర్, మంచువిష్ణు, అల్లు అర్జున్, నటి దిశాపటాని తదితరులు ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

# భారత్‌లోనూ విమాన దుర్ఘటనలు ఎక్కువే..!



**న్యూఢిల్లీ, జూన్ 12:** గుజరాత్ అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టునుంచి గురువారం లండన్ బయలుదేరిన విమానం నెంబరు ఎఐ171 ఘోరప్రమాదానికి గురయింది. విమానంలో 242 మందిప్రయాణీకులు, ఇద్దరు పైలెట్లు, సిబ్బంది ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గత ఐదేళ్లలో భారత్‌లో జరిగిన విమానప్రమాదాలో ఇది భారీస్థాయి ప్రమాదం అని నిపుణులు చెపుతున్నారు. 2020 కరోనా మహమ్మారి సమయంలో విదేశాల్లో చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి తీసుకువచ్చేందుకు చేపట్టిన ఆపరేషన్‌లోభాగంగా బోయింగ్ 737-800విమానం దుబాయ్‌నుంచి కేరళలోని కోయ్‌కోడ్‌కు బయలుదేరింది. అదే సమయంలో భారీ వర్షం వల్ల ప్రమాదంజరగడంతో 30 అడుగుల లోయలోపడి విమానం రెండుగా చీలిపోయింది. ఈప్రమాదంలో ఇద్దరుపైలట్లతోసహా 21 మంది ప్రాణాలు కోల్పోయారు. 100 మందికిపైగా గాయపడ్డారు. 2010మేలో కూడా మంగుళూరు అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం ఐఎక్స్ 812 కుప్పకూలింది. అత్యంత భారీ ప్రమాదం.166మంది ప్రవాసభారతీయులు ఉన్న ఈవిమానం దుబాయ్‌నుంచి మంగళూరుకు వచ్చింది. సకాలంలో రన్‌వేపై ఆగలేకపోయింది. రన్‌వేదాటి లోయలోకి వెళ్లింది. మంటలు చెలరేగి 158 మంది మృతిచెందారు. వీరిలో 8 మంది మాత్రమే ప్రాణాలతో మిగిలారు. 1998జులైలో అలయన్స్ ఎయిర్ విమానం బోయింగ్ 737-2ఎ8 విమానం ల్యాండింగ్ సమయంలో అదుపు తప్పింది. జనాలు ఉన్న ప్రాంతంలోకి దూసుకుపోయింది. బీహార్‌లోని పాట్నా ఎయిర్‌పోర్టు సమీపంలో జరిగింది. ఈ ప్రమాదంలో 55 మంది ప్రయాణీకులు మరణించగా మరో ఐదుగురు స్థానికులు ప్రాణాలు కోల్పోయారు.

హరియానాలో కూడా మరోప్రమాదం జరిగింది. సౌదీ అరేబియా ఎయిర్‌లైన్స్ విమానం 763 కజకిస్థాన్ ఎయిర్‌లైన్స్ విమానం 1907లు ఢీకొన్నాయి. సమాచార లోపం కారణంగా ఈప్రమాదం జరిగింది. రెండు విమానాల్లో 340కిపైగా ప్రయాణీకులు సిబ్బంది మృతిచెందారు. 1993 ఏప్రిల్‌లో మహారాష్ట్రలోని ఔరంగాబాద్ ఎయిర్‌పోర్టునుంచి బయలుదేరని ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం టేకాఫ్ సమయంలో ప్రమాదానికి గురయింది. రన్‌వేపైకివచ్చిన ట్రక్కును ఢీ కొట్టింది. దీనితో విమానంలో మంటలు చెలరేగాయి. ఈప్రమాదంలో 118 మంది ప్రయాణీకులు 55 మంది సిబ్బందితోకలిసి చనిపోయారు. బెంగళూరు ఎయిర్ పోర్టులో ఇండియన్ ఎయిర్‌లైన్స్‌విమానం 605 కుప్పకూలింది. రన్‌వేను తీవ్రస్థాయిలో తాకడంతో ఈప్రమాదం జరిగింది. ఈ ఘటన 1990లో జరిగితే ఈ ప్రమాదంలో 146 మంది ప్రయాణీకులు 92 మంది సిబ్బందిచనిపోయారు. 1972 జూన్‌నెలలోజపాన్ ఎయిర్‌లైన్స్ డిసి-8 విమానం ఢిల్లీలో పాలం ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతుండగా మంటల్లో చిక్కుకుంది. విమానంలోని మొత్తం 89 మందిలో 83 మంది చనిపోయారు.

## కుమార్తె కోసం లండన్ బయల్దేరిన రూపానీ.. ప్రమాదానికి బలి



**అహ్మదాబాద్, జూన్ 12:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోజరిగిన ఘోరవిమాన ప్రమాదంలో విజయ్‌రూపానీ కూడా చిక్కుకున్నారు. లండన్ బయలుదేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిక్షణాలకే కుప్పకూలింది. ఇదే విమానంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఉన్నారు. విమానప్రమాదం మంటల్లో చిక్కుకుని దుర్మరణం పాలయ్యారు. ఈ విమానంలో ఆయనపేరుతో ఒక టికెట్ తొలుత నెట్టింట వైరల్ అయింది. అందులో బోర్డింగ్ సమయం 12.10గంటలుగా ఉంది. ఆయన విమానం ఎక్కినట్లు నిర్ధారించిన ప్యాసింజర్ జాబితాలోనూ రూపానీ పేరు ఉంది. లండన్‌లో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు విజయ్‌రూపానీ ఈ విమానంలో ప్రయాణానికి బుక్‌చేసుకున్నట్లు స్థానిక మీడియాలో కథనాలు వచ్చాయి. చివరకు కుప్పకూలిన విమానం మంటల్లో చిక్కుకోవడంతో విజయ్‌రూపానీ కూడా మృతిచెందారు. బిజెపికి చెందిన విజయ్‌రామ్‌నిక్‌లాల్‌భాయ్ రూపానీ 2016 నుంచి 2021వరకూ రెండుసార్లు గుజరాత్ సిఎంగా పనిచేసారు. ఆయనకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తెకాగా చిన్న కుమారుడు పూజిత్ ఒక ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు.

అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టునుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటలప్రాంతంలో లండన్ బయలుదేరి ఎయిరిండియా ఎఐ171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో 242 మందిప్రయాణీకులు సిబ్బంది ఉన్నారు.

## ముందు చెట్టును ఢీకొని ఆపై భవనంపై కూలిన విమానం

**అహ్మదాబాద్,జూన్ 12:** నగరంలోని పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టునుంచి లండన్ బయలుదేరిన ఎయిరిండియా ఎఐ171 విమానం టేకాఫ్ అయిన కొద్దిక్షణాలకే కుప్పకూలిపోయింది. అక్కడికి సెకన్ల వ్యవధిలోనే చెట్టును ఢీకొట్టి ఒక భవనంపై కూలిపోయింది. సాంకేతిక సమస్య తలెత్తిన సమయానికి విమానం 825 అడుగుల ఎత్తునఉంది. ఫ్లైట్‌రాడార్ 24ప్రకారం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. క్రమంగా కిందికి కూలుతూ చెట్టును ఢీకొట్టింది. సమాచారం అందుకున్న విమానాశ్రయ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలికి వెళ్లి సహాయక చర్యలుచేపట్టారు. ప్రమాదానికి గురైన విమానంలో 242 మందిప్రయాణీకులుంటే వారిలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్‌పౌరులు, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతోపాటు ఒక కెనడా వాసి కూడా ఉన్నారు. బాధిత కుటుంబాలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేందుకు వీలుగా హాట్‌లైన్‌నంబరు 1800-5691-444ను ఏర్పాటుచేసారు.

## దేశంలోనే తొలిసారి చెన్నైలో 8 అంతస్థుల భవనంలో మెట్రో రైలు



**చెన్నై, జూన్ 12:** దేశంలోనే మొట్టమొదటిసారిగా తొమ్మిది అంతస్థుల భవన సముదాయంలో నిర్మించే రైలు పట్టాలపై మెట్రోరైలు పరుగులు తీయనుంది. ఈ అద్భుత దృశ్యం తిరుమంగళం మెట్రో రైల్వేస్టేషన్ వద్ద ఆవిష్కృతం కాబోతోంది. రాజధాని నగరం చెన్నైలో రెండో దశ మెట్రోరైలు ప్రాజెక్టులో భాగంగా తిరుమంగళం వద్ద షాషింగ్‌మాల్స్‌తో కూడిన బహుళ అంతస్థుల భవన సముదాయం మధ్య నుంచి వెళ్లేలా మెట్రోరైలు మార్గాన్ని నిర్మిస్తున్నారు. ఈ కొత్త రైలు మార్గానికి సంబంధించిన తొమ్మిది అంతస్థుల భవన సముదాయం, టవర్ల ఊహాచిత్రాలను చెన్నై మెట్రో రైల్వే (సిఎంఆర్‌ఎల్) బుధవారం విడుదల చేసింది. నగరంలో రెండో దశ మెట్రో రైలు ప్రాజెక్టును 116.1 కి.మీ. వరకు మూడు మార్గాల్లో నిర్మిస్తున్న విషయం తెలిసిందే. వీటిలో మాధవరం-షోళింగనల్లూరు మార్గంలోని తిరుమంగళం జంక్షన్ వద్ద మెట్రో రైల్వేస్టేషన్‌తోపాటు షాపింగ్‌మాల్స్‌తో 9 అంతస్థులతో ఎ, బి, సి పేర్లతో మూడు భవనాలు నిర్మించనున్నారు. ఈ భవన సముదాయంలో రెండంతస్థుల రైల్వే స్టేషన్ కూడా నిర్మితమవుతుంది. ఈ భవన సముదాయాలతో కూడిన మెట్రో రైల్వేస్టేషన్ నిర్మాణ పనులకు సంబంధించి త్వరలో టెండర్లు ఆహ్వానించనున్నారు. కొత్తగా నిర్మించబోయే ఈ భవనంలో పలు కార్యాలయాలు, చిల్లర దుకాణాలు, మూడు సొరంగమార్గాల పార్కింగ్ స్థలాలుంటాయి. భారత దేశంలోనే వాణిజ్య సముదాయాలు కలిగిన భవనంలో ప్రయాణించేలా మెట్రో రైలు మార్గాన్ని నిర్మించడం ఇదే ప్రప్రథమనని మెట్రో రైల్వే అధికారులు పేర్కొన్నారు.

ప్రస్తుతం జపాన్, చైనా దేశాల్లోనే భవన సముదాయాల మధ్య నుంచి రెళ్లు వెళుతున్నాయని, ఆ రీతిలోనే నగరంలోనూ బహుళ అంతస్థుల భవన సముదాయంలోకి మెట్రో రైళ్లు దూసుకెళతాయని తెలిపారు. ఈ భవన సముదాయంలోని నాలుగో అంతస్థులో మెట్రో రైళ్లు ప్రయాణిస్తాయని, మూడో అంతస్థులో ప్రయాణికుల వెయిటింగ్ హాల్స్ ఉంటాయని పేర్కొన్నారు.

## గుడ్‌బై టు ఇండియా..

### కన్నీళ్లు పెట్టిస్తున్న ఇద్దరు బ్రిటిషర్ల సెల్ఫీ


**అహ్మదాబాద్,జూన్ 12:** అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టుసమీపంలో జరిగిన ఘోరవిమానప్రమాదంలో ఇద్దరు బ్రిటిషర్లు తీసుకున్న సెల్ఫీ కన్నీళ్లుపెట్టిస్తోంది. ఎలా బయటకు వచ్చిందో కానీ వారు చెపుతున్న మాటలుకూడా వైరల్ అయ్యాయి. విమానం ఎక్కేముందే వీరు సెల్ఫీతీసుకున్నట్లుతెలుస్తోంది. ఇండియా నుంచి ఇంగ్లండ్ వెళ్లిపోతున్నాం. మరికొద్దిసేపట్లో విమానంఎక్కేస్తాం. గుడ్‌బైటు ఇండియా చాలా సంతోషంగా ఉంది ఇంగ్లండ్ తిరిగి వెళుతున్నందుకు అంటూవీరు చెప్పిన విడియో ఇపుడు వైరల్ అయంది. దురదృష్టం కొద్దీ వారి సంతోషం కొద్దిసేపటికే గాలిలో కలిసిపోయింది. ఈ ఇద్దరూ కూడా ప్రమాదంలో మరణించారు. అంతకు కొద్దినిమిషాలముందు ఎంతో సంతోషంగా ఉన్న వీరిద్దరూ అంతలోనే అగ్నికి ఆహుతి కావడం వైరల్ అవుతున్న వీరిద్దరి విడియోనుచూసి నెటిజన్లు ఉద్వేగభరితం అయ్యారు.

**భర్తను కలుస్తానన్న సంతోషం ఆవిరైపోయింది...!**

లండన్ వెళుతున్న ఎయిరిండియా ఎఐ171 విమానంలో కుష్బూరాజ్‌పురోహిత్ అనే కొత్త పెళ్లికూతురు కూడా ప్రయాణిస్తోంది. ఇటీవలే వారికి పెళ్లికావడం ఆపై ఇదే విమానంలో ఆమె లండన్‌లో తన భర్తను కలిసేందుకు విమానం ఎక్కడం. అంతలోనే ప్రాణాలు వదిలేయడం వంటి ఘటన చూస్తే అందరికీ కన్నీటి పర్యంతం అయింది. రాజస్థాన్‌లోని బాలోతారా జిల్లాలోని అరబా గ్రామానికిచెందిన కుష్బూ మన్‌ఫూల్‌సింగ్‌ను ఈ ఏడాదిజనవరిలోనే పెళ్లాడింది. తనభర్త లండన్‌లో విద్యార్థికాగా ఆతడిని కలిసేందుకు మొదటిసారి ఆమె లండన్‌కు బయలుదేరింది. తల్లితండ్రులు మదన్‌సింగ్‌రాజ్‌పురోహిత్ దంపతులు ఎంతో సంతోషంగా కుమార్తెను సాగనంపారు. అంతలోనే తమ కుమార్తె మరణ వార్త వినాల్సి వచ్చింది. కుష్బూ తన భర్తను కలుస్తానన్న సంతోషం కూడా విమానప్రమాదంలో మంటల్లో ఆవిరైపోయింది. ఇదే విమానంలో కుష్బూతోపాటు మొత్తం 11 మంది రాజస్థానీయులు మరణించినట్లు తెలుస్తోంది. వీరిలో ఇద్దరు యుకెలో చెఫ్‌లుగా వెళుతున్నారు.

## మంగళసూత్రమే సోనమ్‌ను పట్టించింది

### మేఘాలయ డిజిపి



**షిల్లాంగ్,జూన్ 12:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మేఘాలయ హనీమూన్ హత్య కేసు కీలక విషయాలు వెలుగులో వస్తున్నాయి. హోమ్‌స్టేలోని సూట్‌కేస్‌లో దొరికిన మంగళసూత్రమే సోనమ్‌ను పట్టించిందని మేఘాలయ డిజిపి వెల్లడించారు. రాజా రఘువంశీసోనమ్ దంపతులు ఉన్న హోటల్ రూమ్‌లో పోలీసులు సోదా చేస్తుండగా అక్కడ సూట్‌కేస్ దొరికింది. అందులో మంగళసూత్రం, ఒక ఉంగరం ఉన్నాయి. అయితే కొత్తగా పెళ్లి అయిన మహిళ రూమ్‌లోనే తాళిని, సూట్ కేస్‌లో ఉంగరాన్ని పెట్టి వెళ్లడం మాకు కొత్త అనుమానాలను కలిగించింది. హిందూ సంప్రదాయంలో మంగళసూత్రాన్ని స్త్రీ వైవాహిక జీవితానికి పవిత్ర చిహ్నంగా భావిస్తారు. ముఖ్యంగా కొత్తగా పెళ్లయిన వారు దానిని దాదాపుగా తీయరు. ఈ కోణంలోనే దర్యాప్తును మమురర్మం చేశారు. అప్పుడే నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టగా నేరాన్ని అంగీకరించారని డిజిపి వెల్లడించారు. హనీమూన్ కోసం మేఘాలయకు వచ్చిన సోనమ్, రఘువంశీ మే 22న సోహ్రాలో ఓ హోమ్‌స్టేకు వెళ్లారు. అయితే అక్కడ గది అందుబాటులో లేకపోవడం వల్ల తమ సూట్‌కేస్‌ను అక్కడే ఉంచి, నాంగ్రియాట్ గ్రామానికి ట్రెక్కింగ్‌కు వెళ్లారు.

ఆ రాత్రి నాంగ్రియాట్‌లోని మరో హోమ్‌స్టేలో బస చేసి, మే 23న ఉదయాన్నే అక్కడి నుంచి బయలుదేరారు. అనంతరం సోహ్రాకు తిరిగివచ్చి, తమ స్కూటర్‌ను తీసుకుని వీసాడాంగ్ జలపాతం వైపు వెళ్లారు. అక్కడే రాజా రఘువంశీ హత్యకు గురయ్యాడని పోలీసులు తెలిపారు. ఇక ఈ కేసులో రాజా రఘువంశీని తానే హత్య చేసినట్లు సోనమ్ ఒప్పుకున్నట్లు మేఘాలయ పోలీసులు తెలిపారు. ఈ కేసులో మరో నిందితుడిగా ఉన్న ఆమె ప్రియుడు రాజ్ కుష్వాహ్ సమక్షంలో సోనమ్‌ను ప్రశ్నించగా, తన భర్త హత్యకు చేసిన కుట్రలో తన ప్రమేయం ఉన్నట్లు ఆమె అంగీకరించిందని పోలీసులు తెలిపారు. మరోవైపు తన చెల్లెలు ఆమె భర్తను చంపించిందని వందశాతం నమ్ముతున్నట్టు సోనమ్ సోదరుడు గోవింద్ స్పష్టం చేశారు. నేరం రుజువైతే ఆమెను ఉరి తీయాలని ఆయన అన్నారు.

# లింగసమానత్వంలో భారత్‌కు 131వ ర్యాంకు

## ఐస్‌ల్యాండ్ ఫస్ట్, న్యూజిలాండ్ టాప్ 5



**న్యూఢిల్లీ,జూన్ 12:** మహిళ, పురుష సమానత్వం విషయంలో భారత్ అట్టడుగున 131వ స్థానంలో నిలిచింది. ప్రపంచంలోని 148 దేశాల్లో లింగ సమానత్వ స్థితిగతుల సమాచారంతో 'గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ 2025'ను ప్రపంచ ఆర్థికవేదిక (డబ్ల్యూఇఎఫ్) గురువారం విడుదల చేసింది. 2024తో పోలిస్తే ఈ ఏడాదిలో భారత ర్యాంకింగ్ రెండు స్థానాలు దిగజారింది. గతేడాది 129వ స్థానంలో నిలిచిన భారత్ ఈసారి 131వ ర్యాంకుకు చేరింది. మహిళ, పురుషుల జనసంఖ్యకు సంబంధించిన 'ప్యారిటీ స్కోర్' విషయంలోనూ భారత్ అట్టడుగున ఉండిపోయింది. భారత్‌కు 64.1 శాతం 'సమానత్వస్కోర్' వచ్చిందని డబ్ల్యూఇఎఫ్ వెల్లడించింది. వరుసగా 16వ సారి ఈ జాబితాలో తొలి స్థానంలో ఐస్‌లాండ్ నిలిచింది. 2వ స్థానంలో ఫిన్‌లాండ్, 3వస్థానంలో నార్వే, 4వ స్థానంలో యూకే, 5వ స్థానంలో న్యూజిలాండ్ నిలిచాయి.

భారతదేశ ఆర్థిక వ్యవస్థ పనితీరు మునుపటి కంటే బాగా మెరుగుపడింది. దీంతో ఆర్థిక వ్యవహారాల విభాగంలో అదనంగా 0.3 పాయింట్లను భారత్ సాధించింది. మహిళ, పురుషుల ఆర్థిక భాగస్వామ్యం పెరగడంతో అదనంగా 0.9 పాయింట్లతో 'ఆర్థిక భాగస్వామ్యం అవకాశాల' కేటగిరిలో మొత్తం 40.7 శాతం ప్యారిటీ స్కోర్‌ను సాధించింది. భారత్‌లోని మహిళ, పురుషుల ఆదాయ అంచనాల తేడా స్కోర్ 28.6 శాతం నుంచి 29.9 శాతానికి పెరిగింది. భారత్‌లోని వివిధ ఉపాధి కార్యకలాపాల్లో మహిళ, పురుష కార్మికుల భాగస్వామ్యం అనేది గతేడాది స్థాయిలోనే 45.9 శాతంగా కొనసాగుతోంది. అయితే విద్యాపరమైన కేటగిరిలో భారత్‌కు అత్యధికంగా 97.1 శాతం సమానత్వ స్కోర్ వచ్చింది. దేశంలోని మహిళ, పురుష జనాభా నిష్పత్తి, మహిళ, పురుషుల ఆరోగ్యకర ఆయుర్దాయాల్లో పెరుగుదల ఏటా జన్మిస్తున్న ఆడ, మగ పిల్లలు వంటి విభాగాల్లో భారత్ సమానత్వస్కోరు మెరుగుపడింది. రాజకీయ సాధికారతపరంగా భారత పార్లమెంటులో మహిళల ప్రాతినిధ్యం అనేది 14.7 శాతం నుంచి 13.8 శాతానికి తగ్గింది. 2023 నాటి స్థాయితో పోలిస్తే గత రెండేళ్లుగా ఈవిభాగంలో భారతదేశ ప్యారిటీ స్కోరు తగ్గుతూనే ఉంది. భారత ప్రభుత్వంలోని మంత్రి పదవుల్లో మహిళల ప్రాతినిధ్యం 6.5 శాతం నుంచి 5.6 శాతానికి డౌన్ అయింది. ఈ విభాగంలో ప్యారిటీ స్కోర్ 5.9 శాతంగా నమోదైంది. 2019లో ఈ విభాగంలో భారత్ అత్యధికంగా 30 శాతం ప్యారిటీ స్కోర్‌ను సాధించింది.

**24వ ర్యాంకుకు బంగ్లాదేశ్ ఒకేసారి 75 ర్యాంకులు జంప్**

'గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ 2025'లో అనూహ్యంగా బంగ్లాదేశ్ ర్యాంకింగ్ మెరుగుపడింది. రాజకీయ సాధికారత, ఆర్థిక భాగస్వామ్యం వంటి విభాగాల్లో దక్షిణాసియాలోనే అత్యంత మెరుగ్గా బంగ్లాదేశ్ రాణించింది. ఒకేసారి ఏకంగా 75 ర్యాంకులు జంప్ చేసి ప్రపంచంలో 24వ ర్యాంకుకు చేరింది. భారత్ పొరుగుదేశాలైన పాకిస్థాన్ 148, మాల్దీవులు 138, శ్రీలంక 130, నేపాల్ 125, భూటాన్ 119 స్థానాల్లో నిలిచాయి.

# విద్యార్థుల భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దాలి



అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

## కాస్మటిక్ చార్జీలు నేరుగా విద్యార్థుల అకౌంట్‌లోకి

### 4 నెలల అద్దె బకాయిలు విడుదల

### వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా బిసి గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల భవితను ఉన్నతంగా తీర్చిదిద్దాలని బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. కాస్మటిక్ చార్జీలు నేరుగా విద్యార్థుల అకౌంట్‌లోకి వేయనున్నట్లు తెలిపిన మంత్రి.. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారం, వసతి అందించాలన్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధనుపెట్టి.. హెల్త్ ప్రొఫైల్ తయారుచేయాలన్నారు. బిసి సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్, ఎంజెపి సెక్రటరీ బడుగు సైదులు, ఎంబిసి డెవలప్ మెంట్ కార్పొరేషన్ సిఇవో అలోక్ కుమార్, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ ఇందిర పాల్గొన్నారు. గురువారం నుంచి 2025-26 విద్యాసంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వారికి నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం, వసతి సదుపాయాలు కల్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పేద, బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నతమైన ప్రమాణాల విద్యను అందించే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన సూచించారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పన, విద్యాబోధనలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి తెలిపారు. ప్రిన్సిపాల్స్, హాస్టల్ వార్డన్స్ ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ విద్యార్థుల భవితవ్యం కోసం శాయశక్తుల కృషి చేయాలన్నారు. దేశం గర్వపడేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. రేపటి భవిష్యత్ నేటి విద్యార్థులపైనే ఆధారపడి ఉందని, బిసి సంక్షేమ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఇక్కడ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేలా శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగునెలల అద్దె బకాయిలు విడుదల చేసిందని.. భవనాల యజమానులతో సంప్రదించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పాఠశాలలో, హాస్టల్‌లో పరిశుభ్రత పాటించాలని, దోమల నుంచి రక్షణ కోసం నెట్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, వసతి సామాగ్రి వెంటనే అందించాలని మంత్రి సూచించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు వారి కాస్మటిక్ చార్జీలు నేరుగా వారి బ్యాంక్ అకౌంట్ లో జమ అయ్యేలా చర్యలు తీసుకున్నామని.. ఇందుకు సంబంధించి విద్యార్థులు అందరికీ బ్యాంక్ అకౌంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ.. వారి నెలవారి ఆరోగ్య పట్టికను సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వందశాతం ఉత్తీర్ణత లక్ష్యంతో ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో 10వ తరగతి, ఇంటర్ ఫలితాల్లో బిసి గురుకులాలు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఫస్ట్ ప్లేస్‌లో ఉండేలా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

# నేడు దోస్త్-2025 రెండో విడత సీట్ల కేటాయింపు

## 35,954 మంది రిజిస్టర్.. 46,886 మంది వెబ్‌ఆప్షన్లు

### 18లోపుగా కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి

హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరడానికి నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) -2025లో రెండో విడత సీట్ల కేటాయింపు నేడు(శుక్రవారం) చేయనున్నారు. ఇప్పటికే మొదటి విడత సీట్ల కేటాయింపు చేయగా.. అందులో 41,285 మంది కాలేజీల్లో చేరడానికి సెల్ఫ్ రిపోర్టింగ్ చేశారు. రెండో విడతలో రిజిస్ట్రేషన్స్‌కి అవకాశం ఇవ్వగా.. వారిలో ఫీజు చెల్లించిన వారు వెబ్ ఆప్షన్లను ఇచ్చిన వారిని నేడు సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. రెండో విడతలో 35,954 మంది రిజిస్టర్ చేసుకోగా వారిలో 33,409 మంది ఫీజును చెల్లించారు. 34,276 మంది కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు. రెండో విడతలో 46,886 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వారికి నేడు సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. సీటు పొందిన వారు ఈ నెల 18 వరకు కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. మూడో విడత రిజిస్ట్రేషన్లను ఈ నెల 13 నుంచి 19 వరకు అవకాశం కల్పించారు దోస్త్ అధికారులు. దరఖాస్తు సమయంలోనే వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈనెల 23న సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందిన వారు ఈ నెల 23 నుంచి 28 వరకు కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. అన్ని ఫేజుల్లో సీట్లు పొందిన వారు ఈ నెల 24 నుంచి 28 వరకు ఆయా కాలేజీల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. జూన్ 30 నుంచి సెమిస్టర్-1 క్లాసులను ప్రారంభించనున్నారు. మొదటివిడతలో 89,468 మంది రిజిస్టర్ చేసుకోగా .. వారిలో 83,119 మంది ఫీజు చెల్లించారు. అందులో 77,012 మంది దరఖాస్తు చేశారు. వారిలో 65,190 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. అందులో 60,428 మందికి సీట్ల కేటాయింపు చేశారు. కాలేజీల్లో సీటు అలాట్ అయిన వారిలో మంగళవారం మధ్యాహ్నం వరకు 41,285 మంది సెల్ఫ్ రిపోరింగ్ చేశారు.

# ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాల్సిందే

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌తో మున్నూరుకాపు నేతల భేటీ

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తను ఎప్పుడు ఏ పదవులు ఇచ్చి ఉపయోగించుకోవాలో.. అప్పుడు వారికి అవకాశాలు ఇచ్చి వారి సేవలు తీసుకొంటుందని పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ సామాజిక న్యాయం కోసం పాదయాత్ర చేయడమేకాదు తెలంగాణలో కులగణన చేసి దేశంలో కులగణన జరపడానికి మార్గదర్శిగా నిలిచారని, అన్ని సామాజికవర్గాల రాజకీయ అభ్యున్నతి కోసం మన నాయకుడు పాటు పడుతున్నారని అన్నారు.

గురువారం 33 జిల్లాల నుంచి భారీగా తరలివచ్చిన మున్నూరు కాపు సంఘం నాయకులు మున్నూరకాపు సామాజికవర్గానికి చెందిన ఆదిశ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గాంధీభవన్ వచ్చిన నాయకులతో ఆయన సమావేశయ్యారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మంచి భవిష్యత్ ఉందని అధినాయకత్వం సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకొంటుందని మహేష్‌కుమార్ మున్నూరు కాపులను సముదాయించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జీ మీనాక్షినటరాజన్‌కు, ఎఐసిసి చీఫ్ మల్లి కార్జునఖర్గే దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తానని హామిచ్చారు.

# సెరికల్చర్‌పై గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో అందని కేంద్ర నిధులు

### నియామకాలతో పట్టుపురుగుల సాగు బలోపేతం

### రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** సెరికల్చర్‌పై గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సెంట్రల్ ప్రభుత్వం నుంచి నిధులు పొందలేక పోయామని రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు పెంచడానికి ఎంతగానో తోడ్పాటు నిచ్చే ఈ సాగును ప్రోత్సహిస్తామని రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. గురువారం బిఆర్కే భవన్‌లోని రైతు కమిషన్ కార్యాలయంలో చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు భవానీరెడ్డి, గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్ తో సెరికల్చర్ డిపార్ట్‌మెంట్ అధికారులు సమావేశమయ్యారు. సెరికల్చర్ డిపార్టు మెంట్‌లో త్వరగా నియమాకాలు చేపట్టేందుకు ప్రభుత్వంకు సూచిస్తామని ఆయన వివరించారు. గత పదేండ్ల కాలంలో సెరికల్చర్ డిపార్ట్ మెంట్ నిరక్ష్యానికి గురైందని, నియామకాలు చేపట్టకపోవడం, నిధులు కేటాయించక పోవడంతో సెరికల్చర్ విభాగం నిర్వీర్య పరిస్థితికి వచ్చిందని అధికారులు కమి షన్ దృష్టికి తీసుకొచ్చారు. ఇక గత ప్రభుత్వంలో హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో సెరికల్చర్‌ను కలపడం వల్ల సెరికల్చర్ మనుగడకే ప్రమాదంగా మారిందని వివరించారు. జిల్లా స్థాయిలో కూడా అధికారుల కొరత తీవ్రంగా ఉందన్నారు. రాష్ట్రంలో పట్టుపురుగుల సాగులో మంచి లాభాలున్నా.. పట్టించుకోలేదని, పట్టు పరుగుల సాగుతో రైతులు లాభపడే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని కమిషన్ చైర్మన్, సభ్యులకు సెరికల్చర్ అధికార యంత్రాంగం వివరించింది. ముఖ్యంగా సెరికల్చర్ డిపార్ట్ మెంట్‌లో గత కొన్నేళ్లుగా నియామకాలు చేపట్ట లేదని, రాష్ట్రవ్యాప్తంగా సెరికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగుల సంఖ్య 60 మందే వున్నారని తెలి పారు. సెంట్రల్ సిల్క్ బోర్డు ద్వారా పట్టు పురుగుల సాగుకు నిధులు కూడా తీసుకోవచ్చని, తెలంగాణలో సిల్క్ దుస్తువుల డిమాండ్ ఉందని తెలిపారు. సెరికల్చర్ అధికారులు తెలిపిన వివరాలను విన్న రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు గోపాల్ రెడ్డి, భవానీ రెడ్డి, గడుగు గంగాధర్.. సెరికల్చర్ డిపార్మెంట్ లో పేరుకుపోయిన సమస్యలు, అభివృద్ధి చేయడానికి సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి హామీ ఇచ్చారు.



అభివాదం చేస్తున్న రాజారాంయాదవ్, మేకల రాములుయాదవ్, తదితరులు

# యాదవ, కురుమలకు మంత్రి పదవి ఇవ్వాలి

### లేకుంటే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడిస్తాం

### యాదవ కురుమ సంఘాల జెఎసి

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** యాదవకురుమలకు మంత్రి పదవి కేటాయించకపోతే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు డి. రాజారాం యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం మధ్యాహ్నం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో యాదవకురుమ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించిన యాదవుకురుమలకు కాంగ్రెస్ పార్టీ మొండి చేయి చూపించిందని ఆరోపించారు. ప్రభుత్వ పదవులను పక్కన పెడితే కనీసం నామినేటెడ్ పదవుల్లోనూ యాదవ కురుమలకు స్థానం కల్పించకుండా యాదవ కురుమలను అవమానించారని మండిపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలుకొని ఇప్పటివరకు యాదవ కురుమలు మంత్రిగా లేని క్యాబినెట్ లేదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మరోవైపు యాదవకురుమలకు మంత్రి పదవి కేటాయించాలని యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ పెద్దలు దిగి రాకపోతే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. ఈనెల 27న ఇందిరాపార్కు దగ్గర నిర్వహిస్తున్న యాదవకురుమల ఆత్మగౌరవ సభకు జెండాలు, అజెండాలు పక్కనపెట్టి సంఘాలకు అతీతంగా హైదరాబాద్ కు యాదవ కురుమలు పెద్ద ఎత్తున తరలిరావాలని రాములు యాదవ్ విజ్ఞప్తి చేశారు. యాదవులు పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వైఖరిని మార్చుకోవాలని యాదవులను ఆదరిస్తే కాంగ్రెస్ పార్టీని అక్కున చేర్చుకుంటారని అన్నారు.

# ఆటో మీటర్‌చార్జీలు పెంచడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తా

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** ఆటో మీటర్‌చార్జీలు, రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డుతోపాటు ఇతర పెండింగ్ లోఉన్న ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు తెలిపారు. జీహెచ్‌ఎంసీ, ఓఆర్‌ఆర్ పరిధిలో కొత్తగా ఆటోరిక్షా పర్మిట్లు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రభుత్వ జిఓ జారీ చేసేందుకు కృషి చేసిన కూనంనేని సాంబశివ రావుకు తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ నేతలు గురువారం సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్ల సంఘాల జేఏసీ నేతలు సిహెచ్ జంగయ్య, ఎండి ఒమర్ ఖాన్, ఎస్కె లతీఫ్, ఎం శ్రీనివాస్ (ఎఐటియుసి), వి ప్రవీణ్, లింగం (టియుసిఐ), వి మారయ్య, మహేష్ (బిఆర్‌టియు,) పి శ్రీకాంత్, అజయ్‌బాబు (సిఐటియు), పి యాదగిరి (టీఎస్టీయూసీ) పాల్గొన్నారు. జేఏసీ కన్వీనర్ బి వెంకటేశం ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, ఆటో మీటర్‌చార్జీలు పెంచడం, ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ రూ.12.000 ఆర్థిక సహాయం, ఆటో రవాణా రంగ సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఓలా, ఊబర్, రాపిడోల నుండి డ్రైవర్లను రక్షించడానికి ప్రభుత్వమే ఒక యాప్‌ను రూపొందించడం వంటివి తక్షణమే పరిష్కరించడానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రితో చర్చించి పరిష్కారానికి కృషి చేయాలనీ విజ్ఞప్తి చేశారు.

**అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై కూనంనేని తీవ్ర దిగ్భ్రాంతి**

గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం పట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారికి ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబసభ్యులకు సానుభూతిని తెలియజేశారు. విమానం పడిన భవనంలో నివసిస్తున్న మెడికల్ విద్యార్థు సైతం చనిపోవడం తీవ్రంగా కలచి వేసిందన్నారు. . చనిపోయిన ప్రయాణికులకు, విద్యార్థులకు, సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కూనంనేని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఇప్పటికైనా దేశ పౌర విమానయాన శాఖ కట్టుదిట్టమైన నిర్వహణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# పంచాయతీ ట్రాక్టర్లకు సైతం డీజిల్ లేని దుస్థితి

### పంచాయతీలకు 16 నెలలుగా నిధులు అందడం లేదు: హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జూన్ 12:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గ్రామ పంచాయతీలకు గత 16 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు విడుదల కావడం లేదని హరీశ్ రావు విమర్శించారు. ఈ మేరకు గురువారం ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. నిధుల కొరత కారణంగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్లను నడిపేందుకు కూడా డీజిల్ లేని దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో పంచాయతీ కార్యదర్శులు ట్రాక్టర్ల తాళాలను ఉన్నతాధికారులకు అప్పగించేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం మారితే మార్పు వస్తుందని కాంగ్రెస్ పార్టీ చెప్పిందని, అయితే ఇప్పుడు గ్రామాల్లో కనిపిస్తున్న ఈ దుస్థితేనా ఆ మార్పు? అని హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ప్రశ్నించారు.

'ఇది మార్పు కాదు, ఏమార్పు' అంటూ ఆయన తన పోస్టులో ఎద్దేవా చేశారు. గ్రామ స్వరాజ్యానికి నిధుల కేటాయింపులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పంచాయతీలకు క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో మాత్రం గ్రామాలకు నిధుల కటకట ఏర్పడిందని హరీశ్ రావు ఆరోపించారు. ఈ నిధుల కొరత వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా కుంటుపడ్డాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కర్షకుల ప్రయోజనార్థం కొత్త వ్యూహాలు అమలు చేయాలి



వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, పాత్రికేయుడు పాశం యాదగిరి, మాజీ ఐఎఎస్ వి. నాగిరెడ్డి, పూర్వ ఉపకులపతి రఘువర్ధన్‌రెడ్డి తదితరులు

### వ్యవసాయ విశ్వవిద్యాలయం 61వ వ్యవస్థాపక దినోత్సవంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

**హైదరాబాద్ అత్తాపూర్) జూన్ 12, ప్రభాతవార్త :** వ్యవసాయ విశ్వవిద్యాలయం 61వ వ్యవస్థాపక దినోత్సవం గురువారం రాజేంద్రనగర్‌లోని విశ్వ విద్యా లయం ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతి థిగా హాజరైన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం 'అద్భుతమైన వార సత్వం, భవిష్యత్తు సవాళ్లు'పై ఆయన ప్రసంగించారు. స్వాతంత్రం వచ్చాక దేశ ఆహార అవసరాలు తీర్చే ఉద్దేశంతో అన్ని రాష్ట్రాల్లోనూ వ్యవసాయ విశ్వవిద్యా లయాలు ఏర్పడ్డాయని, అందులో భాగంగానే హైదరాబాద్‌లోనూ 1964లో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటైందారు. ఆ విశ్వవిద్యాలయం రూపొం దించిన ఎన్నో వంగడాలు దేశ వ్యాప్తంగా ఆదరణ పొందాయన్నారు. దేశంలో అమలుచేసిన భూసంస్కరణలు, హరిత విప్లవాలు సత్ఫలితాలు ఇచ్చినప్పటికీ కొన్ని అసమానతలకు కారణం అయ్యాయని కోదండరాం వివరించారు. ప్రత్యేక తెలంగాణ సహకార మైనందున సన్న, చిన్నకారు రైతాంగ సమస్యలపై ప్రత్యేకదృష్టి పెట్టా లని ఆయన విశ్వవిద్యాలయానికి సూచించారు. సన్న, చిన్నకారు రైతాంగానికి ప్రయోజనకరమైన నూతన వ్యూహాల్ని అనుసరించాలని కోదండరాం సూచించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ మధ్య నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని కోదండరాం అభినందించారు. వాతావరణ మార్పుల వల్ల వ్యవసాయం తీవ్రమైన మార్పు లకు లోను కానుందని ప్రముఖ పాత్రికేయుడు పాశం యాదగిరి అన్నారు. నేడు నకిలీ విత్తనాలు, ఎరువులతో రైతులు కుదేలవుతున్నారని, భూసారం క్షీణిస్తుందన్నారు. విశ్వవిద్యాలయం తెలంగాణ సాంప్రదాయ పంటలు, చిరుధాన్యాలపై పరిశోధనలు చేసి రైతాంగానికి ఉపయోగపడాలని పాశం యాదగిరి సూచించారు. రైతు, వ్యవసాయం సుభిక్షంగా ఉండాలంటే వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ విశ్వవిద్యాలయాలు సమన్వయంతో పనిచేయాలని మాజీ ఐఎఎస్ వి. నాగిరెడ్డి అన్నారు. తెలంగాణ పరిస్థితుల నేపథ్యంలో సమర్థ నీటి యాజమాన్యం అత్యవసరం అని విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి డాక్టర్ రఘువర్ధన్ రెడ్డి అన్నారు. దేశంలో ఏర్పాటైన రెండవ వ్యవసాయ విశ్వవిద్యాలయ 61వ వ్యవస్థాపక దినోత్సవం తన హయాంలో నిర్వహించడం తనకు చాలా సంతోషాన్నిస్తుందని పిజెటిఎయూ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు. తాను ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వ్యవస్థల్ని పునర్ వ్యవస్థీకరిస్తూ కొత్త విభాగాల్ని ఏర్పాటు చేశానన్నారు. ఈ సందర్భంగా 60 యేళ్ల విశ్వవిద్యాలయం ప్రస్థానానికి సంబంధించిన ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అలాగే ఒక విడియోను ప్రదర్శించారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మనందరి బాధ్యత

### పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి ఒక్కరి నైతిక బాధ్యతగా భావించాలని టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచబాల కార్మిక దినోత్సవం స్ఫూర్తితో బాల బంగరు భవిష్యత్‌కు పునరంకితం కావాలని ఆయన కోరారు. బాల కార్మిక వ్యవస్థను శాశ్వతంగా అంతం చేయాలంటే చట్టాలతో పాటు సామాజిక చైతన్యం అవసరమని అన్నారు. విద్యాసంస్థల పనివేళలలో 18ఏళ్ళ వరకు ప్రతి బాలబాలికలు,యుక్తవయస్సు పిల్లలు బడిలో,కాలేజిలో విద్యాభ్యాసం కోసం ఉండాలని పనిలో ఉండకూడదని ఆయన అన్నారు. బాలల భవిష్యత్ కాపాడడం మన అందరి సామాజిక బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. బడీడుపిల్లలతో ఎవరు కూడా కూలీ పనులు చేయించకూడదని ఆయన కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రపుల్ రామ్‌రెడ్డి

# 'గద్దర్ ఫిలిం అవార్డులను ఆంధ్ర సినిమాలకు ఇవ్వొద్దు'

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 12, ప్రభాతవార్త:** ప్రజాగాయకుడు గద్దర్ పేరిట ఇచ్చే గద్దర్ ఫిలిం అవార్డులను ఆంధ్ర సినిమాలకు ఇవ్వరాదని తెలంగాణ సినిమా వేదిక (టిసివి) డిమాండ్ చేసింది. ఈ మేరకు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశామని, కోర్టుకు శుక్రవారం తమ వాదనలను వినిపించ బోతున్నామని, కోర్టు ద్వారా తెలంగాణ సినిమాకు న్యాయం జరుగుతుందనే తాము భావిస్తున్నామని వేదిక ప్రతినిధులు అశాభావం వ్యక్తం చేశారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేదిక గౌరవ అధ్యక్షుడు తుమ్మల ప్రపుల్‌రాంరెడ్డి, కన్వీనర్ లారా, కో-కన్వీనర్ మోహన్‌బైరాగి మాట్లాడుతూ తెలంగాణ వచ్చి 12 సంవత్సరాలు అవుతున్నా, సినిమా రంగంలో ఆంధ్ర సినీపెద్దల ఆధిపత్యం ఇంకా కొన సాగుతున్నదని, ఎపి సిఎం చంద్రబాబునాయుడు, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ఏకమై తెలంగాణ సినిమా రంగానికి అన్యాయం చేస్తున్నారని ఆరోపిం చారు. తెలంగాణ సినిమా రంగంలో పనిచేస్తున్న వారితో జ్యూరీ కమిటీ నిర్వహించి అవార్డులు ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కెటిఆర్, కౌశిక్‌రెడ్డిపై సైబర్ పోలీసులకు కాంగ్రెస్ ఫిర్యాదు

### సిఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే గుణపాఠం తప్పదు

### సిఎల్పీ కార్యాలయంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశా రని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం సిఎల్పి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీ సెక్రటరీకి కూడా కెటిఆర్,కౌశిక్‌రెడ్డిలపై ఫిర్యాదు చేస్తామని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కెటిఆర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తే,ప్రజలే ఆయనకు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కెటిఆర్ సిఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని సామాజిక మాధ్యమాల్లో కౌశిక్‌రెడ్డి అనుచిత పోస్టులు పెట్టారని ఫిర్యాదు చేశామని వివరించారు. ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేలా వీరిద్దరి చర్యలు ఉన్నాయని ఆయన అభ్యంతరం తెలిపారు. రాజకీయాల్లో సున్నితంగా ఉండే వాతవార్ణం దెబ్బతీసేందుకు కెటిఆర్‌కు ఉబలాటం ఎక్కువగా ఉందని ఆరోపించారు. కెటిఆర్ చేసిన తప్పులకు జైలు కు వెళ్ళే రోజు వస్తుందని జోస్యం చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం, బిఆర్ఎస్ ప్రభుత్వం లెక్కా కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం లేదని ఆయన అన్నారు. జరిగిన తప్పులపై చట్టపరంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కెటిఆర్ గత ప్రభుత్వ అసెంబ్లీలో సంస్కారం గురించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ను తిట్టొద్దని నీతులు చెప్పాడని గతంను గుర్తుచేసుకున్నారు.మరి ఇవాళ నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై నువ్వు మాట్లాడుతున్నా భాష ఎలాంటిదో ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు.ఆనాడు నీతులు చెప్పిన కేటీఆర్ ఇప్పుడు, రాష్ట్ర ముఖ్యమంత్రిని పట్టుకుని తిడుతున్న మాటలకు సమాధానం చెప్పాలి. తెలంగాణను దోచుకున్న దోపిడిదొంగల కుటుంబం, కల్వకుంట్ల కుటుంబ అని ఆయన అభివర్ణించారు. రేవంత్ రెడ్డి రైతు బిడ్డ, ప్రజల పక్షాన ప్రతిపక్ష నేతగా పోరాటం చేసి ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. కెటిఆర్ నువ్వు ఇలాగే మాట్లాడితే నిన్ను రోడ్లమీద బట్టలు ఊడదీసి కొడతారని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.కెటిఆర్ చూసుకుని సోషల్ మీడియాలో రెచ్చిపోతున్న కొందరు బిఆర్ఎస్ నేతలకు తగిన గుణపాఠం చెప్తాం అని హెచ్చరించారు.నువ్వు చేసిన తప్పులను, తప్పుడు టీడీఆర్ లను బయటపెట్టి నీ అవినీతి, చీకటి పనులను బట్టబయలు చేస్తాం అని హెచ్చరించారు.తెలంగాణ కోసం కెసిఆర్ చేసింది ఏమి లేదు, ప్రజా పోరాటం తోనే తెలంగాణ వచ్చింది.తెలంగాణ అమరవీరులను అవమానించిన చరిత్ర కెసిఆర్‌ది.కెటిఆర్ భేషరతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి క్షమాపణలు చెప్పాలి.కౌశిక్ రెడ్డి లాంటి నేతలు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలే బట్టలు ఊడదీసి కొడతారు.చట్టానికి ఎవరూ అతీతులు కారు, ఎవరైనా కమిషన్ ముందు హాజరు కావాల్సిందే అని ఆయన అన్నారు.

# కెసిఆర్ కుటుంబాన్ని చూసి ఘోషిస్తున్న అమరవీరుల ఆత్మలు

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 12,ప్రభాతవార్త:** కెసిఆర్ కుటుంబాన్ని చూసి అమర వీరుల ఆత్మలు ఘోషిస్తున్నాయని,అక్రమంగా సంపాదించిన అవినీతి డబ్బు బలుపుతో కెటిఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విమర్శించారు. గురువారం సిఎల్పి కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ కెటిఆర్ సాఫ్ట్ వేర్ సంస్కారం ఇదేనా? నీ అయ్య నేర్పిన సంస్కారం ఇదేనా?! అని నిలదీశారు. కెటిఆర్ నీ అయ్య ఏమైనా స్వాతంత్ర్య సమరయోధుడా? కల్వకుంట్ల కుటుంబం కంటే స్టువర్ట్ పురం దొంగలు నయం అని తీవ్ర పదజాలంతో విమర్శలు చేశారు. కెటిఆర్‌ను తిట్టాలంటే మాకు సంస్కారం అడ్డు వస్తోందని అన్నారు. ఏ శాఖను వదిలిపెట్టకుండా కల్వకుంట్ల కుటుంబం అడ్డదిడ్డంగా దోచుకుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిమయమని ఆరోపణలు చేసిన ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ సిగ్గులేకుండా కేసీఆర్ వెంట తిరుగుతున్నాడని దుయ్యబట్టారు .వరంగల్ లో కబ్జా చేసి బిఆర్ఎస్ ఆఫీసు కట్టుకున్నారని ఆరోపించారు. నా పైన బిఆర్ఎస్ ప్రభుత్వం 36 కేసులు పెట్టి వేధించిందని అయన గుర్తుచేసుకున్నారు. ఇన్ని అక్రమాలు చేసిన కల్వకుంట్ల కుటుంబం ఇంకా జైలుకు వెళ్లడం లేదనే బాధ మాకుందని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కక్ష సాధింపు చర్యలు వద్దు ఓపిక గా ఉండాలని మా సిఎం రేవంత్ రెడ్డి అంటున్నారని ఆయన తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి మంచితనం వల్లనే కల్వకుంట్ల కుటుంబం ఇప్పటి వరకు జైలుకు వెళ్లలేదని ఆయన అన్నారు. ఏనాటికైనా కల్వకుంట్ల కుటుంబం ఊచలు లెక్క పెట్టాల్సిందే..ఆంధ్ర ప్రదేశ్ లో ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం జైళ్లకు పంపిస్తున్నారు.గుర్తు పెట్టుకోండి తిన్నది కక్కించడానికే కెసిఆర్ ను కాళేశ్వరం కమిషన్ విచారణకు పిలిచింది. తప్పు చేసిన వారు కమిషన్ ముందుకు వెళ్లాల్సిందే అని ఆయన అన్నారు.కౌశిక్‌రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని గుడ్డలు వూడగొట్టి కొడుతామని హెచ్చరించారు.




# చేనేత వస్త్రకళ అద్భుతం

### పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలకు

### ప్రపంచ స్థాయిలో గుర్తింపు

### ప్రింటింగ్ డూప్లికేట్ వస్త్రాల నిషేధానికి

### కృషి చేస్తా : గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**భూదాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతి గాలించిన భూదాన్ పోచంపల్లి మండలానికి రావడం ఎంతో సంతోషంగా ఉందని అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పేర్కొన్నారు, గురువారం మున్సిపల్ కేంద్రంలో చేనేత కార్మికులు భారత భాస్కర్, భారత మధు, పొట్టబత్తి ని శేఖర్ నివాస గృహల్లోకి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు, డిసిపి అక్షాంశ్ యాదవ్ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ని ఆహ్వానించడం జరిగింది, అనంతరం వారు చేనేత కార్మికుల యొక్క పనితీరు మగ్గంపై నేసే నేసే విధానాన్ని చూసి మంత్రముగ్ధులైనారు అనంతరం చేనేత కార్మికులతో మాట్లాడుతూ వారి యొక్క జీవన విధానం ఆర్థిక స్థితిగతులు ఒక చీర నేస్తే ఎంత కూలి వస్తుందని ఒక చీర పై ఎంతమంది ఆధారపడి పని చేస్తే చీర తయారవుతుందని ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు, అనంతరం నేత కార్మికుల కుటుంబ సభ్యులతో ఫోటోలు దిగి వారిని సంతోషపరిచారు, అనంతరం టూరిజం పార్క్ ను సందర్శించి చేనేత వస్త్ర చరిత్ర వీడియో రూపంలో తిలకించిన చేనేత కార్మికులు ఏర్పాటు చేసిన స్టాల్స్ వద్ద పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలను తిలకించడం జరిగింది అనంతరం వస్త్ర వ్యాపారులతో వారు మాట్లాడుతూ.... చేనేత వస్త్రాలను ప్రపంచ స్థాయిలో గుర్తింపు వు తీసుకురావాలని దానికి తగ్గ ప్రయత్నం చేసి ఆర్థికంగా బలపడాలని అన్నారు, టూరిజం హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో చేనేత కార్మికులు గుర్రం హేమలత, మెరుగు శశికళ, మంత్రి విఠల్, భారత గగన, తడక రమేష్, పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం అంజయ్య చేనేత కార్మిక యొక్క సమస్యలు సూరత్ లో తయారవుతున్న ప్రింటింగ్ చీరలు డూప్లికేట్ వస్త్రాల వల్ల చేనేత కార్మికులకు ఎంతో గాను నష్టపోతున్నారని చేనేత కార్మికులకు చేనేత ఆరోగ్య భీమా 10 సంవత్సరాల నుండి నిలిపివేశారని మళ్లీ చేనేత కార్మికులకు కోసం ఆరోగ్య భీమా ప్రారంభించాలని జియో టాగ్ ఉన్న నేత కార్మిక ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని ఈ యొక్క జియో టాగ్ మగ్గం నేసే ప్రతి ఒక్కరికి ఇవ్వాలని చేనేత కార్మికులు గవర్నర్ కి వివరించడం జరిగింది.

అనంతరం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ... ప్రపంచ స్థాయిలో పోచంపల్లి వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు ఉన్నదని గతంలో నేను వివిధ రాష్ట్రాల్లో చేనేత వస్త్రాలను ధరించడం చూశానని తెలంగాణ రాష్ట్రంలో పథకాలు అద్భుతంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం జీవిత మృతి చెందిన నేత కార్మికులకు నేతన్న బీమా లబ్ధిదారులైన గర్దాసు ఉపేందర్, వల్ల కీర్తి భాగ్యలక్ష్మి, వనం యాదగిరి కుటుంబ సభ్యులకు ఐదు లక్షల చొప్పున చెక్కులు పంపిణీ చేయడం జరిగింది, నేతన్న పొదుపు లబ్ధిదారులైన కూరపాటి నిర్మల, పొట్టబత్తిని సుగుణ, దోర్నాల ధనంజయకు గవర్నర్ చెక్కులను అందజేశారు.

# పిడుగుపాటుకు ఆరుగురు వ్యవసాయ కార్మికుల మృతి

### రాష్ట్రంలో భారీగా కురుస్తున్న వర్షాలు.. లోతట్టు ప్రాంతాలు జలమయం

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** బంగాళా ఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలంగాణలో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్‌తో పాటు, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గురువారం తెల్లవారు జాము నుండి వర్షాలు కురుస్తున్నాయి. పిడుగుపాటు కారణంగా ఆదిలాబాద్ జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో ఆరుగురు వ్యవసాయ కార్మికులు ప్రణాలు కోల్పోయారు. ఈ జిల్లాలోని గాదిగూడ మండలం పిప్పిరిలో నలుగురు మృతి చెందారు. పొలాల్లో పనులు చేసుకుంటున్న సమయం ఒక్కసారిగా వర్షం పడటంతో చెట్లకిందకి చేరారు. ఈ క్రమంలో చెట్టుపై పిడుగు పడడంతో ముగ్గురు మహిళలు, ఓ వ్యక్తి అక్కడికక్కడే చనిపోయారు. అలాగే ఇదే జిల్లాలోని బేల మండలంలో వ్యవసాయ పనులకు వెళ్లిన మహిళలు వర్షంలో పనిచేస్తుండగా ఒక్కసారిగా పిడుగులు పడడంతో ఇద్దరు మృతి చెందారు. ఇక రాష్ట్రంలోని సిద్దిపేట్, కామారెడ్డి, నిజామాబాద్, మంచిర్యాల, మహబూబ్‌నగర్, హైదరాబాద్ తదితర జిల్లాల్లో కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పాఠశాలలు పున:ప్రారంభం కావడంతో విద్యార్థులు సైతం తీవ్ర ఇక్కట్లు పడ్డారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని శంకర్‌పల్లిలో వర్షపు నీటితో బస్టాండ్‌లో వర్షపు నీరు నిలవడంతో ఇవాళ ఉదయం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొల్లాపూర్ డివిజన్లో రాత్రి భారీ వర్షం కురిసింది. 164.6 ఎంఎం వర్ష పాతం నమోదు అయింది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో భారీ వర్షం కురిసింది. శేరిలింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద భారీగా వరద నీరు చేరడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంతంలో కేవలం గంట సేపట్లో 114.8 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. భారీ వర్షం నేపథ్యంలో మజీద్ బండ, డోయెన్స్ కాలనీ ప్రాంతాల నుండి గచ్చిబౌలి, కొండాపూర్ వైపు వెళ్లే దారులు నీట మునిగాయి. ఆ ప్రాంతాల గుండా వెళ్లేవారు మరోదారిలో వెళ్లాలని సైబరాబాద్ పోలీసులు ప్రయాణికులకు సూచించారు. హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. సరూర్‌నగర్, చైతన్యపురి, కొత్తపేట, దిల్‌సుఖ్‌నగర్, మూసారాంబాగ్, చాదర్‌ఘాట్, మలక్‌పేట్, సంతోష్‌నగర్, సైదాబాద్, కర్మన్‌ఘాట్, చంపాపేట ప్రాంతాల్లో ఈ ఉదయం వర్షం కురిసింది. దీంతో ఉదయం పూట బయటకు వెళ్లిన వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. అలాగే పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో విద్యార్థులు ఇక్కట్లకు గురయ్యారు. రోడ్లపై నీరు ప్రవహించడంతో చెరువులను తలపించాయి. ఇప్పటికే జీహెచ్‌ఎంసీ అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. రాష్ట్రంలో అత్యధికంగా సిద్దిపేట్ జిల్లా దూలమెట్ట, కామారెడ్డి జిల్లా బికనూర్ ప్రాంతాల్లో 51.5 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డయింది. నిజామాబాద్ జిల్లా మదనపల్లెలో 25.3 మిల్లీ మీటర్లు, మంచిర్యాల జిల్లా లింగాపూర్, నిజామబాద్ జిల్లా చందూర్‌లో 24.8 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డయింది.

**పిడుగుపడి ఆరుగురు మృతి.. దిగ్భ్రాంతి వ్యక్తం వ్యకం చేసిన మంత్రి సీతక్క**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటుకు ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం పట్ల జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఘటన జరిగిన వెంటనే సంబంధిత కలెక్టర్లతో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా నిలుస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలని మంత్రి సూచించారు



# లండన్‌లో స్థిరపడాలన్న కల కలగానే మిగిలిపోయింది

### డాక్టర్ కుటుంబాన్ని చిదిమేసిన బోయింగ్ ప్రమాదం

**జైపూర్, జూన్ 12:** అహ్మదాబాద్‌లో కుప్పకూలిపోయిన బోయింగ్‌డ్రీమ్‌లైనర్ విమానంలో రాజస్థాన్‌కు చెందిన ఒక వైద్యునికుటుంబం మొత్తం ప్రాణాలు వదిలింది. రాజస్థాన్‌కు చెందిన 11 మంది చనిపోయారని భావిస్తున్న ఈ విమానంలోనే ఐదుగురు బాన్సా వారాకు చెందినవారు. నలుగురు ఉదయ్‌పూర్, ఒక మహిళ బాలోత్రానుంచి మరొకరు బికనీర్‌లోని శ్రీదుంగార్‌ఘర్‌నుంచి వచ్చారు. విషాదం ఏమిటంటే మృతులు ఐదుగురు కూడా చిన్నపిల్లలే. ఈ మొత్తం కుటుంబం బాన్స్‌వారానుంచి వచ్చారు. డా.ప్రతీక్‌జోషి, డా.కామినీజోషి వీరిద్దరూ కూడా ఉదయ్‌పూర్ మెడికల్‌కళాశాలలో పనిచేస్తున్నారు. వారు తమ ముగ్గురుపిల్లలతో లండన్‌కు పయనం అయ్యారు. వారిని దురదృష్టం వెంటాడింది. బోయింగ్ విమానాలోనే ఆకుటుంబం మొత్తం అసువులు బాసింది. వీరిలో డాక్టర్‌ప్రతీక్ 2016లోనే లండన్‌కువెళ్లారు. డా.కామిని కూడా కళాశాలకు రాజీనామాచేసి లండన్‌లోనే తన భర్తతో స్థిరపడాలని భావించారు. వారి ముగ్గురు చిన్నారులు ఇద్దరు బాలురు, నకుల్, ప్రద్యుత్‌లతో వారి కుమార్తెను తీసుకునిబయలుదేరారు. వారి కుటుంబాలతోపాటు డా.కామిని వైద్యకళాశాల సహచరులను కూడా ఈ ప్రమాదం విషాదంలోముంచేసింది.

# రాష్ట్రంలో మాదకద్రవ్యాలను అంతమొందించాలి

### ఆయా శాఖల పరస్పర సమన్వయంతోనే సాధ్యం

### డిజిపి జితేందర్ వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న డిజిపి జితేందర్

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** డ్రగ్స్ నివారించేందుకు వివిధ రాష్ట్రాల్లో అనుసరిస్తున్న ఏజెన్సీలు, యాంటీ నార్కోటిక్ టీమ్స్ నడుమ సమన్వయ సహకారాలు, నిఘాతో సాధ్యమవుతుందని రుజువు చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు గురువారం 'మాదకద్రవ్యాల అక్రమరవాణాను ఎదుర్కోవడంపై హైదరాబాద్ బంజారాహిల్స్ లో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో డ్రగ్ లా ఎన్‌ఫోర్స్ మెంట్ ఏజెన్సీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్, గోవా, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహా రాష్ట్రాలతో సహ కేంద్ర, రాష్ట్రాధికారులు, ఏజన్సీ ప్రతినిధులు హాజరయ్యారు. డ్రగ్స్ నివారణపై వ్యూహాలు, ప్రణాళికలపై డీజీపీ జితేందర్ వివరించారు. మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా విచ్చలవిడిగా సాగుతుండడంతో ప్రాం తీయ పరిస్థితులపై దృష్టిసారించాలన్నారు.

అదేవిధంగా రాష్ట్ర సరిహద్దులను నిఘాను మరింతగా పెంచడంతో పాటు మన ఏజన్సీల సమన్వయాన్ని మెరుగుపర్చాలని పేర్కొన్నారు. అక్రమ రవాణా మార్గాలు, హాట్‌స్పాట్ ప్రాంతాల మ్యాపింగ్, మాదకద్రవ్య అక్రమ రవాణాదారులు, నేరస్థులు, పరారీలో ఉన్న నింది తులతో పాటు తదితర సమాచారాలను తెలుసు కోవాలని ఆయన సూచిం చారు. ముఖ్యంగా నిఘా భాగస్వామ్యంతో టెక్నా లజీని అందిపుచ్చుకోవాలని వివరించారు. మాదకద్రవ్యాల చట్ట అమలులో స్పష్టమైన పురోగతి, అంతర్‌రాష్ట్ర నెట్‌వర్క్‌లను నిర్వీర్యం చేయడంతో నేరస్తుల విచారణలకు దోహద పడుతాయని వెల్లడించారు. రాష్ట్రాల మధ్య కార్యాచరణ ఐక్యత, పరస్పర సహకారం కొనసాగించాలి.

డ్రగ్స్ నివారణకు అధికారులు సైతం నిరంతరం పాలుపంచుకోవాలని అన్నారు. నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్‌శాండిల్య, డీఐజీ అభిషేక్ మహంతితో పాటు ఆయా రాష్ట్రాల ఐపీఎస్‌లు వర్షశర్మ, విమలాధిత్య, శారదరౌత్, నాగేష్‌బాబు, మైలవగనం, శివకుమార్ తదితదరులు ఉన్నారు.

# సిఎం రేవంత్ సిపిఆర్వోగా గుర్రం మల్సూర్ నియామకం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జూన్ 12:** రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సీపీఆర్వో(చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్)గా గుర్రం మల్సూర్‌ను నియమిం చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. కాంట్రాక్ట్ బేసిస్‌లో మల్సూర్‌ను నియమించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మల్సూర్‌ను ఇండస్ట్రియల్ కమిషనర్‌గా నియమించింది. మే 31 వరకు ఇండస్ట్రియల్ కమిషనర్‌గా పని చేసిన ఆయన ఆ తర్వాత రిటైర్‌మెంట్ అయ్యారు. అంతకు ముందు బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఆయన మినరల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా పనిచేశారు. గ్రూప్1 కేడర్‌కు చెందిన ఆయన ఇప్పుడు కాంట్రాక్ట్ పద్ధతిలో సిపీఆర్వోగా నియమితులయ్యారు. కాగా ఇప్పటి వరకు సీపీఆర్వోగా కొనసాగిన అయోధ్యరెడ్డిని సమాచార శాఖ కమిషనర్‌గా ఎంపికైన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా, మల్సూర్ నియామకంతో పాటు ముగ్గురు నాన్ కేడర్ అధికారులకు బదిలీ లేదా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సిడిఎంఎ అదనపు డైరెక్టర్‌గా ఉన్న జె.శంకరయ్యను టిజి ఆయిల్‌ఫెడ్‌గా బదిలీ అయ్యారు. ఆయుష్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ పి.శ్రీకాంత్‌బాబు అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు. టిజిఐఐసి ఎక్జిక్యూటీవ్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు.

# ఇంగ్లండ్‌తో మహిళల వన్డే, టి20

### భారత్ స్క్వాడ్‌ను ప్రకటించిన మహిళా సెలక్షన్ కమిటీ




**న్యూఢిల్లీ, జూన్ 12 :** భారత మహిళల క్రికెట్ జట్టు త్వరలోనే వన్డే, టీ20ల సిరీస్‌ల కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. రెండు ఫార్మట్ల సిరీస్‌లో విజయమే లక్ష్యంగా పెట్టుకుంది హర్మన్‌ప్రీత్ కౌర్ సేన. హర్మన్‌ప్రీత్ సారథ్యంలోని టీమిండియా ఇంగ్లండ్ జట్టుతో 5 టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది. ఈ నేపథ్యంలో గురువారం మహిళా సెలెక్షన్ కమిటీ పటిష్టమైన స్క్వాడ్‌ను ఎంపిక చేసింది. గాయపడిన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ షుచీ ఉపాధ్యాయ్ స్థానాన్ని రాధా యాదవ్ భర్తీ చేయనుందని తెలిపారు సెలెక్టర్లు.

స్పిన్ ఆల్‌రౌండర్, మ్యాచ్ విన్నర్ అయిన రాధ చేరికతో స్క్వాడ్ మరింత బలోపేతంగా మారింది. ఈ విషయాన్ని గురువారం బీసీసీఐ వెల్లడించింది. స్పిన్నర్ షుచీ గాయంతో ఇంగ్లండ్ పర్యటనకు దూరమైంది. నేషనల్ క్రికెట్ అకాడమీలో బీసీసీఐ నిర్వహించిన ప్రీ క్యాంప్‌లో ఆమె షిన్ బోన్ గాయంతో బాధపడింది. దాంతో ఆమె స్థానంలో రాధా యాదవ్‌ను మహిళా సెలెక్షన్ కమిటీ ఎంపిక చేసింది. వన్డే స్క్వాడ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన(వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్(వికెట్ కీపర్), యస్తికా భాటియా(వికెట్ కీపర్), తేజల్ హసబ్నిస్, దీప్తి శర్మ, స్నేహ్ రానా, శ్రీ చరణి, అమన్‌జోత్ కౌర్, అరుంధతీ రెడ్డి, క్రాంతి గౌడ్, సయాలీ సత్ఘరే, రాధా యాదవ్ ఉండగా, టీ20 స్క్వాడ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన(వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, హర్లీన్ డియోల్, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్(వికెట్ కీపర్), యస్తికా భాటియా(వికెట్ కీపర్), తేజల్ హసబ్నిస్, దీప్తి శర్మ, స్నేహ్ రానా, శ్రీ చరణి, అమన్‌జోత్ కౌర్, అరుంధతీ రెడ్డి, క్రాంతి గౌడ్, సయాలీ సత్ఘరే, రాధా యాదవ్ ఉన్నారు. ఇంగ్లండ్, భారత్ జట్ల మధ్య జూన్ 28న నాటింగ్‌హామ్ వేదికగా జరిగే టీ20 మ్యాచ్‌తో సిరీస్ ఆరంభం కానుంది. జూలై 1న రెండో టీ20, ఓవల్ మైదానంలో జూలై 4న మూడో మ్యాచ్ జరగనుంది.

# నాలుగు దేశాల హాకీ టోర్నీకి..

### భారత్ జూనియర్ టీం ఖరారు.. హుందాల్ కెప్టెన్సీలో 24 మంది సభ్యులు

**న్యూఢిల్లీ, జూన్ 12 :** జర్మనీలో జరిగే నాలుగు దేశాల హాకీ టోర్నమెంట్ కోసం భారత జూనియర్ పురుషుల జట్టు ఖరారైంది. ఈ నెల 21 నుండి 25 వరకు జర్మనీలోని బెర్లిన్‌లో జరగనున్న ఈ టోర్నీ కోసం 24 మంది సభ్యులతో కూడిన భారత జూనియర్ పురుషుల జట్టును హాకీ ఇండియా ప్రకటించింది. ఈ ప్రతిష్టాత్మక పోటీలో భారతదేశం, స్పెయిన్, ఆస్ట్రేలియా, ఆతిథ్య జర్మనీ పాల్గొంటాయి. ప్రతి జట్టు ఒకే రౌండ్ రాబిన్ పూల్ దశలో ప్రతి ఇతర జట్టుతో ఆడుతుంది. అగ్ర రెండు జట్లు ఫైనల్‌లో తలపడతాయి, మూడవ, నాల్గవ స్థానంలో ఉన్న జట్లు వర్గీకరణ మ్యాచ్ ఆడతాయి. ముఖ్యంగా, ఈ టోర్నమెంట్ ఇండియన్ కోల్ట్స్‌కు కీలకమైన సన్నాహక వేదిక కానుంది, ఈ ఏడాది చివర్లో చెన్నై, మధురైలలో స్వదేశంలో జరిగే ఎఫ్‌ఐహెచ్ జూనియర్ పురుషుల హాకీ ప్రపంచ కప్ 2025 కోసం ఇది ఉపయోగపడుతుంది. భారత జట్టుకు ఫార్వర్డ్ అరైజీత్ సింగ్ హుందాల్ నాయకత్వం వహిస్తాడు, డిఫెండర్ అమీర్ అలీని వైస్‌కెప్టెన్‌గా నియమించారు. గోల్ కీపింగ్ విభాగాన్ని బిక్రమ్‌జిత్ సింగ్ మరియు వివేక్ లక్రా నిర్వహిస్తారు, వీరిద్దరూ శిక్షణా సెషన్‌లలో పదునైన, దృఢమైన పట్టును ప్రదర్శించారు. అమీర్ అలీతో పాటు తలేం ప్రియోబర్త, శారదానంద్ తివారీ, సునీల్ పిబి, అన్మోల్ ఎక్కా, రోహిత్, రవ్నీత్ సింగ్ మరియు సుఖ్వీందర్ ఉన్నారు. మిడ్‌ఫీల్డ్‌లో జట్టు లోతు మరియు బహుముఖ ప్రజ్ఞను కలిగి ఉంది, అంకిత్ పాల్, మన్మీత్ సింగ్, రోసన్ కుజుర్, రోహిత్ కుల్లు, థోక్‌చోమ్ కింగ్సన్ సింగ్, తౌనౌజమ్ ఇంగలెంబా లువాంగ్, అద్రోహిత్ ఎక్కా మరియు జీత్‌పాల్ ఉన్నారు, ప్రతి ఒక్కరూ టెంపో మరియు పరివర్తన ఆటను నిర్దేశించగల సామర్థ్యం కలిగి ఉన్నారు. ఫార్వర్డ్ బ్యాటరీలో గుర్జోత్ సింగ్, సౌరభ్ ఆనంద్ కుష్వాహా, దిల్‌రాజ్ సింగ్, అర్షదీప్ సింగ్, కెప్టెన్ అరైజీత్ సింగ్ హుందాల్, అజీత్ యాదవ్ ఉన్నారు.

# అనధికారిక టెస్టుల్లో మైండ్ గేమ్

### ఆకట్టుకున్న, విఫలమైన ప్లేయర్లు

### టీమిండియాలో డిఫరెంట్ క్యారెక్టర్స్

**న్యూఢిల్లీ, జూన్ 12 :** భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఈ నెల 20 నుంచి ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆరంభం కానుంది. ఈ సిరీస్‌కు సన్నాహకంగా భారత్ ఏ జట్టు ఇంగ్లాండ్ లయన్స్‌తో రెండు అనధికార టెస్టు మ్యాచ్‌లు ఆడింది. ఈ రెండు మ్యాచ్‌లు కూడా ఎలాంటి ఫలితం లేకుండా డ్రాగానే ముగిశాయి. ఈ మ్యాచ్‌ల్లో ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపికైన టీమ్‌ఇండియా ఆటగాళ్లలో కొందరు తమ ప్రతిభ చూపించారు. ఇంకొందరు నిరాశ పరిచారు. బ్యాటింగ్‌లో కేఎల్ రాహుల్, కరుణ్ నాయర్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్‌లు రాణించారు. అయితే యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ మాత్రం విఫలం అయ్యాడు. ఇక బౌలింగ్ విభాగంలో శార్దూల్ ఠాకూర్, నితీశ్ రెడ్డిలు ఆకట్టుకోలేకపోయారు. అన్షుల్ కాంబోజ్ మాత్రం మంచి ప్రభావం చూపించాడు. మొత్తంగా 259 పరుగులు సాధించాడు. ధ్రువ్ జురెల్ ఈ సిరీస్‌లో మూడు అర్ధ సెంచరీల సాయంతో మొత్తంగా 227 పరుగులు చేశాడు.



### షూటింగ్ ప్రపంచ కప్‌లో

## అర్హత సాధించిన మనూ, చైన్ సింగ్

**న్యూఢిల్లీ, జూన్ 12:** మ్యూనిచ్ షూటింగ్ ప్రపంచ కప్ మహిళల 25 మీటర్ల పిస్టల్ ఫైనల్లో భారత్ షూటర్ మను భాకర్ అర్హత సాధించింది. అలాగే పురుషుల 50 మీటర్ల విభాగంలో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న షూటర్ చైన్ సింగ్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. జర్మనీలోని మ్యూనిచ్‌లో జరిగిన షూటింగ్ ప్రపంచ కప్‌లో 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ ఈవెంట్‌లో డబుల్ ఒలింపిక్ పతక విజేత మను భాకర్ 588 పాయింట్లతో అర్హత సాధించింది, కానీ ఆరో స్థానంలో నిలిచింది. ఫైనల్‌లో మను మరింత ముందుకు సాగే అవకాశాన్ని కోల్పోయింది, చివరికి కాంస్య పతక విజేత కొరియాకు చెందిన యాంగ్ జియిన్ చేతిలో ఒక పాయింట్ తేడాతో ఓడిపోయింది. అలాగే కొరియాకు చెందిన ఓహ్ యెజిన్‌ను 38-36 తేడాతో ఓడించి చైనాకు చెందిన 20 ఏళ్ల సన్ యుజీ హ్యాట్రిక్ బంగారు పతకాలు సాధించింది. బ్యూనస్ ఎయిర్స్ మరియు లిమాలో జరిగిన గత రెండు ప్రపంచ కప్‌లలో సన్ బంగారు పతకాలు గెలుచుకుంది.

# జర్నలిస్టు కృష్ణంరాజుకు 14 రోజుల రిమాండ్

**సచివాలయం,జూన్12,ప్రభాతవార్త:** అమరావతి మహిళలను అనుచిత పదజాలంతో కించపరిచిన జర్నలిస్టు కృష్ణంరాజు పోలీసులు అరెస్ట్ చేసారు. ఈ నేపథ్యంలో గురువారం అతన్ని మంగళగిరి కోర్టుకు హాజరు పరిచారు. న్యాయస్థానం అతనికి 14 రోజుల రిమాండ్ విధించింది. దాంతో కృష్ణంరాజును పోలీస్ బందోబస్తుతో జిల్లా జైలుకు తరలించారు. ఓ ఛానల్ డిబేట్లో అనుచిత వ్యాఖ్యలు చేసిన అనలిస్టు కృష్ణంరాజును తుళ్లూరు పోలీసులు విశాఖ దగ్గరల్లో అరెస్టు చేశారు. . అక్కడి నుండి గుంటూరు తీసుకువచ్చారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం ఆయనను మంగళగిరి కోర్టుకు లో హాజరపరిచారు. న్యాయమూర్తి జర్నలిస్ట్ కృష్ణంరాజుకు 14 డిమాండ్ విధించారు. రాజధాని మహిళలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారని అమరావతి రాజధాని మహిళ నేత కంభంపాటి శిరీష తుళ్లూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు మేరకు కృష్ణంరాజుపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# రైతులను పూర్తిగా నట్టేట ముంచిన ప్రభుత్వం

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా నట్టేట ముంచిందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గతంలో 10 సంవత్సరాలు టిఆర్‌ఎస్ పరిపాలన వల్ల రైతులు ఒకరకమైన బాధలో ఉన్నారని, యేడాదిన్నర క్రితం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కానీ ఈ కాలంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు మునుపటిలా కాదు - మరింత తీవ్రమయ్యాయని అన్నారు. రెండు లక్షలకు పైగా రుణం ఉన్న రైతులు బ్యాంకులకు మొత్తం చెల్లించి రసీదు తెస్తేనే మాఫీ చేస్తామని ప్రభుత్వం చెబుతుంది అన్నారు. ౖరతులు విత్తనాలు వేసే పరిస్థితి - కానీ చేతిలో పైసా లేదు. ప్రభుత్వం ఇప్పటివరకు రుణమాఫీ చేయలేదు. రైతు బ్యాంకుకు వెళ్లితే నువ్వు అప్పు తీర్చలన్నారు.

# క్రీడామంత్రి శ్రీహరిని కలిసిన స్పోర్ట్స్ అథారిటీ

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్ర క్రీడా యువజన, న్యాయ, పశుసంవర్ధక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వాకిటీ శ్రీహరిని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మర్యాదపూర్వకంగా కలిసింది. హైదరాబాద్ సచివాలయంలో గురువారం కమిటీ చైర్మన్ శివసేనారెడ్డి, వైస్ చైర్మన్ సోనీ బాలాదేవితో పాటు, డిప్యూటీ డైరెక్టర్లు అధికారులు కలిశారు.

# నటి కల్పికపై కేసు నమోదు

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), జూన్ 12, ప్రభాతవార్త:** టాలీవుడ్ నటి కల్పికకు ఊహించని షాక్ తగిలింది. ఆమెపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. బీఎన్‌ఎస్ యాక్ట్ ప్రకారం 324(4), 352, 351(2) సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ప్రిజం పబ్‌లో బిల్ పే చేయకుండా సిబ్బంది పట్ల అసభ్యంగా ఆమె ప్రవర్తించారు. ప్లేట్స్ విసిరేయడం, సిబ్బందిని బాడీ షేమింగ్ చేయడం, బూతు పురాణాలు తిట్టినందుకు ప్రిజం పబ్ యాజమాన్యం ఫిర్యాదు చేసింది. పోలీసుల సమక్షంలోనే హంగామా సృష్టించారంటూ ఫిర్యాదు చేశారు. దీంతో గచ్చిబౌలి పోలీసులు కోర్టు అనుమతితో నటి కల్పికపై కేసు నమోదు చేశారు.

**వివాదంలో నటి కల్పిక...**

కాగా టాలీవుడ్ నటి కల్పిక మరో సారి వివాదంలో చిక్కుకున్నారు. గత నెల (మే) 29న ప్రిజం పబ్లో పుట్టినరోజు సందర్భంగా నటి కల్పిక తన స్నేహితులకు పార్టీ ఇచ్చారు. ఈ క్రమంలో కేకు విషయంలో పబ్ సిబ్బంది.. నటి కల్పిక మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో పబ్ యాజమాన్యంపై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా.. బిల్ పే చేయకుండా సిబ్బంది పట్ల అసభ్యంగా ప్రవర్తించినందుకు ప్రిజం పబ్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పబ్ లో జరిగిన గొడవను యాజమాన్యం రికార్డు చేసింది. దీనికి సంబంధించిన వీడియోలను పోలీసులకు అందించింది.

# ఎస్సి, ఎస్టిలకు న్యాయం చేసేందుకే కమిషన్

### అట్రాసిటీ, పెండింగ్ కేసులు, భూసమస్యలు నెలలోగా పరిష్కరించాలి

### ఎస్సి, ఎస్టి సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టిస్తే కఠినచర్యలు

### తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 12, ప్రభాతవార్త:** జిల్లాలో ఎస్ సి,ఎస్ టి అట్రాసిటీ భాదితులకి సత్వర న్యాయం జరిగేలా చూడాలని, ఎస్.సి.,ఎస్.టి.అట్రాసిటీ పెండింగ్ కేసులు జులై 12 లోగా పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎస్సి, ఎస్ టి అత్యాచార కేసులు, భూ సమస్యలు,వివిధ శాఖల ద్వారా ఎస్సి.,ఎస్టిలకు సంక్షేమ పథకాల అమల పై తెలంగాణ రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,కమిషన్ సభ్యులు నీలాదేవి, శంకర్, రాంబాబు నాయక్, లక్ష్మీనా రాయ ణలతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎస్సి., ఎస్టిలకు సంబంధించిన భూ సమస్యలు కూడా నెల రోజుల్లోగా జూలై 12 నాటికి భూ భారతి నూతన చట్టం ద్వారా పరిష్కారం చేయాలని సూచించారు. ధరణి ద్వారా పరిష్కారం కాని వాటిని భూ భారతి నూతన చట్టం ద్వారా ఎస్సి.లు,ఎస్టి ల భూ సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. పోలీస్ శాఖ ద్వారా నమోదు అయిన ఎస్.సి.,ఎస్ టి కేసులు గురించి ఎస్.పి.డి.జానకి వివరించారు. ఈ సంవత్సరం 26 కేసులు నమోదు కాగా 6 ఛార్జి షీట్ చేసినట్లు, 20 కేసులు విచారణలో ఉన్నట్లు తెలిపారు.గత సంవత్సరం 78 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. 2014 సంవత్సరం నుండి 2023 వరకు 530 కేసులకు గాను 90 కేసులు ఛార్జిషీట్ వేయలేదు కారణాలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని కోర్ట్ లో పెండింగ్,కుల ధృవీకరణ పత్రాల వలన పెండింగ్ ఉన్నట్టు తెలిపారు. కుల ధృవీకరణ సర్టిఫికెట్ పెండింగ్ ఉంటే ఎస్సి అభివృద్ధి అధికారి అటువంటి కేసులకు సంబంధించి జిల్లా కలెక్టర్ ద్వారా ధృవీకరణ సర్టిఫికెట్‌లు జారీ చేయాలని అన్నారు. 2023,24 సంవత్సరం 27 అట్రాసిటీ కేసులకు సంబంధించి బాధితులకు పరిహారం చెల్లించినట్లు అధికారులు వివరించారు. ఈ సంవత్సరం 71 మందికి 78 లక్షలు పరిహారం చెల్లింపుకు నిధులు రావలసి ఉందని తెలిపారు. సంబంధిత శాఖ రాష్ట్ర అధికారులు,సాంఘిక సంక్షేమ శాఖ మంత్రితో మాట్లాడి నిధులు విడుదల చేస్తానని చైర్మన్ తెలిపారు. అంబేద్కర్ విదేశీ విద్యానిధి కింద గత సంవత్సరం ఒక అమ్మాయికి 20 లక్షలు విదేశాల్లో చదువు కునేందుకు మంజూరు చేసినట్లు ఎస్.సి.అభివృద్ధి అధికారి తెలిపారు. జిల్లాలో ఎస్.సి.ఎస్.టి జనాభా ఎక్కువ గా ఉందని,సుమారు 23 శాతం ఉన్నారని, ఎక్కువ సంఖ్యలో వారికి లబ్ధి జరిగేలా చూడాలని అన్నారు. ప్రతినెల చివరి రోజున ఖచ్చితంగా పౌర హక్కుల దినోత్సవం జరిగేలా చూడాలని, హెడ్ కానిస్టేబుల్ ఆర్‌ఐల ద్వారా నిర్వహిస్తున్నారని అలా చేయకుండా తహసీల్దార్, ఎస్‌ఐ లు పౌరహక్కుల దినోత్సవానికి హాజరు అయి ప్రజలకి చట్టం పై అవగాహన కల్పించాలని సూచించారు. అధికారులతో పాటు దళిత సంఘాలను పిలవాలని అన్నారు పౌర హక్కుల దినోత్సవం సంవత్సరం కార్యాచరణ సిద్ధం చేయాలని,కమిషన్ సభ్యులకు కూడా సమాచారం ఇస్తే చైర్మన్,లేదా సభ్యులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం ఎస్.సి., ఎస్.టి.లకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పథకాల్లో వారి వాటా గురించి అవగాహన కలిగించాలన్నారు.

ప్రతి మూడు నెలల కొక సారి ఎస్.సి., ఎస్.టి అట్రాసిటీస్ విజిలెన్స్ మాని టరింగ్ కమిటీ సమావేశం జరిపి సమీక్షించాలని అన్నారు. ఎస్.సి.,ఎస్.టి కమిషన్ ఎస్.సి.,ఎస్.టిలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం దిశగా పని చేస్తుందని పేర్కొన్నారు ఎస్.ఎస్.టి.ల భూములు ఆక్రమణ చేస్తే ఎంతటి వారు ఉన్నా ఉపేక్షించేది లేదని తెలిపారు.

# 'మెగా157' రెండవ షెడ్యూల్

మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగా157తో అలరించబోతున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో చిరంజీవి సరసన నయనతార కథానాయికగా నటిస్తోంది. హైదరాబాద్‌లో మొదటి షెడ్యూల్‌ను ఇప్పటికే ముగించింది టీమ్. ఈ షెడ్యూల్ లో చిరంజీవి పాల్గొన్నారు. రషెస్ అద్భుతంగా ఉన్నాయి. 1990, 2000లలో చిరంజీవి గోల్డెన్ ఎరాలో కనిపించిన వింటేజ్ మెగాస్టార్ కామెడీ టైమింగ్‌ను ఈసారి మళ్లీ చూపించబోతున్నారు. ఇది అభిమానులకు ఒక విజువల్ ట్రీట్. మెగా157 రెండవ షెడ్యూల్ ముస్సోరీలోని బ్యూటీఫుల్ హిల్ స్టేషన్‌లో ప్రారంభమవుతుంది. ఈ10 రోజుల షెడ్యూల్‌లో మెగాస్టార్ చిరంజీవి, నయనతార, వీటీవీ గణేష్, తదితరులు ప్రధాన తారాగణం పాల్గొంటారు. చిత్ర బృందం కొన్ని కీలకమైన, వినోదాత్మక సన్నివేశాలను చిత్రీకరిస్తుంది. సైరా నరసింహారెడ్డి, గాడ్‌ఫాదర్ తర్వాత నయనతార చిరుతో కలిసి మూడోసారి నటించనుంది. మెగాస్టార్ చిరంజీవి ఒక స్కూల్ గ్రౌండ్‌లో టేబుల్ మీద కూర్చోని వుండగా, పిల్లలు తనవైపు పరుగెత్తుకుంటూ వస్తుండగా ఆయన థంబ్స్ అప్ ఇస్తూ ప్రజెంట్ చేసిన ఒక వీడియోను మేకర్స్ విడుదల చేశారు. ఈ విజువల్ చాలా ప్లజెంట్‌గా వుంది. భీమ్స్ సిసిరోలియో అద్భుతమైన సంగీతం మరింత జాయ్‌ని యాడ్ చేసింది. ఈ వీడియోలో చిరంజీవి చరిస్మాటిక్ ప్రజెన్స్ కట్టిపడేసింది. ఇటీవల వచ్చిన ఫెస్టివల్ ఎంటర్‌టైనర్ సంక్రాంతికి వస్తున్నాంతో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడి, తన ట్రేడ్‌మార్క్, క్రియేట్ ప్రమోషన్స్‌తో మెగా157పై ఇప్పటికే ఉత్సాహాన్ని రేకెత్తిస్తున్నారు.



# 'బ్రిస్బేన్‌లో ఘనంగా ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం

ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్ నగరంలో ఎన్నారై టిడిపీ, స్థానిక తెలుగు సంఘాల ఉమ్మడి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం, తెలుగుదేశం మినిమహానాడు, సిబిఎన్ 75వ జన్మదినం వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమానికి స్థానిక తెలుగు దేశం పార్టీ అభిమానులతో పాటు ఇండియా నుండి శ్రీ నారా రోహిత్, మాజీ మంత్రి శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎన్టీఆర్ తనయులు శ్రీ నందమూరి రామకృష్ణ, ఎమ్మెల్యే బోడే ప్రసాద్, టిటిడి బోర్డు సభ్యులు శ్రీ నన్నూరి నర్సిరెడ్డి, శ్రీ అశ్విన్ అట్లూరి ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ మరియు తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ టి.డి.జనార్ధన్ పాల్గొన్నారు. తొలుత ఎన్టీఆర్‌కు పూలదండ, కేక్ కట్టింగ్, ఎన్టీఆర్, శ్రీ నారాచంద్రబాబు నాయుడు గార్లపై ఇటీవల వెలువడిన పుస్తకాల ఆవిష్కరణ మొదలైన కార్యక్రమాలు జరిగాయి. ప్రత్యేక అతిథి శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ నందమూరి తారకరామారావుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తన రాజకీయ ప్రస్థానంలో వివిధ సందర్భాలలో అన్నగారితో తను మాట్లాడిన సంఘటనలను చెబుతూ ఎన్టీఆర్ వ్యక్తిత్వంలోని గొప్పదనం తెలియజేశారు. శ్రీనన్నూరి నర్సిరెడ్డి తనదైన శైలిలో అనర్గళంగా ఎన్టీఆర్, చంద్రబాబు గురించి ప్రస్తావించారు. శ్రీ అశ్విన్ అట్లూరి, శ్రీ నారా రోహిత్‌లు ప్రసంగించారు. చివరిగా ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ శ్రీ టి.డి.జనార్ధన్ మాట్లాడుతూ 2023లో ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా తాము ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఏర్పాటు చేసి తెలుగు రాష్ట్రాల్లోనే కాక ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు వున్న ప్రతిచోట శ్రీ ఎన్.టి. రామారావుకు సంబంధించిన పలు కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నామని, ఆ సందర్భంగా ఎన్టీఆర్ సినీ, రాజకీయ జీవితానికి సంబంధించిన పలు గ్రంథాలను వెలువరిస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలకు తొలుత విజయవాడలో, ఆ తర్వాత హైదరాబాద్‌లో సినీ, రాజకీయ ప్రముఖుల సమక్షంలో ఎంతో ఘనంగా నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. తాము చేస్తున్న ఈ కార్యక్రమాలకు శ్రీ నారాచంద్రబాబు నాయుడు, శ్రీ నారా లోకేష్, శ్రీ బాలకృష్ణ, తెలుగు దేశం నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు సహకరిస్తున్నట్లు శ్రీ జనార్ధన్ తెలిపారు. గత ఏడాది కాలంగా ఎన్టీఆర్ 75 ఏళ్ల సినీరంగ ప్రస్థానాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్ని నిర్వహిస్తున్నామని, అయితే గల్ఫ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలోని వివిధ నగరాలలో వున్న ఎన్నారై తెలుగుదేశం విభాగాలు, అక్కడున్న తెలుగు సంఘాలు... ఈ ఉత్సవాల్ని తమ వద్ద కూడా నిర్వహించాలని ఆహ్వానించడంతో వారందరితో కలిసి ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఈ బృహత్తర కార్యక్రమాల్ని నిర్వహించడం జరుగుతోందని చెప్పారు.



# 'వార్ 2' డబ్బింగ్ షురూ



అయాన్ ముఖర్జీ దర్శకత్వంతో యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం వార్ 2. ఈ మూవీని ఆగస్ట్14న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. ఇక ఈ ఏడాదిలో అందరూ ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌ల్లో వార్ 2 మొదటి స్థానంలో నిలుస్తుంది. ఈ భారీ పాన్‌ఇండియా యాక్షన్ దృశ్యాన్ని చూసేందుకు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ ఫ్యాన్స్ ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఎన్టీఆర్ బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన వార్ 2 టీజర్ దేశ వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ టీజర్ ఒక్కసారిగా సినిమా మీద అంచనాల్ని పెంచేసింది. ఇక తాజాగా వార్ 2 డబ్బింగ్ పనుల్ని షురూ చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ఈ మూవీ కోసం డబ్బింగ్ చెప్పేస్తున్నారు. ఈ మేరకు రిలీజ్ చేసిన వీడియో అందరినీ ఆకట్టుకుంటోంది. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్న ఈ వార్ 2 వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్ ఫ్రాంచైజీలో ఆరవ భాగంగా రాబోతోంది. వార్ 2లో హృతిక్ రోషన్, ఎన్టీఆర్, కియారా అద్వానీలు ప్రధాన పాత్రలను పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంతో అడ్రినలిన్‌పంపింగ్ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వబోతోన్నారు. ఈ చిత్రం ఆగస్టు 14, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.



దివ్య భారతి నయా లుక్

# 'మిత్ర మండలి' టీజర్ రిలీజ్

బన్నీ వాస్ నూతన నిర్మాణ సంస్థ బి.వి. వర్క్స్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం మిత్ర మండలి. అభిరుచి గల నిర్మాతలు కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా.విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్నారు. ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రంతో సోషల్ మీడియా సంచలనం నిహారిక ఎన్.ఎం. తెలుగు తెరకు పరిచయమవుతున్నారు. నూతన దర్శకుడు విజయేందర్ ఎస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్‌కు విశేష స్పందన లభించింది. ఈ చిత్రం అపరిమిత వినోదాన్ని అందించనుందనే నమ్మకాన్ని పోస్టర్ కలిగించింది. తాజాగా మిత్ర మండలి టీజర్‌ను నిర్మాతలు విడుదల చేశారు. టీజర్ ఆవిష్కరణ కార్యక్రమం జూన్ 12 ఉదయం హైదరాబాద్‌లోని ఏఏ సినిమాస్‌లో జరిగింది. ఈ వేడుకకు ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. త్వరలో థియేటర్లలో నవ్వుల పండుగ రాబోతుందని చాటిచెప్పేలా మిత్ర మండలి టీజర్ ఉంది. ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా పోటాపోటీగా టీజర్‌లో నవ్వులు పంచారు. క్రికెట్ తరహా కామెంటరీతో టీజర్ ను వినోదభరితంగా మలిచిన తీరు ఆకట్టుకుంది. బ్యాట్ లేకుండా క్రికెట్ ఆడతారు.. బోర్డు లేకుండా క్యారమ్స్ ఆడతారు.. రోజూ ఎవరో ఒకర్ని ఎర్రిపప్పని చేస్తారు అంటూ ప్రధాన పాత్రధారులు ఎలాంటి హాస్యాన్ని పంచబోతున్నారో చెప్పకనే చెప్పేశారు. ఇక టీజర్‌లో వెన్నెల కిషోర్, సత్య మధ్య కామెడీ డైలాగ్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆద్యంతం నవ్వులు పంచుతున్న ఈ 'మిత్ర మండలి' టీజర్.. నిమిషాల్లోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. టీజర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథి, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ, బన్నీ వాసు సమర్పిస్తున్న మొదటి సినిమాగా, నా మిత్రులందరూ కలిసి తీసిన ఈ మిత్ర మండలి టీజర్‌ను లాంచ్ చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను. నేను యంగ్ స్టర్స్‌తో ఎక్కువగా టైం స్పెండ్ చేస్తుంటాడు. దాని వల్ల స్క్రిప్ట్ ఎంపిక వంటి విషయాల్లో ఎంతో హెల్ప్ జరుగుతుంటుంది. ఒకసారి వాసు ఈ కథ వినమని దర్శకుడిని నా దగ్గరకు పంపించాడు. కానీ, మీ ముందు కథ చెప్పలేకపోతున్నాను అని దర్శకుడు వెళ్ళిపోయాడు. నేను కథ వినకుండానే, నేరుగా ఈ సినిమా చూడబోతున్నాం. వీరందరి మాటలు వింటుంటే.. దర్శకుడిలో ఎంతో ప్రతిభ ఉందని అర్థమవుతోంది. ప్రియదర్శి మాకు ఒక వెబ్ సిరీస్ చేశాడు. నిర్మాతలతో నాకు మంచి అనుబంధం ఉంది. టీజర్ చాలా బాగుంది. ఈ చిత్రం ఘన విజయం సాధించాలని కోరుకంటూ, చిత్ర బృందానికి ఆల్‌ది బెస్ట్ అన్నారు. అతిథి, దర్శకుడు అనుదీప్ కె.వి. మాట్లాడుతూ, ఈ మిత్ర మండలి చిత్ర దర్శకుడు విజయ్ నాకు స్నేహితుడు. అవుట్ అండ్ అవుట్ కామెడీతో ఈ స్టోరీ రెడీ చేసుకున్నాడు. రైటింగ్ క్రేజీగా ఉంటుంది. సినిమా మొదటి నుంచి చివరి వరకు మీరు ఎంజాయ్ చేస్తూనే ఉంటారు.



# 'కుబేర' నుంచి 'పి పి డుమ్ డుమ్ సాంగ్

ధనుష్, నాగార్జున, శేఖర్ కమ్ముల కుబేర సినిమా ప్రమోషన్స్ పాన్‌ఇండియా స్థాయిలో జరుగుతున్నాయి. మూవీ టీం వివిధ నగరాల్లో పర్యటిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. ప్రమోషన్లలో భాగంగా, ఈ సినిమా నుండి థర్డ్ సింగిల్ పీ పీ డుమ్ డుమ్ ముంబైలో గ్రాండ్‌గా లాంచ్ చేశారు. ఈ ట్రాక్‌ను అఫీషియల్‌గా పబ్లిక్‌కి రిలీజ్ చేశారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ పెప్పీ బీట్స్‌తో ఈ ట్రాక్‌ను అద్భుతంగా కంపోజ్ చేశారు. ఈ కంపోజిషన్ సింగిల్ లైఫ్‌ని ప్రజెంట్ చేస్తోంది. ఈ పాట రష్మిక మందన్న పాత్ర చుట్టూ చిత్రీకరించారు. ఆమె గర్ల్స్ హాస్టల్‌లో తన గ్యాంగ్‌తో కలిసి సింగిల్‌గా ఉండటమే హాయిగా జీవించడానికే మార్గం అనే సందేశాన్ని చెప్పడం అలరించింది. చైతన్య పింగళి రాసిన సాహిత్యం అద్భుతంగా వుంది. ఇంద్రావతి చౌహాన్ తన వాయిస్‌తో పాటకు జీవం పోసింది. రష్మిక తన పాత్రలో ఒదిగిపోయింది. పెళ్లికి ఒత్తిడి చేసేవారి మాటలతో ప్రభావితం కాకుండా ఉండే ప్రతి అమ్మాయి స్ఫూర్తిని ప్రజెంట్ చేసింది. కుబేరలో ప్రతి పాట డిఫరెంట్‌గా ఉంటూ కథ నేపథ్యాన్ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. దేవీ శ్రీ ప్రసాద్ సూపర్ హిట్ ఆల్బం అందించారు. ఈ చిత్రానికి తగిన భావోద్వేగాలు, జోనర్‌కు తగ్గట్టు పాటలు రూపొందించి, కథను నెక్స్ట్ లెవల్ కు తీసుకెళ్లేలా చేశారు.



# '8 వసంతాలు' సెకండ్ సింగిల్

పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన 8 వసంతాలు ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన కాన్సెప్ట్‌సెంట్రిక్ మూవీ. అనంతిక సనీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ అందమా అందమా చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. సెకండ్ సింగిల్ పరిచయమిలా సాంగ్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. సోల్ ఫుల్ నెంబర్స్‌కి పాపులరైన హేషమ్ అబ్దుల్ వహాబ్ ఒక బ్యూటీఫుల్ మెలోడీగా స్వరపరిచారు. వనమాలి రాసిన సాహిత్యం అద్భుతంగా వుంది. వెటరన్ సింగర్ కేఎస్ మెలోడీస్ వాయిస్ ఆడియన్స్‌ని మెస్మరైజ్ చేసింది. ఆమె మాగ్నటిక్ వాయిస్‌తో సాంగ్ నెక్స్ట్‌కి వెళ్ళింది. సాంగ్‌లో విజువల్స్ చాలా ప్లజెంట్‌గా వున్నాయి. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు సోల్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది. అరవింద్ ములే ప్రొడక్షన్ డిజైన్‌ను, శశాంక్ మాలి ఎడిటింగ్‌ను పర్యవేక్షిస్తున్నారు. బాబాసాయి కుమార్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం ప్రేక్షకులను అద్భుతమైన కథనంతో ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం జూన్ 20న వరల్డ్ వైడ్ విడుదల కానుంది. తారాగణం: అనంతిక సనిల్‌కుమార్, హను రెడ్డి, రవితేజ దుగ్గిరాల, సంజన, కన్నా, స్వరాజ్ రెబ్బాప్రగడ, సమీరా కిషోర్

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ఫణీంద్ర నర్సెట్టి, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్

బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్

దినిపీ: చెర్రీ, సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్

డీఓపీ: విశ్వనాథ్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: అరవింద్ మ్యూల్, ఎడిటర్: శశాంక్ మాలి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బాబాసాయి కుమార్ మామిడిపల్లి, యాక్షన్ కొరియోగ్రఫీ: వింగ్ చున్ అంజి

పీఆర్వో: వంశీ శేఖర్.



# ఎమోషన్స్ మూవీ 'కుబేర'

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్‌ఇండియా మూవీ శేఖర్ కమ్ముల కుబేర. అద్భుతమైన తారాగణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్‌ఛేంజర్‌గా నిలవబోతోంది. ఇప్పటికే విడుదలైన కుబేర ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రెమెండస్ రెస్పాన్స్ వచ్చింది. పోయిరా మామ, ట్రాన్స్ ఆఫ్ కుబేర, పీపీ డమ్ డమ్ సాంగ్స్ చార్ట్ బస్టర్ రెస్పాన్స్‌తో మ్యూజిక్ చార్ట్స్‌లో టాప్ ట్రెండింగ్‌లో వున్నాయి. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. కుబేర తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో జూన్ 20న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**కుబేర ప్రాజెక్టు ఎలా మెటీరియలైజ్ అయింది?**

శేఖర్ కమ్ముల లవ్ స్టోరీ తర్వాత ఈ ఐడియాని మాకు చెప్పడం జరిగింది. ఈ కథకు ధనుష్ అయితే బాగుంటుందని ఆయన భావించారు. ఆయనకి ఈ కథని చెప్పారు. ధనుష్ కథ 20 నిమిషాలు విని వెంటనే సైన్ చేశారు. తర్వాత ప్రాజెక్ట్‌ని స్టార్ట్ చేశాము.

**శేఖర్ కమ్ముల ఫస్ట్ టైం ఇంత బిగ్ స్టార్ కాస్ట్‌తో సినిమా చేస్తున్నారు కదా? ఇది ఎంత డిఫరెంట్‌గా ఉండబోతుంది?**

శేఖర్‌కమ్ముల మాకు చాలా ఇష్టమైన డైరెక్టర్. ఆయన లీడర్ సినిమా ఎప్పుడు చూసినా సరే చాలా ఫ్రెష్‌గా అనిపిస్తుంది. ఈసారి మరింత బిగ్గర్ స్టార్ కాస్ట్ తో తీశారు. కచ్చితంగా ఆడియన్స్‌కి చాలా న్యూ ఎక్స్పీరియన్స్ ఇవ్వబోతుంది. చాలా డిఫరెంట్ మూవీ ఇది.

**కుబేర కాన్సెప్ట్ ఏమిటి?**

మోస్ట్ రిచెస్ట్ మాన్ ఇన్ ద వరల్డ్, ది పూరెస్ట్ మ్యాన్ ఇన్ ది స్ట్రీట్స్ ఇది కాన్ఫ్లిక్ట్.

**కుబేర కథలో మిమ్మల్ని ఎక్సైజ్ చేసిన ఎలిమెంట్ ఏమిటి?**

శేఖర్ మంచి ఎమోషన్స్‌తో ఆడియన్స్‌ని టచ్ చేస్తూ ఫీల్ ఉండే సినిమాలను తీస్తారు. ఈ సినిమా కూడా అలాంటిదే. ఇందులో ఉండే ఎమోషన్స్ ఆడియన్స్‌కి కనెక్ట్ అవుతాయి.

**షూటింగ్‌లో ఎలాంటి ఛాలెంజస్ ఎదుర్కొన్నారు?**

రియల్ లొకేషన్స్‌లో షూట్ చేయడం ఎప్పుడూ కూడా సవాల్‌తో కూడుకున్నదే. ఈ సినిమా కోసం అన్ని రియల్ లొకేషన్స్ లోనే షూట్ చేశాం. రియల్ స్లమ్స్, గార్బేజ్, డంపింగ్ యార్డ్స్‌లో తీసాము. బొంబాయిలో సినిమాని సూట్ చేయడం మరో ఛాలెంజ్. రియల్ వీధుల్లో సినిమాని సూట్ చేయడం జరిగింది. అది రియల్ ఛాలెంజ్.



# 'తమ్ముడు' ట్రైలర్ లాంచ్

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ తమ్ముడు. దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న తమ్ముడు సినిమా వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్‌ను హైదరాబాద్‌లో ఘనంగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిటర్ ప్రవీణ్ పూడి మాట్లాడుతూ, దిల్ రాజు బ్యానర్‌లో అద్భుతమైన చిత్రాలకు పనిచేసే అవకాశం లభించింది. తమ్ముడు చిత్రాన్ని శ్రీరామ్ వేణు చాలా కొత్తగా స్క్రీన్ మీద ప్రెజెంట్ చేశారు. హీరో నితిన్, ఇతర నటీనటుల పర్ ఫార్మెన్స్ చాలా బాగుంది. తమ్ముడు సినిమా ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు. సినిమాటోగ్రాఫర్ కేవీ గుహన్ మాట్లాడుతూ, శ్రీరామ్ వేణుతో ఎంసీఏ, వకీల్ సాబ్ మూవీస్‌కు వర్క్ చేశాను. తమ్ముడు మూవీ ఒక సర్ ప్రైజింగ్ ఫిల్మ్. శ్రీరామ్ వేణు ఒక సర్ ప్రైజింగ్ సబ్జెక్ట్ ను మీకు చూపించబోతున్నాడు. ట్రైలర్ మీకు నచ్చిందని భావిస్తున్నా. తమ్ముడు సినిమా ప్రేక్షకులందరికీ రీచ్ కావాలి అన్నారు. బేబి దిత్య మాట్లాడుతూ, ఈ మూవీలో నా క్యారెక్టర్ పేరు దిత్య. సెట్‌లో వీళ్లందరితో కలిసి వర్క్ చేయడం చాలా హ్యాపీగా అనిపించింది. అందరూ నన్ను బాగా చూసుకున్నారు. బాగా చూసుకోవడం అంటే చాక్లెట్స్ ఇవ్వడం కాదు. నాతో మాట్లాడటం, ఆడుకోవడం చేశారు. నితిన్ ఫన్‌గా ఉండేవారు అన్నారు. హీరోయిన్ సప్తమి గౌడ మాట్లాడుతూ, తమ్ముడు మూవీతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను. ఈ చిత్రంలో ఫస్ట్ కాస్టింగ్ చేసింది నన్నే. తమ్ముడు మూవీలో రత్న అనే క్యారెక్టర్ చేశాను. నితిన్, లయ, వర్ష, స్వసిక..ఇలా వీళ్లందరూ బాగా పర్ ఫార్మ్ చేశారు. నాకు వాళ్లతో ఎక్కువగా సీన్స్ ఉండవు. ఎందుకు అనేది మూవీలో చూడండి. డానీ ఒక క్యారెక్టర్ నాతో పాటు ఉంటుంది. అజనీష్ లోకనాథ్ మ్యూజిక్‌లో నేను చేసిన థర్డ్ ఫిల్మ్ ఇది. ట్రైలర్‌లో మీరు బీజీఎం ఎంత బాగుందో విని ఉంటారు. తమ్ముడు మూవీ తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది. అన్నారు. నటి స్వసిక విజయన్ మాట్లాడుతూ, తమ్ముడు మూవీలో నటించే అవకాశం రావడం హ్యాపీగా ఫీలవుతున్నాయి. నేను కెరీర్‌లో బిగినింగ్‌లో ఉన్నాను. ఇలాంటి టైమ్‌లో మంచి రోల్ దొరకడం సంతోషంగా ఉంది. అందుకు నిర్మాత దిల్ రాజుకి, డైరెక్టర్ శ్రీరామ్ వేణుకి థ్యాంక్స్ చెబుతున్నా. తమ్ముడు మూవీలో టాలెంటెడ్ కాస్టింగ్‌తో నటించడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. ఈ సినిమా ప్రేక్షకులకు ఒక విజువల్ ట్రీట్ లా ఉంటుంది. జూలై 4న తమ్ముడు మూవీని థియేటర్స్‌లో చూడండి అన్నారు. నటి లయ మాట్లాడుతూ, నేను సినిమా ఇండస్ట్రీ నుంచి విరామం తీసుకుని 20 ఏళ్లవుతోంది. తమ్ముడు మూవీతో తిరిగి నా నట ప్రయాణం మొదలుపెట్టాను. సొంతింటికి తిరిగి వచ్చిన అనుభూతి కలుగుతోంది. బ్రేక్ తర్వాత ఇండస్ట్రీకి రావాలనుకున్నప్పుడు సందేహాలు, భయాలు ఉండేవి. ఈ సినిమా టీమ్ నాలో ఆ భయాన్నిపోగొట్టి నమ్మకాన్ని కలిగించారు. శ్రీరామ్ వేణు నాతో 2 రోజులు ఫొటో షూట్ చేయించి ఈ మూవీకి తీసుకున్నారు. అలాగే ఎంతోమంది ఆర్టిస్టులకు అవకాశాలు ఇస్తున్న దిల్ రాజు బ్యానర్‌తో నేను తిరిగి చిత్ర పరిశ్రమకు రావడం హ్యాపీగా ఉంది. మా ఆన్ స్క్రీన్ తమ్ముడు నితిన్‌తో వర్క్ చేయడం ఆనందంగా ఉంది. నేను తిరిగి ఇండస్ట్రీకి వచ్చానంటే అందుకు నా భర్త, పిల్లల సహకారం ఎంతో ఉంది. నేను ఇప్పటిదాకా చేయాలనుకున్న పాత్రలు, సినిమాలు చేసే అవకాశం మరోసారి టాలీవుడ్ కల్పించింది. తమ్ముడు సినిమా తప్పకుండా విజయాన్ని సాధిస్తుందనే నమ్మకం మా అందరిలో ఉంది అన్నారు.



# అరవడానికో దిండు !




**ఒక్కసారి 'ఛ ఈరోజే బాగాలేదు' అనిపిస్తుంది. అనవసరంగా ఆఫీసులో మాటలు పడట కాలేజీలో చీవాట్లు, అయినవాళ్లతో గొడవ...**

ఇలాంటప్పుడు కోపం, విసుగు వచ్చేస్తాయి కదా! ఆ సమయంలో గట్టిగా అరిచేయాలి అనిపిస్తుంది. ఎవరినో అరిస్తే ఎవరు ఊరుకుంటారండి? పోనీ ఎక్కడికైనా వెళ్లి అరుద్దామంటే చూసినవాళ్లంతా పిచ్చోళ్లు అనుకుంటారు. ఇంకేం చేస్తాం? ఆ కోపాన్నీ బాధనీ లోలోపలే అణచిపెడతాం. అదీ ఆరోగ్యానికి మంచిది కాదు అందుకే 'స్క్రీమింగ్ పిల్లో ట్రెండ్'ని అనుసరించండి. అంటే ఏమీలేదు. దిండులోకి ముఖాన్ని పెట్టి గట్టిగా అరిచేయడమే. దీనితో శబ్దం బయటికి రాదు, ఎవరో ఏదో అనుకుంటారన్న బెంగా ఉండదు. నిజానికి ఇలా అరవడం వల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. కోపం, ఆందోళన, బాధ... వంటి భావోద్వేగాలు మన మనసుపై తీవ్ర ప్రభావం చూపుతాయి. వాటిని బయటికి పంపేయాలి. లేదంటే మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. ఒకసారి అరిచేసామో మనసే కాదు శరీరం నుంచీ టెన్షన్ పోతుంది. నెగెటివ్ ఆలోచనలన్నీ మెదడుకు విశ్రాంతి దొరుకుతుంది. పాతవాటికి తెరపడి సరికొత్త ఆలోచనలు మొదలవుతాయి. అన్నింటికీ మించి ఎవరిమీదా ఈ కోపం వెళ్లదు కాబట్టి, బంధాలు దూరమవ్వవు. ఎన్ని లాభలు కదా... ఇది గుర్తించాయి కాబట్టే సంస్థలూ ప్రత్యేకంగా స్క్రీమింగ్ పిల్లోలను మార్కెట్లోకి తెచ్చాయి. బాగుంది... ప్రయత్నించేద్దాం అనుకుంటున్నారా... పర్లేదు. అయితే దాని వద్దు అని అంటున్నారు మానసిక నిపుణులు. ఎప్పుడో ఒకసారి అయితే ప్రయత్నించొచ్చు. తరచూ దిండు వస్తోంటే నిపుణుల సలహాలు తీసుకోవడం, ధ్యానం, ఆర్ట్, మ్యూజిక్, వ్యాయామం వంటి థెరపీలను ప్రయత్నించడం మంచిది.

## తెలుసుకుందాం..



కమలా సోహోని.. సైంటిఫిక్ విభాగంలో పిహెచ్‌డి చేసిన మొదటి భారతీయ మహిళ. అప్పుడు ఐఐఎస్‌సీ డైరెక్టర్‌గా ఉన్న ప్రొఫెసర్ సివి రామన్ దగ్గర చదివిన మొదటి విద్యార్థిని కూడా ఈమేనట. కమలలోని ప్రతిభను మెచ్చి మరిన్ని పరిశోధనలు చేయడానికి ఆమెకు అనుమతి ఇచ్చారట. మొక్కల్లోని ప్రతి కణంలోనూ ఆక్సీకరణకు తోడ్పడే 'సైటోక్రోమ్-సి' అనే ఎంజైమ్ ఉంటుందని కనుగొన్నారీమె.

# సేంద్రీయ వ్యవసాయం ప్రోత్సహిస్తూ..



**ఆమె చదివింది పీహెచ్.. ప్రముఖ ప్రభుత్వ రంగ పరిశోధన సంస్థలో శాస్త్రవేత్తగా ఉద్యోగం.. నెల తిరిగేసరికి లక్షల కొద్దీ జీతం.. బంగారం లాంటి ఈ ఉద్యోగాన్ని ఎవరైనా వదులుకుంటారా? కానీ కామినీ సింగ్ వదులుకుంది. ఎందుకంటే ఉదయం నుండి సాయంత్రం నాలుగ్గోడల మధ్య ల్యాబ్‌లోనే గడపడం ఆమెకు సంతృప్తినివ్వలేదు. అందుకే ప్రయోగశాలను వదిలి పంట పొలాల్లోకి అడుగుపెట్టింది.**

ప్రభుత్వోద్యోగానికి రాజీనామా చేసి రైతులతో మమేకమైంది. ప్రస్తుతం ఓవైపు రైతులను సేంద్రీయ వ్యవసాయం దిశగా ప్రోత్సహిస్తూనే.. మరోవైపు మునగాకుతో ఆరోగ్యానికి మేలు చేసే ఉత్పత్తులెన్నో తయారుచేస్తోంది.. అందుకే అందరిలో ఆరోగ్య స్పృహ పెరుగుతోంది. అసలు శాస్త్రవేత్తగా ఉన్న కామిని.. వ్యాపారవేత్తగా మారాలని ఎందుకనుకుంది? పిహెచ్‌డి చేస్తున్నప్పుడే..! ఈ రోజుల్లో ఎంతోమంది మహిళలు వ్యవసాయ రంగంలో కూడా అడుగుపెట్టి అద్భుతాలు సృష్టిస్తున్నారు. డాక్టర్ కామినీ సింగ్ ఇదే కోవకు చెందుతుంది. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోకు చెందిన ఆమె.. వ్యవసాయ విద్యలో మాస్టర్స్ పూర్తిచేసింది. ఆపై లక్నోలోని ఫర్ సబ్ ట్రాపికల్ హార్టికల్చర్ (సిఐఎస్‌హెచ్) అనే ప్రభుత్వ రంగ పరిశోధనలో శాస్త్రవేత్తగా ఉద్యోగం సంపాదించింది. కొన్నేళ్ల తర్వాత అలహాబాద్ యూనివర్సిటీలో 'హార్టికల్చర్' పీహెచ్‌ఎలో చేరింది.

**ఓవైపు ఉద్యోగం చేస్తూనే..** మళ్లీ పీహెచ్‌ఎ చేశాను. ఇందులో భాగంగా కేంద్రీయ వ్యవసాయం, సాంకేతిక వ్యవసాయంపై క్షేత్రస్థాయిలో పరిశోధనలు చేశాను. ఈ సమయంలో స్థానిక రైతులను కలుసుకునే అవకాశం నాకొచ్చింది. ఇలా పంట పొలాలకు వెళ్లినప్పుడే జామ చెట్లు అంటుకట్టడం చూశాను. ఆ పంట మొత్తం అంటుక్టడంలో నేను, మా పిహెచ్‌డి బృందం రైతులకు సహాయం చేశాం. దీంతో పంట ఉత్పత్తి పెరిగి వారికి లాభాలొచ్చాయి. అయితే ప్రయోగశాలలకు మాత్రమే పరిమితమైన అత్యాధునిక వ్యవసాయ పద్ధతుల గురించి.. క్షేత్రస్థాయిలో ఉన్న రైతులకు ఏమాత్రం అవగాహన ఉండట్లేదన్న విషయం పిహెచ్‌డి పూర్తయ్యే సరికి నాకు అర్థమైంది. ఈ గ్యాప్ పూడ్చాలని, సరికొత్త వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలన్న నిర్ణయానికొచ్చా. అందుకే డాక్టరేట్ పట్టా పుచ్చుకోగానే ఉద్యోగానికి రాజీనామా చేసి.. పంట పొలాల్లోకి అడుగుపెట్టా.. అంటోంది కామిని.


**'నువ్వు తప్పు చేస్తున్నావ్' అన్నారు!** నెల తిరిగేసరికి లక్షల కొద్దీ జీతం వచ్చే ప్రభుత్వోద్యోగం వదులుకోవడమంటే మాటలు కాదు. ఆ తదనంతర పరిస్థితుల్ని ఎదుర్కొనే ధైర్యం, ఆత్మవిశ్వాసం ఉండాలి. నా నిర్ణయం విని చాలామంది 'మంచి ఉద్యోగాన్ని వదులుకొని నువ్వు తప్పు చేస్తున్నావ్.. ఆ తర్వాత ఎదురయ్యే పరిస్థితులను తట్టుకోలేవు' అన్నారు. కానీ నాపై నాకు పూర్తి నమ్మకముంది.. అందుకే వెనక్కి తగ్గలేదు. ఆపై 'జైవిక్ వికాస్ కృషి సంస్థ' పేరుతో ఓ స్వచ్ఛంద సంస్థను ప్రారంభించా. ఈ వేదికగా స్థానిక రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించడం మొదలుపెట్టా. అయితే దీన్ని ఆచరణలో పెట్టాలంటే పంట ఉత్పత్తి తగ్గిపోవడం వల్ల రైతులకు లాభసాటిగా అనిపించలేదు. దాంతో ఈ చిట్కాలను అనుసరించడానికి ఎవరూ ముందుకు రాలేదు. అలాగని నేను వాళ్లపై ఒత్తిడి తీసుకురాలేదు. కానీ తక్కువ ఖర్చుతో లాభాలు కురిపించే పంటను మాత్రం రైతులకు పరిచయం చేయాలనుకున్నా. ఈ కారణంగానే పీహెచ్‌లో భాగంగా మునగ పంటపై పరిశోధనలు చేసి నేను సమర్పించిన థీసిస్ పేపర్లు గుర్తొచ్చాయి... దాంతో మరో ఆలోచన లేకుండా మునగ సాగు, ఈ పంట ద్వారా వచ్చే లాభాల గురించి రైతులకు వివరించండి. ఈ పంట సాగుకు వాళ్ళు అంగీకరించడంతో నాలో ఉత్సాహం రెట్టించింది.. అని చెబుతోంది కామిని.



మునగాకుతో.. 22 ఉత్పత్తులు! స్థానిక రైతుల సహకారంతో తక్కువ ఖర్చు, ఎక్కువ పంట ఉత్పత్తి ఉన్న మునగ సాగును ప్రారంభించిన కేంద్రం.. మునగాకుతో ఆరోగ్యకరమైన ఆహారోత్పత్తులను తయారుచేయాలన్న ఆలోచన చేసింది.

ఇదే 2019లో 'డాక్టర్ మోరింగా' అనే సంస్థకు ఊపిరి పోసింది. మునగ పంటనే ఎందుకు ఎంచుకోవాలంటే. ఈ పంట సాగు కోసం ఎలాంటి రసాయనాల అవసరం ఉండదు. ఏ వాతావరణంలోనైనా తక్కువ ఖర్చుతో దీన్ని పండించచ్చు. పైగా ఇందులో ఆరోగ్యాన్నిచ్చే గుణలెన్నో ఉన్నాయి. మునగాకు, మునక్కాడలు, దీని బెరడు.. ఇలా ఈ చెట్టు అణువణువునా పోషకాలెన్నో నిండి ఉన్నాయి. అందుకే వీటిని వివిధ రకాల మందుల తయారీలో వాడుతుంటారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొనే నేను కూడా మునగాకుతో ఆరోగ్యాన్నిచ్చే వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేయాలనుకున్నా. ఈ కోరనే రైతుల నుంచి మునగాకును సేకరించి.. ప్రత్యేక ఉత్పత్తులను ఎండబెట్టి, పొడిచేసి.. పలు రకాల ఉత్పత్తులను తయారుచేస్తున్నా.. అంటోన్న కామిని.. ప్రస్తుతం తన సంస్థ ద్వారా మునగాకు పొడితో పాటు మునగాకుతో సప్లిమెంట్లు, సబ్బులు, నొప్పి నివారణ నూనె, హెయిర్ ఆయిల్, కుసుమలు/బిస్కెట్లు.. సుమారు 22 రకాల ఉత్పత్తులను తయారుచేస్తున్నారు.

# మార్గదర్శకుడిగా నాన్న



**తండ్రులు పిల్లల పెంపకంలో చురుగ్గా పాలుపంచుకోవడం వల్ల వివిధ అంశాలలో తెలివితేటలతో వ్యవహరించడం, భావోద్వేగాల నియంత్రణ, విలువలు ఒంట పట్టించుకోవడం.. మొదలైన విషయాల్లో చిన్నతనం నుంచే పిల్లలు మరింత నేర్పరులుగా తయారయ్యే అవకాశం ఉంటుంది నిపుణులు**

చెబుతున్నారు. నాన్ననే మార్గదర్శకుడిగా చూస్తారు. వెంటతీసుకెళితే.. చాలామంది చిన్నతనంలో తండ్రి ఎక్కడికి వెళ్తే అక్కడికి తామూ వస్తామంటూ మారాం చేస్తుంటారు. అయితే అలాంటి సందర్భాలలో కొన్ని చోట్లకైనా పిల్లల్ని తీసుకెళ్లడం వల్ల సమాజంలో తమ తండ్రి ఎలా ప్రవర్తిస్తున్నారన్న విషయాన్ని పిల్లలు గ్రహించగలుగుతారు. దాన్నిబట్టి నలుగురిలో ఎలా మాట్లాడాలో, ఎలా ప్రవర్తించాలో వారికి కూడా ఒక అవగాహన వస్తుంది. కాబట్టి పిల్లల్ని సాధ్యమైనంత వరకు తమ వెంట తీసుకెళ్లడం మంచిది. అలాగే వీలైనప్పుడల్లా పిల్లల్ని తండ్రి సంరక్షణలో వదిలేయడం మంచిదే. ఫలితంగా వారి నుంచి కొత్త కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం దొరుకుతుంది.

**పెరిగే అవగాహన..** సాధారణంగా తండ్రితో కూతురికి అనుబంధం కాస్త ఎక్కువగానే ఉంటుంది. అయితే అమ్మాయిలు తండ్రులతో ఎక్కువ క్లోజ్‌గా ఉండడం వల్ల వారు ఎదుర్కొనే భావోద్వేగాలు, ఒత్తిళ్లు.. వంటివి దగ్గర్నుంచి గమనించే అవకాశం ఉంటుంది. దీంతో వారికి ఇలాంటి విషయాలపై అవగాహన పెరుగుతుంది. తద్వారా జీవితంలో ఎప్పుడైనా ఇలాంటి సందర్భాలు ఎదురైనప్పుడు సులభంగా వాటిని అధిగమించగలుగుతారని దాంతో మానసిక ఆరోగ్యంపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడదని నిపుణులు చెబుతున్నారు.

**మార్గదర్శకుడిగా....** తల్లి మాదిగానే తండ్రి పెంపకం వల్ల కూడా పిల్లలకు కష్టసుఖాలు, బరువు-బాధ్యతలు, ప్రేమానుబంధాలు.. మొదలైనవన్నీ చిన్నతనం నుంచి అలవడతాయి. ఎదుగుతున్న కొద్దీ వీటన్నింటిపై పిల్లలకు పూర్తి అవగాహన ఏర్పడే అవకాశం ఉంటుంది. చిన్నప్పట్నుంచీ ఇలాంటి ఎన్నో విషయాలను తండ్రులను చూసి నేర్చుకోవడం వల్ల క్రమంగా తండ్రులే వారికి మార్గ దర్శకులుగా మారే అవకాశం ఉంటుంది. ఫలితంగా కెరీర్‌లో, సమాజంలో మంచి గుర్తింపు సంపాదించుకో గలుగుతారు. తమ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చ గలుగుతారు. తద్వారా తండ్రికి తగ్గ పిల్లలుగా పేరు సంపాదించు కుంటారు.

# చిటికెలో బిస్కెట్లు ..



బిస్కెట్లలో **బోలెడన్ని రకాలుంటాయి కదూ!** తమ తమ ఇష్టాలను బట్టి నచ్చేవి కొనుక్కుంటారు. అంతే తప్ప బిస్కెట్లు మన తయారు చేసుకోవడం కొంచెం తక్కువ. ఈ గోధుమపిండితో చేసే డైజెస్టివ్ బిస్కెట్లు చాలా సులువుగా ఇంట్లోనే చేసుకోవచ్చు. దీని కోసం స్వచ్ఛమైన గోధుమపిండి అరకిలో, పలు, పంచదార, రవ్వ, ఎండు కొబ్బరి ఒక్కోటీ కప్పు చొప్పున, సోంపు ఒకటిన్నర స్పూన్, నెయ్యి 3 టేబుల్ స్పూన్లు తీసుకోవాలి. ఒక పాత్రలో ఈ పదార్థాలు అన్నిటినీ వేసి బాగా కలపాలి. మెత్తటి ఈ పిండితో కొంచెం మందమైన రొట్టెలు చేయాలి. దాని ఈద గ్లాసు లేదా మూతతో నొక్కి గుండ్రటి ఆకృతులు వచ్చేలా కట్ చేయాలి. వాటి మీద ఫోర్క్‌తో గుచ్చి, రంధ్రాలు చేయాలి అన్నీ పూర్తయ్యాక. కాగుతున్న నూనెలో వేయించుకుంటే సరి. కరకరలాడే బిస్కెట్లు తయారైపోతాయి. ఇవెంతో రుచీ, ఆరోగ్యం కూడా. నిచ్చతే మీరూ చేసి చూడండి. పిల్లలూ పెద్దలూ అందరూ ఇష్టంగా తింటారు. ఇవి చాయ్‌లోకి మరింత బాగుంటాయి.

# నిమ్మను పెంచేయొచ్చు..

నిమ్మ రుచిలోనే కాదు.. ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలోనూ మేటి. దీన్ని పెంచు కోవడమూ సులువే. **అదెలాగో తెలుసుకుందామా!** పరిమాణాలను బట్టి నిమ్మలో బోలెడు వెరైటీలు ఉన్నాయి ఇవి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందాయి. 19వ శతాబ్దంలో విటమిన్ సి లోపం వల్ల వచ్చే స్కర్వీ వ్యాధిని నివారించడానికి బ్రిటిష్ నావికులకు రోజువారీ ఆహారంలో భాగంగా నిమ్మకాయలు ఇచ్చేవారట.



**ఎలా పెరుగుతుందంటే...** నిమ్మ సాధారణంగా చిన్నగా గుబురుగానే కాదు... మధ్యస్థ ఎత్తు వరకూ ఎదుగుతుంది. సువాసన కలిగిన ఆకులు, తెల్లటి పువ్వులు, పసుపు పచ్చ రంగు కాయలతో నిండుగా కనిపిస్తాయి. ఇది వదులుగా ఉంటే సారవంతమైన ఇసుక కలిసిన మట్టి నేలల్లో దీన్ని నాటుకోవాలి, కుండీల్లో పెంచాలనుకుంటే మట్టిలో కాస్త కంపోస్ట్ కూడా కలపాలి. మొక్క చిన్నగా ఉన్న ప్పుడే సరైన మందులు అందించాలి. మూడు నెలలకోసారి సేంద్రియ ఎరువు ఎస్పీకేను అందించాలి. ఆకుల పచ్చదనం, పండ్ల పరిమాణం తగ్గినప్పుడు మైక్రో న్యూట్రియంట్స్ కూడా అందించాలి. వారంలో కనీసం ఐదారు సార్లైనా నీళ్లు పోయాలి. వేసవిలో ఈ అవసరం కాస్త ఎక్కువగా ఉంటుంది. అలాగని నీరు నిలిచే చోట నాటితే సరిగ్గా పెరగదు. దీనికి కనీసం ఆరేడు గంటల ప్రత్యక్ష సూర్యకాంతి, తగినంత గాలి ప్రసరణ అవసరం. నిమ్మ విత్తనాలు, అంటుకట్టడం ద్వారా ఈ మొక్కను సాగు చేయవచ్చు. లైమ్ మొక్కలను తెల్లపురుగు, బూడిద తెగులు ఎండుగడ్డి ఇబ్బంది పెడతాయి. వీటిని అరికట్టడానికి వేపనూనె పిచికారీ చేయాలి. బయోపెస్టిసైడ్లు వాడొచ్చు. ఒకటి కంటే ఎక్కువ మొక్కలు నాటితే వాటి మధ్య గ్యాప్ ఉండేలా చూసుకోవాలి.

**చెలి చిట్కా**

ప్రతిగింజలను దంచి రెండు చెంచాల పొడిలో 2 గ్లాసుల చొప్పున పాలలో త్రాగితే బాలింతలకు పాలు వృద్ధి చెందును.

# జుట్టు సమస్యలకు కాకర !



**కాకరతో చేసిన వంటకాలు తినాలంటే అబ్బా.. చేదు అనుకోకుండా ఉండలేం. అయితే కాకరకాయ వల్ల మనకు ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయన్న విషయం తెలిసిందే. కాకర వల్ల కేవలం ఆరోగ్యానికే కాదు..**

మన కురుల అందానికీ ఎంతో మేలు జరుగుతుంది. కాకర రసం తరచూ పట్టించడం వల్ల జుట్టు రాలే సమస్య తగ్గుముఖం పడుతుంది. అలాగే కుదుళ్లు దృఢంగా, కురులు ఒత్తుగా తయార వుతాయి. అలాగే దీనిలో ఉండే కుదుళ్లు దృఢంగా, కురులు ఒత్తుగా తయారవు తాయి. అలాగే దీనిలో ఉండే యాంటీమైక్రోబియల్ గుణాల వల్ల చుండ్రు, తలలో వచ్చే ఇతర ఇన్ఫెక్షన్లు దరి చేరకుండా ఉంటాయి. ఈ ప్రయోజనాలను పొందాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం..

**జుట్టు రాలే సమస్యకు...** ఈ రోజుల్లోనఎంతోమంది ఎదుర్కొనే సమస్య జుట్టు రాలిపోవడం. ఈ క్రమంలో కాకర రసాన్ని ఉపయోగిస్తే ఈ సమస్య నుంచి బయటపడచ్చు. దీనికోసం అరకప్పుకాకర రసాన్ని తీసుకొని దానిలో చెంచా కొబ్బరి నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు మొత్తానికి పట్టించాలి. మాడుకు కూడా రాసి ఐదు నుంచి పది నిమిషాల పాటు మర్దన చేసుకోవాలి. ఆ తర్వాత ముప్పై నుంచి నలభై నిమిషాల పాటు ఆరనివ్వాలి. అనంతరం గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఈ మిశ్రమాన్ని వారంలో రెండుసార్లు అప్లై చేసుకోవడం ద్వారా జుట్టు రాలే సమస్య అదుపులోకి వస్తుంది.

**చివర్లు చిట్లితే...** మన ఉపయోగించే హెయిర్‌కేర్ ఉత్పత్తుల్లోని రసాయనాలు, బయట కాలుష్యం ప్రభావం కారణంగా జుట్టు చివర్లు చిట్లడం సాధారణ సమస్యగా మారిపోయింది. దీనిపై మనం తలస్నానం చేసే విధానం కూడా ప్రభావం చూపుతుంది. దీన్ని నివారించడానికి సరిపడినంత కాకరకాయ రసాన్ని తీసుకొని కురులకు పట్టించాలి. 40 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చొప్పున చేస్తే.. మూడు వారాల్లో మంచి ఫలితం కనిపిస్తుంది.



**చుండ్రు తగ్గించడానికి ....** కురుల విషయంలో తగినంత శ్రద్ధ వహించక పోవడం, పోషకాహారం తీసుకోక పోవడం, కాలుష్యం తదితర కారణాల వల్ల చుండ్రు సమస్య ఎదురవుతుంది. దీనికోసం కొద్దిగా జీలకర్ర తీసుకొని మెత్తటి పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. దీన్ని కాకర రసంలో కలిపి దాన్ని మాడుకు అప్లై చేసుకోవాలి. కొంతసేపు ఆరనిచ్చి ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు నుంచి మూడుసార్లు చేయడం ద్వారా చుండ్రు సమస్య నుంచి విముక్తి కలుగుతుంది.

**తెల్లజుట్టు సమస్యకు...** వివిధ కారణాల వల్ల కొంతమందిలో కుదుళ్ల వద్ద మెలనిన్ ఉత్పత్తి ఆగిపోతుంది. ఫలితంగా చిన్నవయసులోనే జుట్టు తెల్లగా మారిపోతుంది. ఇలాంటి వారు తెల్ల వెంట్రుకలు కనపడకుండా చేయడానికి హెయిర్‌డైని వేసుకుంటూ ఉంటారు. వీటిలోని రసాయనాల వల్ల జుట్టు పాడయ్యే అవకాశం ఉంటుంది. ఇలా జరగకుండా ఉండాలంటే కాకరను ఉపయోగించడం మంచిది. దీనికోసం సరిపడినంత కాకర రసాన్ని తీసుకొని దాన్ని వెంట్రుకల కుదుళ్ల నుంచి చివరి దాకా పట్టించి గంట పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా క్రమం తప్పకుండా కొన్ని రోజులపాటు చేయడం వల్ల తెల్లజుట్టు తగ్గుముఖం పడుతుంది.

**పొడిబారిన జుట్టుకు..** కాకర రసం, పెరుగు అరకప్పు చొప్పున తీసుకోవాలి. వీటికి రెండు చెంచాల నిమ్మరసం జత చేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంలో కొంత భాగాన్ని మాడుకు పట్టించి కాసేపు మునివేళ్లతో మృదువుగా మర్దన చేయాలి. మిగిలిన భాగాన్ని వెంట్రుకలకు మొత్తం పట్టించి ముప్పై నిమిషాల పాటు అరనివ్వాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే మంచి ఫలితం కనిపిస్తుంది.


# శాంతి బాట

ఆధ్యాత్మికం

మనుషుల మధ్య, దేశాల మధ్య సఖ్యత ఉండాలి కాని వైరం కాదు. మనం మాట్లాడే మాటలు ఎప్పుడు శాంతిగానే ఉండాలి. పరుషంగా ఉంటే లేని పోని అనర్థాలు వస్తాయి. అవే చిలికి చిలికి గాలి వానగా మారతాయి. అందుకే మాటలలో సౌమ్యం ఉండాలి అంటారు. ఇక దేశాలు కూడా అంతే మాటలు హద్దు మీరితే వాటికే నష్టం. "మీ రక్తం పారిస్తాం "అని ఒక దేశం అనడం ఎంత వరకు సమంజసం. అంటే వాళ్ళల్లో ఇంకా వైరం ఉంది అనేగా. కురు, పాండవుల మధ్య వైరం కూడదని శ్రీకృష్ణుడు చెప్పినశాంతి వచనాలు ఎందుకు కొరగకుండా పోయాయి. ధర్మరాజు సమ్మతించిన రారాజు దుర్యోధనుడు ససేమిరా అన్నాడు. శ్రీకృష్ణుడు నవ్వుతూ 'యుద్ధమే జరుగుగాక' అనే మాట నిజమైంది. అలా శాంతి బాట పట్టాల్సిన చోట యుద్ధం నెలకొంది. యుద్ధ భూమిలో తన బంధు, మిత్రులను చూసి పార్థుడు విచార వదనంతో ఉండగా శ్రీకృష్ణుడు బోధించిన భగవత్ గీత అర్జునుడిలో మార్పు తెచ్చింది. అల శాంతి మార్గం పట్టాల్సిన దాయాదులు వైరం తెచ్చుకున్నారు. ఫలితం కౌరవుల ఓటమి, పాండవుల విజయం జరిగింది. మనం ఇరుగు పొరుగు వారితో కూడా సౌమ్యంగానే మాట్లాడాలి. మనల్ని చూసి వాళ్ళు నేర్చుకోవాలి. పట్టు విడుపులు ఉండాలి. లేకపోతే రష్యా, ఉక్రైన్ యుద్ధం మాదిరి శాంతి లేక అశాంతి ఉంటుంది. ముఖ్యంగా మనకు రోజు వారి వైరం అత్తలతోనే ఉంటుంది. అత్త తన పెద్దరికం నిలుపుకోవాలి అని చూస్తే, కోడలు తన మాటే నెగ్గాలి అంటుంది. ఇద్దరి మధ్య మాటలు తార స్థాయికి చేరి ఒక చిన్న పాటి యుద్ధమే జరుగుతుంది. ఫలితంగా గృహాలలో శాంతి లేకుండా పోతుంది. ఒక దశలో అత్తలు కూడా, కోడలు మాట్లాడినా కూడా గంభీరంగా ఉంటారు. అది ఈ రోజులలో పని చేయదు. ఇద్దరి మధ్య ఎన్ని అభిప్రాయ బేధాలు ఉన్నా వాటిని తిరగదోసుకోకూడదు. కలసి, మెలసి ఉంటేనే అశాంతి పోయి శాంతి నెలకొంటుంది. శాంతి బాట మనకు, విశ్వం లోని అన్ని దేశాలకు ముఖ్యం. అందుకే " సర్వే జన సుఖి నో భ వంతు "అన్నారు.


**- కనుమ ఎల్లారెడ్డి**

# ఒకే బోర్డు ఎన్నో పనులు !





కాయగూరలు కట్ చేయాలంటే చాపింగ్ బోర్డుతో పాటు చాకు, స్లైసర్, వాటిని అమర్చుకోవ డానికి వేర్వేరు గిన్నెలు.. ఇవన్నీ అవసరమే! ఈ వస్తువులన్నీ ఒక్కొక్కటి ఒక్కో చోట అమర్చడం వల్ల కొన్నిసార్లు అవి దొరక్కపోవచ్చు. అలాకాకుండా అన్నీ ఒకే చోట అమర్చుకునే అవకాశం ఉంటే.. అదెలా సాధ్యమవుతుంది అనుకుంటున్నారా?



**మల్టీఫంక్షనల్ చాపింగ్ బోర్డుతో..** ఫొటోలో చూపినట్లుగా బాక్స్ మాదిరిగా ఉంటుందీ బోర్డు. పైన కాయగూరలు కట్ చేసుకోవడానికి వీలుగా చాపింగ్ బోర్డులా, బాక్స్ ఓపెన్ చేస్తే.. అందులో చాకులు, వివిధ రకాల స్లైసర్స్ అమర్చునేందుకు ప్రత్యేక అరలుంటాయి. ఇక ఈ బోర్డుకు మధ్య భాగంలో ఉన్న అటాచ్‌మెంట్‌ని తొలగించి..దాని స్థానంలో వివిధ రకాల స్లైసర్స్‌ని అమర్చుకొని.. ఉపయోగించుకోవచ్చు. ఇక బాక్స్ అడుగుబాగంలో జాలీ తరహా ఫోల్డబుల్ బాక్స్ ఒకటి చాపర్‌కు అనుసంధానమై ఉంటుంది. కట్ చేసిన కాయగూరల్ని ఇందులో వేసుకొని శుభ్రం చేసుకోవచ్చు. ఇలా ఒక చాపింగ్ బోర్డుతో ఎన్నో రకాల పనులు చేసుకోవచ్చు.




SHOWROOM: TELANGANA: RENAULT NIZAMABAD Ph: 9311700672.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.